
అమ్మ
రూ॥ 350/-
పేజీలు: 400
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



బిజెపి 'ఎన్నికల చోరీ శాఖ'గా ఇసి
19న ఢిల్లీలో ఇండియా కూటమి భేటీ
రాబర్ట్ వాద్రాపై ఇడి చార్జిషీట్
క్లీన్ సిటీగా 8వ సారి ఇండోర్
లోపలి పేజీల్లో



సంపుటి 28, సంచిక: 29 | శుక్రవారం | 18-07-2025 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | వెల రూ. 5.00


## కేంద్రం పిలిస్తే వెళ్లకుండా

# కెసిఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?

### అర్ధరాత్రి లోకేశ్‌తో మూడుసార్లు కెటిఆర్ ఎందుకు కలిశారు?



• కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకొని మాట్లాడుతోంది • తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్రకు వెళ్తా • రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చితీరుతాం • కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదు.. ప్రణాళికతో ముందుకు రావాలి • బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తరువాతే ఆయన మాట్లాడాలి • కెటిఆర్ నాయకత్వాన్ని ఆయన సోదరే ఒప్పుకోవడం లేదు • సొంత వివాదాల్లో ఆ కుటుంబం కూరుకుపోయింది • ఢిల్లీలో మీడియా 'చిట్‌చాట్'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చితీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కెసిఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని, ప్రణాళికతో ముందుకు రావాలని, ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్‌రెడ్డి గురువారం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధానించాలనే ప్రతిపాదన ఉంది. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా కెసిఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా? అక్కడికి వెళితే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి? ప్రతిపక్ష నేతగా కెసిఆర్ ఢిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు' అని సిఎం అన్నారు. ప్రతిపక్ష నేత కెసిఆర్ చర్చకు వస్తే సిద్ధంగా ఉన్నానని, కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని, వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణకు తరువాయి 2లో

## సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఎసిబి దాడులు



• రూ.96 వేల నగదు, 152 రిజిస్ట్రేషన్ పత్రాలు స్వాధీనం • 32 మంది అనధికార వ్యక్తుల గుర్తింపు • వివరాలు వెల్లడించిన ఎసిబి అదనపు డిజిపి విజయ్‌కుమార్

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని పలు రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 32 మంది అనధికార వ్యక్తులను గుర్తించడంతో పాటు రూ.96 వేల నగదు, 152 రిజిస్ట్రేషన్ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎసిబి అదనపు డిజి విజయ్‌కుమార్ తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా బీబీ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సదాశివపేట మెదక్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, జడ్చర్ల, మహబూబ్ నగర్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.బీబీ నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం తనిఖీల్లో లెక్కలు చూపని రూ. 61,430 నగదు స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయ తరువాయి 2లో

## హెచ్‌సిఎలో పదేళ్లలో రూ.600 కోట్లు అవినీతి



కెటిఆర్, కవిత ప్రధాన కుట్రదారులు

సిఐడి చీఫ్‌తో పాటు ఇడికి ఫిర్యాదు చేసిన టిసిఎ నేతలు

హెచ్‌సిఎపై ఇడి కేసు నమోదు

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో చోటుచేసుకున్న ఆర్థిక నేరాలు, అక్రమాలకు బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు, ఎంఎల్‌సి కె.కవిత, హెచ్‌సిఎ అధ్యక్షులు ఎ.జగన్‌మోహన్‌రావులే ప్రధాన కుట్రదారులని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు వై.లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి ధర్మ గురువారెడ్డి ఆరోపించారు. పదేళ్లలో హెచ్‌సిఎలో సుమారు రూ.500 నుంచి రూ.600 కోట్లు అవినీతికి పాల్పడ్డారని వారు ఆరోపిస్తూ ఈ మేరకు కెటిఆర్, కవిత అక్రమాలపై సిఐడి చీఫ్ చారుసిన్హాతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ (ఇడి) జాయింట్ డైరెక్టర్ రోహిత్ ఆనంద్‌లకు గురువారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ..హెచ్‌సిఎ మాజీ డైరెక్టర్ వంకా ప్రతాప్ వ్యవహారంపై కూడా లోతుగా దర్యాప్తు చేయాలని కోరారు.హెచ్‌సిఎలో జరుగుతున్న తరువాయి 12లో

## కొత్త రైలు మార్గాలు మంజూరు చేయండి



• కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి • సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి • కేంద్ర ఐటి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతుల తరువాయి 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్రమంత్రి బండికి 'సిట్' పిలుపు

24న విచారణకు హాజరు కావాలని నోటీసులు

కెసిఆర్ పాపాల వల్లే .. : బండి సంజయ్

ప్రజాపక్షం/హైదరాబాద్



ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈ నెల 24న విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు గురువారం నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై బండి సంజయ్ స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చేసిన పాపాల కారణంగానే ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ నెల 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలంటూ జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయనకు లేఖ రాశారు. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి తరువాయి 2లో

## నాలుగు రోజులు భారీ వర్షాలు

• ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక • గురువారం రాత్రి హైదరాబాద్ మహానగరంలో దంచికొట్టిన వర్షం

ప్రజాపక్షం/హైదరాబాద్



రాగల నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. శుక్రవారం నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, తరువాయి 2లో



## ఇరాక్ షాపింగ్ మాల్‌లో మంటలు

02



## గ్రామస్వరాజ్యంతోనే సంపూర్ణ స్వాతంత్ర్యం

గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యం

బర్డన్ బ్యాంక్ చిన్నదే అయిన భవిష్యత్‌కు మంచి బాట

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి

గ్రామస్వరాజ్యం వచ్చినప్పుడే సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చినట్లు అని మహాత్మ గాంధీ ఏనాడో చెప్పాడని.. గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే మనదేశం ఆరోగ్యంగా ఉంటుందని తెలంగాణ రా ష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్‌వర్మ వెల్లడించారు. నేటికి అత్యధిక జనాభా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారన్నారు.మానవ సేవ చేసే అవకాశాలు జీవితంలో అరుదుగా లభిస్తాయన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో మహిళ గ్రూపులకు స్టీల్ బ్యాంక్,వడ్డీలేని రుణాలు మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖతో కలసి గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ పంపిణీ చేశారు. ఈసందర్భంగా గవర్నర్ జిష్టుదేవ్‌శర్మ మాట్లాడుతూ ఇటివల తరువాయి 12లో

## మహిళలు ఆర్థికంగా బలోపేతమైనప్పుడే లింగవివక్షకు తెర



• రాజ్యాంగం వల్లే మహిళలకు ఆత్మగౌరవం, లింగసమానత్వం, వరకట్న నిషేధ హక్కులు • వారికి ఆర్థిక స్వాతంత్ర్యమే ప్రజాప్రభుత్వ లక్ష్యం • లింగసమానత్వ సదస్సులో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ప్రజాపక్షం/హైదరాబాద్

దేశంలో మహిళలకు ఆత్మగౌరవం, లింగ సమానత్వం, వరకట్న నిషేధం వంటి హక్కులు కలిగాయంటే అది బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లేనని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అదే స్ఫూర్తితో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయినప్పుడే లింగ వివక్ష సమస్య నివారించే అవకాశం ఉంటుందని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు. శుక్రవారం నిజాం కళాశాలలో మహిళా కమిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లింగ సమానత్వం సదస్సులో డిప్యూటీ సీఎం ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు రూ.20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని వివరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని ప్రకటించగానే ప్రతిపక్షాలు అపహాస్యం చేశాయన్నారు. కానీ తమ ప్రభుత్వం మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మొదటి ఏడాదిలో రూ. 21,632 కోట్లు వడ్డీ లేని రుణాలు రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు పంపిణీ చేశామని తరువాయి 2లో

## ముందస్తు అనుమతి లేనందువల్లే

పక్షపాతంగా ఆర్‌సిబి విజయోత్సవ పరేడ్

ఫలితంగా తొక్కిసలాట ఘటన

హైకోర్టుకు కర్ణాటక ప్రభుత్వం నివేదిక

ఆర్‌సిబి, కెఎస్‌సిఎదే బాధ్యత అని నివేదికలో వెల్లడి



**న్యూఢిల్లీ :** బెంగళూర్‌లోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతిచెందిన విషాద ఘటనపై కర్ణాటక హైకోర్టుకు ఇచ్చిన నివేదికలో కర్నాటక ప్రభుత్వం ది ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ఫ్రాంచైజీ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి)ను, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కెఎస్‌సిఏ)ను నిందించింది. ముందస్తు అనుమతి లేకుండా, అధికారులకు తప్పనిసరి వివరాలు అందించకుండా జట్టు భారీ విజయోత్సవ పరేడ్‌ను, వేడుకలను పక్షపాతంగా నిర్వహించిన ఫలితంగానే తొక్కిసలాట విషాదఘటన చోటుచేసుకుందని హైకోర్టుకు నివేదించింది. కర్ణాటక ప్రభుత్వం నివేదికను హైకోర్టుకు అందజేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. గురువారం అందజేసిన ఈ నివేదిక ప్రకారం...సాయంత్రం 630గంటలకు అహ్మదాబాద్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్) మధ్య ఐపిఎల్ ఫైనల్ జరగడానికి కొన్ని గంటల ముందు, ఆర్‌సిబి నిర్వహణ భాగస్వామి అయిన డిఎన్‌ఏ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ తరువాయి 2లో

## రేవంత్‌రెడ్డిపై కేసు కొట్టివేత

ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్ గచ్చిబౌలిలో సిఎం ఎ.రేవంత్‌రెడ్డిపై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసును హైకోర్టు కొట్టేసింది. ఆధారాలు లేకుండా చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసులో మూడో నిందితుడిగా ఉన్న రేవంత్‌రెడ్డిపై కేవలం ఆరోపణలే ఉన్నాయి. ఘటనా స్థలంలో రేవంత్ ఉన్నట్లుగా ప్రాసిక్యూషన్ ఆధారాలు చూపలేదు. ఈ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసును కొనసాగించడానికి వీల్లేదు.. అని జస్టిస్ మౌసమీ భట్టాచార్య గురువారం తీర్పు చెప్పారు. 2016లో భూవివాదానికి సంబంధించి తరువాయి 12లో

## డెడ్ స్టోరేజీకి గణప సముద్రం..

• 14 ఫీట్లకు పడిపోయిన నీటి నిలువలు • నీటి సామర్థ్యం 30 అడుగులు • 25 వేల ఎకరాల్లో సాగు, 5 మండలాల్లో తాగు నీటికి కటకట • ఆందోళనలో ఆయకట్టు రైతులు • ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి వేడుకోలు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలంలోని కాకతీయ కాలం నాటి గణప సముద్రం వర్షాలు లేక డెడ్ స్టోరేజ్‌కి చేరింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే రామప్ప చెరువు తర్వాత అతిపెద్ద చెరువు గణప సముద్రం. ఈ ప్రాంత పంటలకు జీవనదిగా విలసిల్లుతుంది. రైతులకు బతుకుదెరువుగా మారింది. చెరువులో నీటి సామర్థం 30 ఫీట్లు కాగా ప్రస్తుతం 14 ఫీట్ల లోతుకు నీటి నిలువలు పడిపోయాయి. ఇప్పటికే పచ్చని పొలాలతో చెరువు నిండి మత్తడి పోసి కళకళలాడి పసిడి పంటలతో విరజిల్లే గణపురం చెరువు నీళ్లు లేక వెల వెల బోతుంది. ఈ గణప సముద్రం చెరువును క్రీస్తు శకం 750 నుండి 1323 నాటి వరకు కాకతీయులు పరిపాలించారు. అప్పుడు గనప సముద్రంతో పాటు కోటగుళ్లను నిర్మించారు. ప్రస్తుతం చెరువు నుండి సుమారు 25 ఎకరాలకు అట్లాగే ఐదు మండలాలకు, సాగు త్రాగునీరు అందిస్తున్నారు. ఈ చెరువు ఇప్పటి వరకు నీటి నిల్వలు తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## ట్రంప్ నిర్ణయాలకు వ్యతిరేకంగా అమెరికాలో ప్రదర్శనలు

**చికాగో:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాల పట్ల ప్రపంచ దేశాలు మాత్రమేకాదు... అత్యధిక శాతం మంది అమెరికన్లు కూడా మండిపడుతున్నారు. వలసదారుల నుంచి వైద్య ఆరోగ్య రంగం వరకూ అన్ని అంశాల్లోనూ ట్రంప్ చేపడుతున్న వివాదాస్పద నిర్ణయాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. గురువారం పలు ప్రాంతాల్లో నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ప్లకార్డులతో ప్రదర్శనలు నిర్వహించారు. అట్లాంటా, సెయింట్ లూయిస్, ఓక్లాండ్, కాలిఫోర్నియా, అన్నాపొలిస్, మేరీలాండ్‌సహ దేశ వ్యాప్తంగా 1,600కు మించి ప్రాంతాల్లో నిరసనలు జరగడం ట్రంప్‌పై ఉన్న వ్యతిరేకతకు అద్దం పడుతుంది. ప్రజావ్యతిరేక చర్యలకు ట్రంప్ స్వస్తి పలకాలని, వైద్య, ఆరోగ్య రంగానికి నిధుల కోత, ఉద్యోగులపై ఉద్వాసన వేటు వంటి చర్యలు ఉపసంహరించుకోవాలని ప్రదర్శనకారులు డిమాండ్ చేశారు.

## ఇరాక్ షాపింగ్ మాల్‌లో మంటలు

### కనీసం 60 మంది మృతి





**బాగ్దాద్:** ఇరాక్‌లోని కుట్ నగరంలో చోటు చేసుకున్న ఓ భారీ అగ్నిప్రమాదంలో కనీసం 60 మంది ప్రాణాలు బలిగొంది. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు వెల్లడించిన సమాచారాన్ని అనుసరించి, ఒక ఐదు అంతస్తుల భవనంలో ఇటీవల కొత్తగా ఓ షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. బుధవారం రాత్రి ఈ భవనంలో మంటలు చెలరేగాయి. దీనితో చాలా మంది ఊపిరి ఆడక మరణించారు. చాలా వరకు మృత దేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయి. ఘటనకుగల కారణాలు ఇంకా తెలియరాలేదు. దర్యాప్తు ప్రారంభమైందని, 48 గంటల్లో ప్రాథమిక వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. ఈ షాపింగ్ మాల్ యజమానులతో పాటు, భవన యజమానులపైన కూడా కేసులు నమోదు చేసినట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సుమారు 45 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనపై ఇరాక్ ప్రధాని మహమ్మద్ షియా అల్‌సుదానీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్నిప్రమాద ఘటనా స్థలికి వెళ్లి, దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా, కుట్ ప్రావీన్స్‌లో మూడు రోజుల సంతాప దినాలను అధికారులు ప్రకటించారు. రెస్టారెంట్, సూపర్ మార్కెట్లు కూడా ఉన్న ఈ షాపింగ్ మాల్‌ను వారం రోజుల క్రితమే ప్రారంభమైంది. ఇంతలో అగ్ని ప్రమాదం సంభవించడం పట్ల విచారం వ్యక్తమవుతున్నది. ప్రమాదానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మాల్‌లో చాలా భాగం మంటల్లో చిక్కుకున్నట్టు ఈ వీడియో దృశ్యాలు స్పష్టం చేస్తున్నాయి. భవనం నిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడమే ప్రమాదానికి ప్రధాన కారణంగా అనుమానిస్తున్నారు. గతంలో ఇలాంటి అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా, ఎలాంటి భద్రతా ప్రమాణాలు లేకుండానే భవన నిర్మాణాలు జరుగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఆర్ఐసి పునరుద్ధరణపై రష్యా చొరవకు చైనా మద్దతు



**బీజింగ్:** నిద్రాణంగా ఉన్న రష్యా–భారత్–చైనా (ఆర్ఐసి) త్రైపాక్షిక సంబంధాల కూటమి పునరుద్ధరణ కోసం రష్యా చూపుతున్న చొరవకు చైనా గురువారం మద్దతు ప్రకటించింది. ఈ త్రైపాక్షిక సహకారం మూడు దేశాల ప్రయోజనాలకు మాత్రమే కాకుండా ఈ ప్రాంతంతోపాటు, యావత్ ప్రపంచ భద్రత, స్థిరత్వానికి కూడా ఉపయోగపడుతుందని చైనా ఒక ప్రకటనలో పేర్కొంది. ఆర్ఐసి ఫార్మాట్ పునఃప్రారంభాన్ని ఆశిస్తున్నట్లు రష్యా విదేశాంగ సహాయమంత్రి ఆండ్రీ రుడెంకో చెప్పినట్లు రష్యన్ న్యూస్ పోర్టల్ ఇజ్వెస్టియా పేర్కొంది. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ, ఈ ప్రయత్నంలో భాగంగా చైనా, భారత్‌తో సంప్రదింపులు, చర్చలు జరుపుతున్నట్లు తెలిపింది. ఈ రెండు దేశాలతో జరుగుతున్న చర్చల్లో పురోగతి ఉందని, ఈ మూడు దేశాలు 'బ్రిక్స్' వ్యవస్థాపకులతోపాటు ముఖ్యమైన భాగస్వాములని ఇజ్వెస్టియా తెలిపింది. కాబట్టి, ఈ ఫార్మాట్ తిరిగి క్రియాశీలకం కావడాన్ని కోరుకుంటున్నామని రష్యా తెలిపింది. ఆర్ఐసి చట్రంలో పనిని తిరిగి ప్రారంభించడానికి చైనా, భారత్ కూడా అంగీకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఇలావుంటే, రష్యా మంత్రి రుడెంకో వ్యాఖ్యలపై స్పందించాల్సిందిగా కోరినప్పుడు, చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ, చైనా–రష్యా–భారతదేశ సహకారం మూడు దేశాల ప్రయోజనాలకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో, ప్రపంచంలో శాంతి, భద్రత, స్థిరత్వం, పురోగతిని నిలబెట్టడానికి కూడా సహాయపడుతుందని అన్నారు. త్రైపాక్షిక సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంపై రష్యా, భారతదేశంతో చర్చించడానికి చైనా సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇటీవల ఎస్‌సిఒ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి చైనాకు వెళ్లిన తర్వాత, విదేశాంగ మంత్రి వాంగ్ యి, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో సహ పలువురితో చర్చలు జరిపారు. మొదట కరోనావైరస్ కారణంగా, తరువాత 2020లో తూర్పు లడఖ్‌లో భారత్–చైనా సైనిక ప్రతిష్టంభన కారణంగా ఆర్ఐసి ఫార్మాట్‌లో ఉమ్మడి సహకారం నిలిచిపోయిందని లావ్‌రోవ్ గత సంవత్సరం చెప్పారు. దాని పునరుద్ధరణ అవకాశాలను తోసిపుచ్చడానికి వీల్లేదని ఆయన అప్పట్లో వ్యాఖ్యానించారు. ఇలావుంటే, లడఖ్ ప్రతిష్టంభన ఫలితంగా నాలుగు సంవత్సరాలకు పైగా భారతదేశంచైనా సంబంధాలు స్తంభించిపోయాయి.

గత సంవత్సరం బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా కజాన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ మధ్య జరిగిన సమావేశం తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు పునరుద్ధరణకు మార్గం సుగమమైంది. అప్పటి నుండి, సంబంధాలను సాధారణీకరించడానికి రెండు దేశాల మధ్య స్థిరమైన సంభాషణ ప్రక్రియ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆర్ఐసి ప్రస్తావన తెరపైకి రావడం ఆహ్వానించతగిన పరిణామం.

## గాజాలో చర్చిపై దాడులు

### ఇద్దరు మృతి..పలువురికి గాయాలు



**డెర్ ఎల్‌బలా (గాజాస్ట్రిప్):** గాజాలోని ఒక చర్చిపై జరిగిన దాడిలో ఇద్దరు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. అంతర్జాతీయ మీడియాను ఉటంకిస్తూ పిటిఐ కథనం ప్రకారం, ఇటీవల మరణించిన పోప్ ఫ్రాన్సిస్‌కు అత్యంత సన్నిహితుడు, మతాధికారి ఫ్రాన్సిస్ గాబ్రియల్ రొమనెల్లీ, అక్కడ మానసిక రుగ్మతలకు చికిత్స పొందుతున్న 84 వృద్ధురాలు ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డారని చర్చి అధికారులు తెలిపారు. గాజా స్ట్రిప్‌లోని ఏకైక చర్చి ఇదే. ఇందులో క్రిస్టినలతోపాటు, పలువురు ముస్లింలు కూడా ఉన్నారు. వీరి లో ఎక్కువ మంది దివ్యాంగులు కావడం విశేషం. పలువురు మహిళలు, పిల్లలకు ఆశ్రయం ఇస్తున్న చర్చిపై జరిగిన దాడిని అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించింది. కాగా, ఈ దాడి ఇజ్రాయెల్ చేసిందేనని ఇటాలీ ప్రధాని జియోర్జియా మెలోనీ ఆరోపించారు. ఇజ్రాయెల్ ఉద్దేశపూర్వకంగానే చర్చిని లక్ష్యంగా చేసుకొని దాడికి తెగబడిందని విమర్శించారు. ప్రార్థనా మందిరాలు, జనావాసాలపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులు గర్హనీయమని వ్యాఖ్యానించారు. అల్ అహ్లీ ఆసుపత్రికి అత్యంత సమీపంలో ఉన్న చర్చి దాడికి గురికావడంతో, ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. ఇదిలావుంటే, ఈ దాడిని ఇజ్రాయెల్ సైన్యంగానీ, అధికారులుగానీ ధ్రువీకరించలేదు.

## అలాస్కా తీరంలో భారీ భూకంపం

**జునెవు (అలాస్కా/ అమెరికా):** అమెరికాలోని అలాస్కా ద్వీపకల్పం భారీ భూకంపంతో వణికిపోయింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 7.3 మాగ్నిట్యూడ్‌గా నమోదైంది. 1997లో 7.2 మాగ్నిట్యూడ్ తీవ్రతతో భూమి కంపించింది. ఆ తర్వాత అంతటి భారీ భూకంపం నమోదుకావడం ఇదే మొదటిసారి. భూ ప్రకంపనలను గుర్తించిన యుఎస్ జియోలాజికల్ సర్వే సునామీ హెచ్చరికలు జారీ చేసింది. కానీ, భూ ప్రకంపనలను తీరానికి చేరిన నేపథ్యంలో, ఆ హెచ్చరిలను ఉపసంహరించుకుంది. కాగా, భూకంపం వల్ల చాలా చోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి. గుంటలు పడి, భూమి కుంగిపోయింది. అయితే, ఆస్తి, ప్రాణ నష్టాలపై ఇలాంటి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అమెరికన్ జిలాజికల్ సర్వే అధికారుల ప్రకటనను అనుసరించి, అమెరికా కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.37 గంటలకు భూప్రకంపనలు వచ్చాయి.



తీరానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఏర్పడింది. దక్షిణ అలాస్కా, అలాస్కా ద్వీపకల్పంలోని పలు ప్రాంతాల్లో లోతు లేని భూకంపం ఏర్పడినట్టు గుర్తించారు. భూమి పొరల్లో ఏర్పడే ప్రకంపనల వల్ల సంభవించే భూకంపాలతో పోలిస్తే, లోతులేని భూకంపాలు అత్యంత ప్రమాదకరమైనవి. భూమిలోపల వచ్చే భూకంప తరంగాలు ఉపరితలం వరకూ రావాలంటే ఎంతో దూరం ప్రయాణించాలి. ఫలితంగా తీవ్రత తగ్గుతుంది. కానీ లోతు తక్కువగా ఉన్నప్పుడు, ప్రకంపనలు అత్యంత వేగంగా ఉపరితలంవైపు ప్రయాణిస్తాయి. దీనితో భారీ భూకంపాలు ఏర్పడతాయి. ఆస్తి, ప్రాణ నష్టాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇలావుంటే, అమెరికాలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో మాత్రమే సునామీ హెచ్చరికలు చేస్తారు. ఈ హెచ్చరిక వెలువడిన వెంటనే ప్రజలు ఎత్తయిన ప్రాంతాలకు లేదా పూర్తిగా లోతట్టు ప్రాంతాలకు వెళ్లాలి. బీచ్ వంటి తీర ప్రాంతాలకు, జల మార్గాలకు సాధ్యమైనంత దూరంగా ఉండాలి. అలాస్కా ప్రాంతం తరచు భూకంపాలు వచ్చే 'పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్' పరిధిలో ఉంది కాబట్టి, ఇక్కడ సునామీ హెచ్చరికలు వెలువడిన వెంటనే ప్రజలు అప్రమత్తమవుతారు. ఈసారి అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, సుమారు రెండు గంటల తర్వాత వాటిని ఉపసంహరించుకున్నారు.

## ముగిసిన అల్బనేస్ చైనా పర్యటన



**బీజింగ్ :** ఆస్ట్రేలియా ప్రధాని ఆంట్నీ అల్బనేస్ చైనా పర్యటన గురువారం ముగిసింది. ఆరు రోజుల పాటు జరిగిన ఈ పర్యటనలో భాగంగా ఆయన బీజింగ్, షాంఘై, చెంగ్‌దూ నగరాలను సందర్శించారు. బీజింగ్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, ప్రధాని లీ క్వియాంగ్‌తోపాటు, నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పిసి) ప్రముఖులతోనూ అల్బనేస్ సమావేశమయ్యారు. వివాదాలను పెంచుకోకుండా, మిత్రత్వాన్ని పెంపొందించుకుంటూ, పరస్పరం సహకరించుకున్నామని అల్బనేస్ పేర్కొన్నారు. కాగా, ఆస్ట్రేలియాకు చెందిన వ్యాపార ప్రముఖులతో కూడిన బృందం అల్బనేస్ వెంట చైనా పర్యటకు వెళ్లింది. ఈ పర్యటనలో వ్యాపారాంశాలకే ప్రాధాన్యం లభించింది. ప్రకృతి వనరులు, హరిత రంగాలు, మౌలిక సదుపాయాలు వంటి పలు రంగాలపై ఆస్ట్రేలియా, చైనా దేశాల మధ్య చర్చలు జరిగాయి. కాగా, చెంగ్‌దూ లోని పండా సంరక్షణ కేంద్రం సందర్శించి, ఫూని అనే పేరుగల నలుపు పండాను అల్బనేస్ చూసారు. ఈ సందర్శనను పండా డిప్లమసీగా, మృదువైన ప్రచార గమనంగా అభివర్ణించారు. చైనాకు గౌరవ సూచనగా గ్రేట్ వాల్ సందర్శించారు.

## లింగవివక్షకు తెర (మొదటి పేజీ తరువాయి)

వివరించారు. 5ఏళ్ల కాలంలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఈ రాష్ట్రంలోని మహిళల చేతిలో తిరిగితే ఆర్థిక స్వాతంత్రం, లింగ సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు. మూలం నుంచి సమస్యను పరిష్కరించాలని నిర్ణయించి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యార్థినిలు బాగా చదువుకొని ఉద్యోగాలు సాధించాలి, సాధించలేని వారు ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలతో వ్యాపారాలకు నాంది పలకాలని డిప్యూటీ సిఎం సూచించారు. రాష్ట్రంలోని మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాల ద్వారా 650 బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇప్పించి ఆదాయం వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అమ్మ క్యాంటీన్లు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ ఇల్లు అన్నీ మహిళల పేరుటే మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మహిళలు ఆర్థికంగా పరిపుష్టిగా ఉంటే రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టిగా ఉంటుందని అన్నారు. స్వాతంత్రం అనంతరం రాజ్యాంగం ద్వారా మహిళలు, కులం, మతం అనే తేడా లేకుండా అందరికీ హక్కులు దక్కాయి అని డిప్యూటీ సీఎం వివరించారు రాజ్యాంగాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని తెలిపారు.

### నిజాం కళాశాల గొప్పది.. పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్నాను: డిప్యూటీ సిఎం

1880లో ప్రారంభించిన నిజాం కళాశాల చాలా గొప్పదని, ఈ రాష్ట్రం, దేశానికి మాత్రమే కాకుండా ప్రపంచానికి గొప్ప సైంటిస్టులను, రాజకీయ నాయకులను, పరిపాలికలను అందించిందని వివరించారు.2010–14 మధ్య ఉమ్మడి రాష్ట్రంలో సిఎం గా వ్యవహరించిన కిరణ్ కుమార్ రెడ్డి, స్పీకర్‌గా వ్యవహరించిన నాదెండ్ల మనోహర్, డిప్యూటీ స్పీకర్‌గా కొనసాగిన తాను అంతా నిజాం కళాశాల విద్యార్థులు కావడం మరువలేని జ్ఞాపకం అని అన్నారు. 1980 కాలంలో గ్రామీణ ప్రాంతం నుంచి తక్కువ మంది విద్యార్థులు నిజాం కళాశాలకు వచ్చేవారని, తాను రూమ్ నెంబర్ 36 లో ఉండి చదువుకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 1982 –84 మధ్యకాలంలో నిజాం కళాశాలలో చదివిన నా సహచరులు గొప్పగా చదువుకొని అమెరికాలో సైంటిస్టులుగా స్థిరపడ్డారని వారంతా నిత్యం కలుస్తుంటారని తెలిపారు.నిజాం కళాశాలలో ఉన్న సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని, పూర్వ విద్యార్థిగా ఒక రోజు నిజాం కళాశాలలో గడపాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.

## భారీ వర్షాలు (మొదటి పేజీ తరువాయి)

భువనగిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శనివారం వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగ ర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆదివా రం మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట,హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపే ట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామన్నారు.

### హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షం

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లోని వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. దీంతో ఏకధాటిగా వర్షం కురవడంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతినగర్, కాప్రా, ఈసీఐఎల్, సైనిక్‌పురి, చందానగర్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, తిరుమలగిరి, బొల్లారం, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, చిలకలగూడ, బేగంపేట, ఆల్వాల్, తార్నాక, ఓయూ క్యాంపస్, లాలాపేట్, హబ్సిగూడ, ప్యాట్నీ, నాచారం, మల్లాపూర్, నాగారం ప్రాంతాల్లో వర్షం పడింది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం వర్షం పడటంతో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల నుంచి వచ్చే ఉద్యోగులు అసౌకర్యానికి గురయ్యారు. పలుచోట్ల వర్షం ఎక్కువ మోతాదులో పడడంతో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలవడంతో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. రెజిమెంటల్ బజార్‌లోని మనోహర్ థియేటర్ సమీపంలో రహదారిపై మోకాళ్ల లోతు వర్షపు నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## మార్గాలు మంజూరు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలు మంజూరు చేయాలని కోరారు. ఇందులో భాగంగా రూ.2,677 కోట్ల అంచనా వ్యయంతో 122 కి.మీల వికారాబాద్–కృష్ణా మార్గం, రూ.2 వేల కోట్ల అంచనా వ్యయంతో 100 కి.మీల కల్వకుర్తి–మాచర్ల మార్గం, రూ.6,512 కోట్ల అంచనా వ్యయంతో 296 కి.మీల డోర్నకల్–గద్వాల మార్గం, రూ.2,184 కోట్ల అంచనా వ్యయంతో 97 కి.మీల డోర్నకల్–మిర్యాలగూడ మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. కేంద్ర ఐటి, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి రైల్ భవన్‌లో గురువారం భేటీ అయ్యారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడ రేవుకు అనుసంధానంగా రైలు మార్గం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. ఔషధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులకు ఈ మార్గం దోహదపడుతుందని సిఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్‌ను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించామని, ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని సిఎం తెలిపారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి సిఎం వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సిఎం తెలిపారు.

### సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాల తెలంగాణలో ఉన్నందున ప్రతిపాదిత అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ (ఎఎస్‌ఐపి) ప్రాజెక్ట్, మైక్రో ఎల్‌ఇడి డిస్‌ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్స్‌కు ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు ఇఎంసి 2.0 పథకం కింద తెలంగాణ వినతిని కేంద్ర మంత్రి దృష్టికి సిఎం తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు సమీపంలో నూతన ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ఎంపిలు పోరిక బలరామ్ నాయక్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, సురేశ్ షెట్కార్, రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## దాడులు (మొదటి పేజీ తరువాయి)

ప్రాంగణంలో 12 మంది అనధికార ప్రైవేట్ ఏజెంట్లు, డాక్యుమెంట్ రైటర్లు ఉన్నట్లు గుర్తించారు. పంపాల్సిన 93 రిజిస్టర్డ్ పత్రాలు సిబ్బంది కస్టడీలో ఉన్నాయి. కెమెరాలు పనిచేయడం లేదనే విషయాన్ని కూడా ఎసిబి అధికారులు గుర్తించారు. జెడ్చర్లలోని సబ్‌రిజిస్ట్రార్ వద్ద తనిఖీ సమయంలో లెక్కల్లో చూపని రూ.30,900 నగదు స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయ ప్రాంగణంలో 11 మంది అనధికార ప్రైవేట్ ఏజెంట్లు, డాక్యుమెంట్ రైటర్లు దొరికారు. పంపాల్సిన 20 రిజిస్టర్డ్ పత్రాలు సిబ్బంది అదుపులో దొరికాయి. సదాశివపేటలోని సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం తనిఖీలో లెక్కల్లో లేని రూ. 5,550 నగదు స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయ ప్రాంగణంలో 9 మంది అనధికార ప్రైవేట్ ఏజెంట్లు ,డాక్యుమెంట్ రైటర్లు ఉన్నట్లు గుర్తించారు, పంపాల్సిన 39 రిజిస్టర్డ్ పత్రాలను సిబ్బంది కస్టడీలో కనుగొనబడ్డాయి. ఇక్కడ కూడా సిసికెమెరాలు పనిచేయడం లేదు. అంతేకాకుండా అనేక ప్రభుత్వ రికార్డులను నిర్వహించడంలేదని తేలింది. అనేక ఇతర అవకతవకలు కూడా గమనించబడ్డాయి. అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని ఎసిబి డిజి తెలిపారు.

## బండికి సిట్ పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

గృహానికి రావాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చినట్లు తెలిపారు. తనతో పాటు తన కుటుంబం, సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. పడకగదిలో దంపతుల మాటలను కూడా ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారని మండిపడ్డారు. తనకు తెలిసిన, తన వద్ద ఉన్న సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని ఆయన అన్నారు.

## అనుమతి లేనందువల్లే

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడి కబ్బన్ పార్క్ పోలీస్‌స్టేషన్‌లో సమాచార లేఖను అందజేసింది.'ఈ టోర్నమెంట్‌లో ఆర్‌సిబి విజయం సాధిస్తే ఆర్‌సిబి/ డిఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం ఎం.చిన్నస్వామి స్టేడియం చుట్టూ విజయోత్సవ పెరేడ్‌లను ప్లాన్‌చేయాలని భావిస్తోంది. దీంతో స్టేడియంలో వేడుకలు ముగుస్తాయి. ఇది వాస్తవానికి ఒక సమాచారం. నివేదిక ప్రకారం అవసరమైన అనుమతి కోసం అభ్యర్థన కాదని సమాచార లేఖలో పేర్కొనడం జరిగింది' అని నివేదిక వివరించింది. అయితే అంచనావేసిన జన సమూహం, పరిమాణం, ఈవెంట్ లాజిస్టిక్స్, జన సమూహం నియంత్రణ చర్యలు వంటి కీలక సమాచారం అందులో లేకపోవడంతో పోలీసులు వారికి అనుమతిని నిరాకరించారు. అయితే ఈ ప్రతిపాదనను చాలా తక్కువ సమయంలో చేశారు. అయితే తగిన ప్రక్రియకు నిరోధించబడింది. కాగా, జూన్ 4న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఏకపక్షంగా ముందుకుసాగింది. ఉదయం 7.01 గంటలకు ప్రారంభమైన అనేక సోషల్ మీడియా పోస్టుల్లో విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకూ విక్టరీ పరేడ్‌ను ప్రకటించింది. మధ్యాహ్నం 3.14గంటలకు పరేడ్ స్టేడియం వద్ద 5గంటలకు ప్రారంభం అవుతుందని , ఆ తర్వాత స్టేడియం వేడుకలు జరుగుతాయని ప్రకటించింది. మొదటి పోస్ట్‌లో ఆన్‌లైన్‌లో ఉచిత పాస్‌లు లభ్యమవుతాయని ప్రస్తావించింది. అయితే భారీ సంఖ్యలో జనంగుమిగుడటం ప్రారంభమైంది. మొదటి నాలుగు అప్‌డేట్‌లతో ఈ పోస్టులు విస్తృతంగా ప్రజల దృష్టిని ఆకర్షించాయి. వరుసగా 16లక్షళు, 4.26లక్షలు, 7.6లక్షలు, 17లక్షల వీక్షకుల సంఖ్యను సేకరించింది.ఈ జనసమూహం అంచనాకు జూన్ 4న బిఎంఆర్‌సిఎల్ ప్రయాణికు ల సంఖ్య మద్దతు ఇచ్చింది. ఇది రోజువారీ సగటు 6లక్షల మంది ప్రయాణికులతో పోలిస్తే 9.66లక్షల మంది ప్రయాణికులను చూసింది. కాబట్టి జూన్ 4న కాలినడకన ప్రయాణించేవారు,ప్రజారవాణా, ప్రైవేట్ మార్గాలను ఉపయోగించిన వారితో సహా అంచనావేసిన జనసమూహం 3లక్షల మందికి మించి ఉంటుందని ప్రకటన తెలిపింది. లైసెన్సింగ్ అండ్ కంట్రోలింగ్ ఆఫ్ అసెంబ్లీస్ అండ్ ప్రొసీషన్స్ (బెంగళూరు సిటీ) ఆర్డర్ ప్రకారం నిర్ణీత ఫార్మాట్‌లో నిర్వాహకులు అధికారికంగా ఎప్పుడూ అనుమతి కోరలేదని నివేదిక నొక్కిచెప్పింది. బెంగళూరు మధ్యలో పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడే కార్యక్రమాలకు కేవలం సమాచారం సమర్పించడం అనుమతితో సమానం కాదని స్పష్టం చేసింది. పాల్గొనేవారి సంఖ్య, అసెంబ్లీ పాయింట్, సమయం, బాధ్యతాయుతమైన నిర్వాహకుల పేర్లు, సంప్రదించే వారి వివరాలు, ట్రాఫిక్ , జనసమూహ నియంత్రణకు సంబంధించిన ప్రణాళికలు వంటి ముఖ్యమైన వివరాలు మాకు పూర్తి లేవని అధికారులు పేర్కొన్నారు. ఈ సమాచారం లేకపోవడం వల్ల పోలీసులు తగిన భద్రతా చర్యలను అంచనా వేయలేకపోయారు లేదా ప్రణాళిక వేయలేకపోయారు. ఇంకా ప్రజలకు సూచనలు చేసేందుకు ఎలాంటి సైనేజ్ లేదా లౌడ్ స్పీకర్లు లేవని, గేట్లలోకి ప్రవేశించే సమయంలో, కూర్చున్న ప్రాంతాలలో రద్దీని నియంత్రించేందుకు శిక్షణ పొందిన సిబ్బంది లేదని, లౌడ్‌స్పీకర్ల వాడకం, పోలీస్ బందోబస్తు కోసం ముందస్తు అభ్యర్థన లేదని, 2019, మే 19నాటి ఎంఏఎన్‌సి ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం నిర్వాహకులు పోలీసుల మోహరింపుకు చెల్లించడంలో కూడా విఫలమయ్యారని కర్ణాటక ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించిన నివేదికలో తెలియజేసింది. సమన్వయం లేదా ఆమోదాలు లేకపోయినా సెంట్రల్ బెంగళూరులో పెద్ద యెత్తున ఈ ప్రత్యేక కార్యక్రమాలకు హాజరైన ప్రజల కోసం బహుళ చర్యలను అమలుచేసిన పోలీస్ శాఖ జూన్ 4న ఉదయం 10గంటలకు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఒక సమావేశం ఏర్పాటుచేసి, ట్రాఫిక్, శాంతిభద్రతల అమలు ప్రణాళికను ఖరారుచేసింది. ఇందుకోసం నలుగురు డిసిపిలు సహా ఆరుగురు ఏసిపిలు, 23మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 57మంది పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, 104మంది ఏఎస్‌ఐలు, 462మంది కానిస్టేబుళ్లు, 654మంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని మోహరించినట్లు నివేదిక తెలిపింది.

### 'ఆర్‌సిబి సేవకుల్లా' పోలీస్ అధికారులు : కర్ణాటక ప్రభుత్వ నివేదిక

ఐపిఎస్ అధికారి వికాస్ కుమార్ వికాస్ సస్పెన్షన్‌ను కర్నాటక ప్రభుత్వం హైకోర్టు ముందు సమర్థించుకుంది. పోలీస్‌అధికారితోపాటు ఆయన కొలీగ్స్ ఐపిఎల్ విజయోత్సవాల సన్నాహాలలో 'రాయల్ చాలెంజర్స్ బెంగళూరు'కు సేవకులుగా వ్యవహరించారని, ఫలితంగా తొక్కిసలాటకు దారితీసి 11మంది ప్రాణాలు కోల్పోగా, 33మంది ఇతరులు గాయపడ్డారని హైకోర్టుకు నివేదించింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది పిఎస్.రాజగోపాల్ హాజరై వాదనలు వినిపించారు. చివరి ఐపిఎల్ మ్యాచ్ జరగడానికి ముందే ఆర్‌సిబి తమ విజయోత్సవాల గురించి పోలస్ అధికారులకు ఒక ప్రతిపాదనను సమర్పించిందని హైకోర్టుకు తెలిపారు. ఇంత పెద్ద సమావేశానికి అనుమతి కోరే బదులు అధికారులు త మ ఉన్నతాధికారులను సంప్రదించకుండా లేదా అసరమైన అనుమతులను నిర్ధారించకుండానే భద్రతా ఏర్పాట్లు చేయడం ప్రారంభించారని హైకోర్టుకు నివేదించారు.

## ఫాంహౌస్‌కు వెళ్లాలా? (మొదటి పేజీ తరువాయి)

చేయాల్సిన నష్టమంత మాజీ సిఎం కెసిఆర్ చేశారు. 2004 నుంచి 2014 వరకు 700 టీఎంసీలు రాయలసీమకు పోతే... 1200 టిఎంసిలు కెసిఆర్ హయాంలో రాయలసీమకు తరలించారన్నారు. అర్ధరాత్రి సమయంలో మూడుసార్లు కెటిఆర్ లోకేష్‌తో ఎందుకు కలిశారని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందన్నారు. అధికారం, డబ్బు వైరుధ్యాన్ని తెచ్చిపెడుతుందని, తనకు ఎవరితో శత్రుత్వం లేదని, వైరుధ్యమూ లేదని, కెసిఆర్ తనకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

### ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేశాక కిషన్‌రెడ్డి మాట్లాడాలి

బిజెపి పాలిత రాష్ట్రాలలోనూ ముస్లిలలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడాలని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై తమకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో అప్పటి సిఎం కెసిఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి' అని రేవంత్‌రెడ్డి వివరించారు.

### కెటిఆర్ నాయకత్వాన్ని కవితనే ఒప్పుకోవడంలేదు

'ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కెసిఆర్‌ను కెటిఆర్ అడుగుతున్నారు. దానికి కెసిఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కెటిఆర్ నాయకత్వాన్ని కవితనే ఒప్పుకోవడంలేదు. కవితకు ఆమె ఇంట్లోనే విలువలేదు. ముందు కెటిఆర్ కుటుంబం ఒక తాటి మీదకు రావాలి. కెటిఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో స్లీపింగ్ ప్రెసిడెంటో నాకేం తెలుసు' అని సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సూసైడల్ టెండెన్స్‌తో కొంతమంది బాధపడుతున్నారన్నారు. బాత్రూమ్‌లు కడిగే వారితో చర్చకు తాను వెళ్లలేనని కెటిఆర్‌ను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైకోర్టు పర్యవేక్షణలో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ జరుగుతోంది. ఈ కేసును సిబిఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారని, ప్రభాకర్‌రావును రప్పించడంలో కేంద్రం ఏడాదిన్నర ఆలస్యం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏమి తప్పులున్నాయో ఎత్తి చూపాలని, రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడి తీసుకుందని, ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలన్నారు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నది తాను కాద ని, ఛాలెంజ్ చేయడం, కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడం కెటిఆర్‌కు అలవాటేనన్నారు. డ్రగ్ టెస్ట్‌కు రమ్మంటే పారిపోయింది ఎవరు అని ప్రశ్నించారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## పారదర్శకంగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ : ఎస్‌టియుటిఎస్ చీఫ్ పర్వత్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్:రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కొనసాగుతున్న ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఎస్‌టియు టియస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పర్వత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. సదానందం గౌడ్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్‌కు వారు గురువారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు పక్రియను సరైన విధంగా, పారదర్శకంగా, ఎటువంటి ఒత్తిళ్లకూ తలొగ్గకుండా నిర్వహించాలని కోరారు. కొన్ని జిల్లాల్లో, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా సీనియర్ ఉపాధ్యాయుల ఆప్షన్ తీసుకోకుండా, సర్దుబాటు ప్రక్రియ జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు సంబంధించి యూడైస్ కటాఫ్ తేదీని జూలై 15, 2025 గా నిర్ణయించాలని, దీని ప్రకారమే సర్దుబాటు ప్రక్రియను చేపట్టాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఆయిల్ పామ్‌తోనే లాభాలు

### మంత్రి పొన్నం ప్రభాకర్




ప్రజాపక్షం/కొహెడ: ఆయిల్ ఫామ్‌తో రైతులకు అధిక లాభాలు అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో రైతు రామారావు వ్యవసాయ క్షేత్రంలో మెగా ఆయిల్ ఫాం ప్లాంటేషన్ కార్యక్రమాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఆయిల్ ఫాం కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు అధిక లాభాలు ఉంటాయని, కోతుల బెడద, అకాల వర్షాల ఇబ్బందులు ఉండవు అన్నారు. రైతుకు పది ఎకరాలు ఉంటే ఐదు ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని, రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా మంచి ధరతో ఆయిల్ ఫామ్ కొనుగోలు చేస్తామన్నారు. మన దేశంలో ఆయిల్ ఫాం సాగు తక్కువగా ఉండడం వల్ల లక్షల కోట్ల విలువైనవి దిగుమతి చేసుకుంటున్నామన్నారు.హుస్నాబాద్ నియోజక వర్గంలో ఒక్క గుంట భూమి కూడా వృధాగా ఉండకూడదు అన్నారు. హార్టికల్చర్ అధికారుల సహకారంతో ఆయిల్ ఫామ్ సాగు మంచి దిగుబడి వచ్చేలా చూసుకోవాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా ఇక్కడి ప్రాంతాలను నీరు అందిస్తామని,ఆయిల్ ఫాం సాగులో రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేలా హుస్నాబాద్‌ను తీసుకోవాలన్నారు.

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ...** ఆగస్టు 15 తేదీలోపు నర్మేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తుందని, రైతులు ఆయిల్ ఫాం సాగువైపు మొగ్గు చూపాలన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో 12 లక్షల ఎకరాల ఆయిల్ ఫాం సాగు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫాం సాగు చేస్తు న్న వారికి మీ తోటకి ఫ్యాక్టరీకి ఎంత దూరం ఉందో కిలోమీటర్ ప్రాతి పదికన కిరాయి కూడా ప్రభుత్వమే ఇస్తుంది అన్నారు. సన్న వడ్లకి 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. వరి పంటకు రాళ్ళ వర్షం పడగానే పంట మొత్తం దెబ్బ తింటుందని, ఆయిల్ ఫామ్ సాగుతో అలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఒక ఎకరం వరి పొలానికి ఇచ్చే నీటితో 5 ఎకరాల ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయవచ్చని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటలతో తెలంగాణ పచ్చబడాలని అన్నారు. ఖమ్మం తరువాత అత్యధిక ఆయిల్ ఫాం సాగు సిద్దిపేట జిల్లాలోనే జరగాలన్నారు. బయట దేశాల నుంచి వచ్చే ఆయిల్ మీద సుంకం తగ్గించడం వల్ల రాష్ట్ర రైతాంగానికి రూ.2వేల ఆదాయం తగ్గిందని, ఈ విషయంపై దక్షిణ భారత మంత్రులను తీసుకొని ప్రధాని మోదీ దగ్గరకు వెళ్తున్నట్లు తెలిపారు. క్వింటాలుకు రూ.25వేలు ఇవ్వాలని దేశానికి సరిపడా ఫామ్ ఆయిల్ ఇస్తామని ప్రధానికి చెబుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వ్యవసాయశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీపై
# కేంద్ర,రాష్ట్రాల పరస్పర సహకారం అవసరం

### ‘ఉర్జా మంథన్-2025’ సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు



ప్రజాపక్షం/హైదరాబాద్: క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్రరాష్ట్రాల పరస్పర సహకారం అవసరం ఎతైనా ఉందని తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన న్యూఢిల్లీలో గురువారం జరిగిన ‘ఉర్జా మంథన్ 2025’ సమావేశంలో శ్రీధర్‌బాబు తెలంగాణ రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ2025 కిందతీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు.

సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సిబిజి), సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) నెట్‌వర్క్‌లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సిజిడి నెట్‌వర్క్‌లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సిఎన్‌జి స్టేషన్ల సంఖ్యను పెంచాలని, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను కూడా పెంచి తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సిఎన్‌జి, ఎల్ఎన్‌జి టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహనిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు.

**తెలంగాణ వ్యవసాయ వ్యర్థాల సామర్థ్యాన్ని పెంచుకోవడం**

తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సిబిజి) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సిజిబి వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సిజిబి యూనిట్లను ఏర్పాటు చేయాలని కోరారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద.. క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్‌ఎంఇలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు. తూర్పుపశ్చిమ గ్యాస్ పైప్‌లైన్ వెంబడి తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం నేతృత్వంలోని మరిన్ని పెట్టుబడులను ప్రతిపాదించారు.

ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

(కేంద్ర చట్టము 30/2013 యొక్క సెక్షన్ 19 (1) మరియు తెలంగాణ రాష్ట్ర రూల్ 25 (1) అనుసరించి కలెక్టర్ /అధనపు కలెక్టర్ /రాజస్వ మండలాధి కారి కోదాడ (భూసేకరణ)

**ఫారం- 7 (రూఢీ ప్రకటన)**

జిల్లా కలెక్టర్ సూర్యాపేట ఫైల్ నం. జి/371/2025 తేది: 10.07.2025
రెవెన్యూ డివిజనల్ అధికారి ఫైల్ నం. ఇ/212/2025 తేది: 08.07.2025
కోదాడ
గెజిట్ నెంబర్: 34/2025 తేది: 10.07.2025

తెలంగాణ ప్రభుత్వం, సూర్యాపేటజిల్లా కలెక్టర్, సూర్యాపేట గారు ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ&సి.ఏడి ఇరిగేషన్ డివిజన్ నెం.4, కోదాడ గారు అనంతగిరి మండలం తిరుఅన్నారం గ్రామములో ఇచ్చిన రిక్విజేషన్లేటర్ నెం. ఇఇ/ఐడి4/కోదాడ/ఏఇఇ(టి)/2024-25/77యం తేదీ: 27.03.2025 ప్రకారం ఈ దిగువ షెడ్యూల్ లో నిర్దిష్ట పరచిన సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం, తిరుఅన్నారం గ్రామ శివారు లోని సర్వే నెంబర్ 49, 50, 51, 52, 53, 54, 55 & 85 లలో విస్తీర్ణం **య. 4.34 గుంటలు** భూములు ప్రజా ప్రయోజన నిమిత్తము అనగా అనంతగిరి మండలము తిరుఅన్నారం గ్రామము నందు పాలేరు వాగునుండి ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయుటలో భాగముగా అవసరమైనదని భావించినందున, భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 19(1)అనుసరించి భూసేకరణ నిమిత్తము రూఢీ ప్రకటన జారీ చేయనైనది.

ఇట్టి భూసేకరణ భూములకు భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (తెలంగాణా సవరణ) చట్టం 2016 (చట్టం 21 ఆఫ్ (2017)ననుసరించి సదరు భూసేకరణ చట్టం 30/2013 చాప్టర్ (2)లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 3-ప్రకారం సెక్షన్ 10-Aఆహారభద్రత పరిరక్షణ మినహాయింపు ఇవ్వనైనది.

కావున సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం, తిరు అన్నారం గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 49, 50, 51, 52,53, 54,55 & 85 లలో విస్తీర్ణం **య. 4.34 గుంటలు** భూమి ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు అవసరమైనదని ఈ క్రింద చూపిన విధముగా భూ సేకరణ నిమిత్తం రూఢీ ప్రకటన జారీ చేయనైనది.

గ్రామం: తిరుఅన్నారం మండలం : అనంతగిరి జిల్లా: సూర్యాపేట

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | భూయాజమాన్య రకము | భూమి రకము | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం | పట్టాదారు పేరు / ఆసక్తిగల వ్యక్తుల పేరు / చిరునామా | అనుభవదారు | సరిహద్దులు తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | చెట్లు / నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | | | | 9 |
| 1 | 49 | పట్టా | ఖుష్కీ | 0.08 | - | రోడ్డు (0-00.50)<br>పుట్టం రాజు, తండ్రి: కాటంరాజు (0-04)<br>పోసిషు వెంకట రామయ్య(0-00.50)<br>అల్లిక అమ్మిశ్లేషి, తండ్రి: బాలయ్య (0-03) | 50 | 463 అనంతగిరి | 49/1 | 49/3 | |
| 2 | 50 | పట్టా | ఖుష్కీ | 0.09 | -<br>-<br>రోడ్డు | రామకృష్ణ (అడ్వకేట్) (0-01)<br>నీలం వీరయ్య తండ్రి: నరసయ్య(0-07)<br>రోడ్డు(0-01) | 52/2 | 51 | 50/1 | 50/3 | |
| 3 | 50 | పట్టా | ఖుష్కీ | 0.08 | - | నీలం వీరయ్య తండ్రి: నరసయ్య (0-07)<br>సింగిరెడ్డి బ్రహ్మారెడ్డి తండ్రి: వెంకట్‌రెడ్డి (0-01) | 51 | 49 | 50/1 | 50/4 | |
| 4 | 51 | పట్టా | ఖుష్కీ | 0.05 | - | సింగిరెడ్డి ఐండి రెడ్డి తండ్రి: అప్పిరెడ్డి (0-05) | 50/2 | 50 | 50 | 51 | |
| 5 | 52 | పట్టా | ఖుష్కీ | 0.16 | కొత్త నాగి రెడ్డి, తండ్రి: అప్పిరెడ్డి<br>తిగుళ్ళ రామరావు తండ్రి:వెంకటేశ్వర్లు | కొత్త నాగి రెడ్డి తండ్రి: అప్పిరెడ్డి (0-03)<br>తిరుగుళ్ళ రామరావు తండ్రి: వెంకటేశ్వర్లు (0-13) | 53/3 | 50/2 | 52/3 | 52 | 3 మామిడి, 20 [illegible] |
| 6 | 53 | పట్టా | ఖుష్కీ | 0-12.50 | -<br>కొత్త వెంకట్ రెడ్డి తండ్రి: పట్టాబి రామిరెడ్డి<br>పంది బాబు తండ్రి: బిక్షం | పగడలా సత్తి రెడ్డి తం. నర్సీరెడ్డి (0.0425)<br>కొత్త వెంకట్ రెడ్డి తండ్రి: ప్రదీప్ రెడ్డి (0-04)<br>పంది బాబు తండ్రి: బిక్షం (0-04.25) | 54 | 52/2 | 53 | 53/1 | |
| 7 | 54 | పట్టా | ఖుష్కీ | 0-19.50 | -<br>రామినేని పద్మవతి భర్త: నాగిరెడ్డి<br>కొత్త రవిందర్ రెడ్డి తండ్రి: అప్పి రెడ్డి | నాగయ్య(0-05)<br>రామినేని పద్మవతి భర్త నాగిరెడ్డి (0-01)<br>కొత్త రవిందర్ రెడ్డి తండ్రి: అప్పిరెడ్డి (0-13)<br>పగడాల సత్తిరెడ్డి తండ్రి: నర్సీరెడ్డి (0-00.50) | 55/2 | 53/3 | 54/1 | 54/2 | |
| 8 | 55 | పట్టా | ఖుష్కీ | 2.08 | -<br>-<br>కొత్త కోటి రెడ్డి తండ్రి: వెంకటప్పరెడ్డి<br>కొత్త కళింగ రెడ్డి తండ్రి: జాన్ రెడ్డి<br>కొత్త శ్రీనివాస రెడ్డి తండ్రి: జాన్‌రెడ్డి | మట్టా నాగి రెడ్డి తండ్రి: సూర రెడ్డి (0-10)<br>మట్టా నాగిరెడ్డి తండ్రి: సూర రెడ్డి (0-02)<br>కొత్త శ్రీనివాస రెడ్డి తండ్రి: జాన్ రెడ్డి (0-23)<br>కొత్త వెంకటప్ప రెడ్డి, తండ్రి: శ్రీనివాస్ రెడ్డి (1-05)<br>కొత్త కళింగ రెడ్డి తండ్రి: జాన్ రెడ్డి (0-07)<br>కొత్త శ్రీనివాస్ రెడ్డి తండ్రి: జాన్ రెడ్డి (0-01) | 55 | 54 | 55/1 | 55/3 | |
| 9 | 85 | పట్టా | ఖుష్కీ | 0.28 | -<br>కొత్త కళింగ రెడ్డి తండ్రి: జాన్ రెడ్డి<br>కొత్త కళింగ రెడ్డి తండ్రి: జాన్ రెడ్డి<br>కొత్త శ్రీనివాస్ రెడ్డి తండ్రి: జాన్‌రెడ్డి<br>కొత్త శ్రీనివాస్ రెడ్డి తండ్రి: జాన్‌రెడ్డి<br>మట్టా రేణుకా భర్త నాగి రెడ్డి | రోడ్డు (0-00.50)<br>కొత్త కళింగ రెడ్డి తండ్రి: జాన్ రెడ్డి (0-03)<br>కొత్త కళింగ రెడ్డి తండ్రి: జాన్ రెడ్డి (0-10)<br>కొత్త శ్రీనివాస్ రెడ్డి తండ్రి: జాన్ రెడ్డి (0-05)<br>కొత్త శ్రీనివాస్ రెడ్డి తండ్రి: జాన్ రెడ్డి(0-00.50)<br>మట్టా రేణుకా భర్త నాగి రెడ్డి (0-09) | వాగు | 55/2 | 85/3 | 85/1 | |
| మొత్తం : 4.34 | | | | | | | | | | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూ సేకరణ పై వచ్చిన అభ్యంతరాలు పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించుట లేదు.

భూ సేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూ సేకరణ చేయు భూములు యొక్క నమూనా భూ సేకరణ అధికారి మరియు రాజస్వమండలాధికారి కోదాడ మరియు కలెక్టర్ కార్యాలయం, సూర్యాపేట నందు కార్యాలయపు పనివేళల నందు చూసుకొనవచ్చును.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి కోదాడ
సం/- అదనపు కలెక్టర్ సూర్యాపేట
సం/- జిల్లా కలెక్టర్, సూర్యాపేట

DIPR RO NO.388/LA/PP/Advt/Pub/2025-26

# రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి : రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నా రు. గురువారం సింగూరు ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా అందోల్ నియోజకవర్గంలోని పుల్కల్, చౌటకూర్, అందోల్ మండలాలలో ఖరీఫ్ పంటల సాగు కోసం 100 క్యూసెక్కుల్ల నీటిని గురువారం మంత్రి దామోదర్ రాజనర్సింహ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు లేకున్నప్పటికి సింగూరు ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా నియోజకవర్గంలోని ఆయకట్టు కు సాగు నీరు. అందించడం కోసం ప్రభుత్వం మొదటి విడతలో 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ నీటితో ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలు నింపడంతో పాటు పంటలు సాగు రైతులకు కొరకు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. సింగూరు నుండి ఆయకట్టుకు నీరు విడుదల కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**పుల్కల్‌లోని విద్యాసంస్థలను తనిఖీ చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ:** మండల కేంద్రమైన పుల్కల్‌లోని కెజిబివిపీ పాఠశాల, జూనియర్ కళాశాల మోడల్ పాఠశాలలను మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం ఆకస్మిక తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థల నుండి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చనున్నట్లు తెలిపారు. ఆయా విద్యాసంస్థలోని సమస్యలను త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యాసంస్థలో శానిటేషన్‌పై దృష్టి పెట్టడంతో పాటు సి.ఎస్. ఆర్ నిధులతో ఆయా విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాల, కళాశాలల్లో మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ పాండు ఈఈ ఇరిగేషన్ భీమ్ సింగూరు డామ్ డిఈ నాగరాజు ఏఈ మహిపాల్ రెడ్డి, శంకుతల సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# 175 మంది హెచ్‌ఇఒ ల నియామకం హర్షణీయం

### సిఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం ధన్యవాదాలు

ప్రజాపక్షం/హైదరాబాద్: ఉద్యాన శాఖలో పనిచేస్తున్న 175 మంది ఉద్యాన విస్తరణ అధికారులను (హెచ్‌ఇఓ)గత ప్రభుత్వం అకారణంగా తొలగించగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ ప్రాముఖ్యత దృష్ట్యా ఉద్యాన శాఖలో తిరిగి వారిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో అవకాశం కల్పించడం పట్ల తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన శాఖ డైరెక్ట ర్ యాస్మిన్ భాషలకు తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఉద్యాన విస్తరణ అధికాలను తిరిగి నియమించడం వలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగు విస్తీర్ణం పెంచడానికి అదేవిధంగా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా శాఖ పనితీరు మెరుగుపర్చాడానికి ఎంతో దోహదపడుతుదని తెలిపారు.

రైతులకు క్షేత్ర స్థాయిలో సాంకేతిక సలహాలు అందించడానికి, రైతులు ఆర్థికంగా పురోగతి పొందడనికి, వీరి సేవలు ఉపయోగ పడతాయి. రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా శాఖ నూతనోత్సాహంతో ముందుకెళ్లే అవకాశం కలుగుతుందని తెలంగాణ ఉద్యాన అధికారుల సంఘం పేర్కొంది.

# సిపిఐ పోరాటాలతోనే దేశంలో కార్మిక చట్టాలు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి: పేద ల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యు లు కూనమనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డిలు అన్నారు. గురువారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ భవన్ లో సిపిఐ 4వ జిల్లా మహాసభలు జరిగాయి. ఈ మహాసభలకు ముందు పతాకావిష్కరణ సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ చేయగా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అమరు ల స్తూపానికి నివాళులు అర్పించారు. ఈ మహాసభలకు అధ్యక్ష వర్గం గా ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిలో మార్కపురి సూర్య, రేణిగుంట్ల ప్రీతం వ్యవహరించారు. ఈ మహాసభలలో సంతాప తీర్మానం తో పాటు సిపిఐ జిల్లా రాజకీయ రిపోర్టును జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి లు మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాలు కలిగిన పార్టీ అని, పార్టీని కార్యకర్తలు రక్షిస్తే పార్టీ ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుందని, సిపిఐలో ఉన్న అనుబంధ సంఘాలు, సిపిఐ కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో కార్మిక చట్టాలు సిపిఐ పోరాటాల ద్వారానే ఏర్పడ్డాయని, ఆ చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని పేర్కొన్నారు.సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు తెలంగాణలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసిందని, ఈ ఉద్యమంలో అనేకమంది సిపిఐ నాయకులు అమరులయ్యారని, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తెలంగాణలోని భూములను సిపిఐ పార్టీ ద్వారానే పంచిపెట్టడం జరిగిందని తెలిపారు.ఎర్రజెండా కింద ఉన్న అన్ని పార్టీలు ఏకమై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ పెద్దపల్లి జిల్లాలో బలోపేతం చేయాలని, దానికి పెద్దపెల్లి జిల్లాలోని సిపిఐ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.


సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్ మాట్లాడుతూ పోరాటాల ద్వారానే తమ హక్కులను సాధించుకోవచ్చు అని, పెద్దపెల్లి జిల్లాలో సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త తమవంతుగా పరిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శిగా మరోసారి తాండ్ర సదానందం



పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శిగా మూడవ సారి తాండ్ర సదానందం ఎన్నిక కాగా సహాయ కార్యదర్శిగా గోశిక మోహన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ అధినాయకత్వం, జిల్లా కార్యవర్గ సభ్యులు మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను స్వీకరించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన తాండ్ర సదానందం శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా మళ్లీ మంద పవన్



సిపిఐ సిద్దిపేట జిల్లా 4వ మహాసభలు బుధవారం హుస్నాబాద్ పట్టణంలో జరిగాయి. గురువారం సిపి ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసభ వివరాలను వెల్లడించారు. అనంతరం సిపిఐ సిద్దిపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా మంద పవన్, సహాయకార్యదర్శిగా గడిపె మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా జాగీరు సత్యనారాయణ, బట్టు దయానందరెడ్డి, పోతుగంటి వెంకటరెడ్డి, కనకుట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, అంద అశోక్, జేరిపోతుల జనార్ధన్, కొమ్ము భాస్కర్, పిల్లి రజనితోపాటు 29 మంది కౌన్సిల్ సభ్యులు, 5గురు ప్రత్యేక ఆహ్వానితులతో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

# నిజాయితీగా అసెంబ్లీలో చర్చకు సిద్ధం

### బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు



ప్రజాపక్షం/హైదరాబాద్: శాసనసభలో తమకు మైక్ కట్ చేయకుండా, నిజాయితీగా అన్ని అంశాలపై చర్చకు బిఆర్ఎస్ సిద్ధమేనని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. చంద్రబాబు కుమారుడు, ఎపి మంత్రి లోకేష్‌తో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అర్ధరాత్రి కలిశారని సిఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని, అర్ధరాత్రి కలిసే అలవాటు కెటిఆర్‌కు లేదన్నారు. కెటిఆర్‌పైన సిఎం చేసిన ఆరోపణలకు సంబంధించిన ఏమైన రుజువులు ఉంటే చూపించాలని, లేదంటే కెటిఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు సిఎంను డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం జర్నలిస్టులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. ఎవరో దుబాయ్‌లో చనిపోతే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కెటిఆర్‌కు ఏం సంబంధం అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ బిల్డింగ్‌లోనే పాలన చేస్తున్నారని, ఆయన సచివాలయానికి ఎందుకు పోవడం లేదని ప్రశ్నించారు.

## ఆర్డినెన్స్‌ను బిఆర్ఎస్ నాయకులు వ్యతిరేకిస్తున్నారు: కవిత



ప్రజాపక్షం/హైదరాబాద్: పంచాయతీ రాజ్ చట్టం 2018ను సవరిస్తూ ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసిందని, అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పి స్తూ రెండు బిల్లులను ఆమోదించిందని, ఈ రెండు వేర్వేరు అంశాలను ప్రస్తావించకుండా ఆర్డినెన్స్‌ను బిఆర్ఎస్ నాయకులు వ్యతిరేకిస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కవిత అన్నారు. పంచాయతీ రాజ్ చట్ట సవరణపై రాష్ట్ర మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని తాను సమర్థిస్తున్నానని, మరో నాలుగు రోజుల తర్వాత బిఆర్ఎస్ నాయకులు కూడా తన దారిలోకి రావాల్సిందేనని అన్నారు. ఆర్డినెన్స్ విషయంలో తా ను న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతనే మద్దతు ప్రకటించానని తెలిపారు. ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై కవిత స్పందిస్తూ బిఆర్ఎస్ నాయకులు స్పందించకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు.

**ఆ నాలుగూ కొత్తవి కావు:** ఢిల్లీలో జరిగిన సమావేశంలో నాలుగు విజయాలను సాధించానని సిఎం రేవంత్ చెప్పుకుంటున్న వాటిలో ఏ ఒక్క అంశం కూడా కొత్తది కాదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కవిత అన్నారు. టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయని, కెఆర్‌ఎంబి ఎపిలో ఉండాలన్నది విభజన చట్టంలోనే ఉన్నదన్నారు.

**శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం,**
**వెలిమినేడు గ్రామం, చిట్యాల మండలము, నల్లగొండ జిల్లా**

లేఖ.నెం.యస్.యస్.టి/2025 టెండరు-కం-బహిరంగ వేలముల ప్రకటన తేది: 17-07-2025.

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! సదరు దేవస్థానమునకు సంబంధించిన బహిరంగ వేలము ది:22.07.2025 మంగళవారము రోజున ఉ.11 గం.లకు దేవాలయ ప్రాంగణం నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో నిర్వహించబడును.

| క్ర.సం. | వేలము వివరము | డిపాజిట్ డి.డి/నగదు | కాలపరిమితి |
|---|---|---|---|
| 1 | కొబ్బరికాయలు, పూజాసామాగ్రి, లడ్డూ, పులిహోర ప్రసాదములు & కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కు | 2,00,000/- | 23.07.2025 నుండి 22.07.2026 వరకు (1 సం.) |

కావున పైన తెలిపిన టెండర్ - కం - బహిరంగ వేలం నిర్వహించుటకు ఒక గంట ముందు ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనగలరని కోరనైనది. ఇతర వివరములకు మొబైల్ నెంబర్ 9703662667ను సంప్రదించగలరు.
ఇట్లు,
సిరికొండ నవీన్, కార్యనిర్వహణాధికారి
DIPR R.O.No: 5116-PP/CL/ADVT/1/2025-26 Date: 17-07-2025

**కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్.**

Nit No: Tender Notice No. 01/CE/QQSU/DA/2025-26, 16.07/2025, **పని పేరు:** నయాపుల్ నుండి చార్మినార్ వరకు ఆర్కిటెక్చర్ లైటింగ్‌తో కూడిన ఇల్యూమినేషన్ ప్రాజెక్ట్. లాడ్ బజార్, నాలుగు తోరణాలు మరియు ఐకానిక్ ప్లేసెస్ చుట్టూ హైదరాబాద్ స్వచ్ఛ ఐకానిక్ ప్లేసెస్ ప్రాజెక్ట్ కింద. NTPC యొక్క CSR కింద స్వచ్ఛ భారత్ మిషన్ కింద భారత ప్రభుత్వం. **మొత్తం:** రూ. 6.95 కోట్లు; **బిడ్ల ప్రారంభ తేదీ/చివరి తేదీ మరియు బిడ్ల రసీదుల సమయం: 1.** బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభసమయం: 28.07.2025 @ మధ్యాహ్నం 3 వరకు, **2.** ధర బిడ్ ప్రశ్నలు: 01.08.2025 @ మధ్యాహ్నం 4 వరకు (QQSUDA1234@ gmail.com), **3.** డౌన్‌లోడ్ ముగింపు తేదీ 18.08.2025 @ మధ్యాహ్నం 3.30 వరకు, **4.** బిడ్ల రసీదుకు చివరి తేదీ మరియు సమయం 18.08.2025 @ మధ్యాహ్నం 4 వరకు, **5.** టెక్నికల్ బిడ్ ఓపెనింగ్: 25.08.2025 @ మధ్యాహ్నం 4.30 వరకు, **6.** ధర బిడ్ ఓపెనింగ్ 05.09.2025 @ మధ్యాహ్నం 4 వరకు; **పేరు మరియు చిరునామా ఆఫీసర్ సెల్ నం.** శ్రీ. జి. గురువీర చీఫ్ ఇంజనీర్, QQSUDA. దారుల్షిఫా, హైదరాబాద్. 9989488572 (మరిన్ని వివరాల కోసం, దయచేసి మొబైల్ నంబర్ 9100910862 ను సంప్రదించండి). మరిన్ని వివరాలను eprocurement@https://eprocurement.telangana.gov.in మరియు https://www.ghmc.gov.in మరియు GHMC లలో చూడవచ్చు.
Sd/- చీఫ్ ఇంజనీర్, QQSUDA, హైదరాబాద్
DIPR R.O.No: 5127-PP/CL/ADVT/1/2025-26 Date: 17-07-2025

ప్రజాపక్షం
శుక్రవారం, 18 జులై

# చిత్తశుద్ధే జలచర్చలకు దిక్సూచి!

ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన జలవివాదాలపై బుధవారం కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ సమక్షంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇరిగేషన్ మంత్రుల భేటీ విభేదాల పరిష్కారంలో ఒక ముందడుగుగా భావించవచ్చు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల మధ్య గంటన్నర పాటు సాగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఉభయకుశలోపరిగానే ఉన్నాయి. కృష్ణా, గోదావరి జలాల వినియోగ, వివాదాలపై ఇరు రాష్ట్రాల నిపుణుల కమిటీని వేసి నెల రోజుల్లో నివేదిక అందించాలనేది కీలక నిర్ణయం. కమిటీ ఇచ్చే భవిష్యత్ చర్చలకు, తదుపరి అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి రోడ్ మ్యాప్‌గా నిలవనుంది. ఉభయ రాష్ట్రాలు ఉపయోగించుకుంటున్న నీటి కచ్చిత గణనకు ప్రాజెక్టుల డిశ్చార్జి పాయింట్ల వద్ద టెలిమెట్రీ పరికరాలు బిగించాలనే నిర్ణయం గత అపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనే తీసుకున్నప్పటికీ, అమలు పూర్తి స్థాయిలో నోచుకోలేదు. సిఎంల సమావేశంలో వాటిని బిగించేందుకు, శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులపై ఏకాభిప్రాయం కుదిరింది. పునర్విభజన చట్టంలో నిర్దేశించినట్లు కృష్ణా నదీ యాజమాన్య బోర్డును ఏపిలోని అమరావతికి తరలించేందుకు, గోదావరి నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని హైదరాబాద్‌లోనే నిర్వహించేందుకు అంగీకారించారు. ఈ సమావేశం ఏర్పాటుకు ప్రేరేపించిన అంశాలలో ఒకటైన పోలవరం – బనకచర్ల లింకేజీ ప్రాజెక్టుపై చర్చించేందుకు తెలంగాణ ససేమీరా అన్నప్పటికీ, సిఎంల సమావేశంలో ఏపి చూచాయిగా ప్రస్తావన తీసుకువచ్చినట్లు తెలిసింది. దీనిపై కేంద్రం అనుమతి లభించనందువల్ల చర్చించాల్సిన అవసరం లేదని తెలంగాణ తన వైఖరిని బలంగానే వినిపించింది. అసలు పోలవరం – బనకచర్ల లింకేజీ ప్రాజెక్టుపై తెలంగాణలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో అధికార టిడిపి మినహా దాదాపు అన్ని పక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం జరుగుతున్న రోజే ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మొదటిసారిగా తన వైఖరిని వ్యక్తం చేస్తూ ''మిగులు జలాలు లేకుండా బనకచర్ల నిర్మాణం సరికాదని'' కీలక వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు రోజు కేంద్ర జలశక్తి మంత్రితత్వ శాఖ మాజీ సలహాదారుడు, నదుల అనుసంధానం టాస్క్‌ఫోర్ మాజీ చైర్మన్ వెదిరె శ్రీరామ్ సైతం గోదావరి నదిలో వరద జాలాలే లేవని, బనకచర్ల వృథా అని కుండబద్ధలు కొట్టారు. అవసరమైతే పోలవరం ప్రాజెక్టు నుంచి తెలంగాణ ప్రయోజనాలకు నీళ్లు మళ్ళించగలిగితే ఇవ్వడానికి అభ్యంతరం లేదనే కొత్త ప్రతిపాదనను సమావేశంలో ఎపి సిఎం చంద్రబాబు చేసినట్లు సమాచారం. నీటిపారుదల అంశాలలో వికటించిన గత ప్రభుత్వ ఇష్టారాజ్యంగా నిర్ణయాలను సరి చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సరైన మార్గంలోనే సాగుతోంది. అందుకు పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల పథకానికి అనుమతులు, ప్రాణహిత–చేవెళ్ళ సృజల స్రవంతికి ఎఐబిపి కింద నిధులు, శ్రీశైలం నుంచి ఇతర బేసిన్లకు నీటి తరలింపునకు అడ్డుకట్ట, రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేత వంటి 13 అంశాలు కేంద్ర జలశక్తి మంత్రి ముందుంచడమే ఇందుకు నిదర్శనం. రెండు రాష్ట్రాల జలవివాదాల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం కింద ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సమావేశాలు మొదటిసారిగా 2016లో నాటి తెలంగాణ సిఎం చంద్రశేఖర్‌రావు, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, రెండవసారి 2020లో నాటి తెలంగాణ సిఎం కెసిఆర్, ఎపి సిఎంగా జగన్ మోహన్‌రెడ్డి ఉండగా జరిగాయి. ఇప్పుడు మూడవ అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి తాజాగా ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం పూర్వగామి కానుంది. ఏదేమైనప్పటికీ ఉభయ రాష్ట్రాల మధ్య జలవాటాలు, వివాదాలు, అనుమతులకు సంబంధించి కాలయాపనకు దారి తీసే న్యాయపోరాటాలకు దిగే ముందు ఉత్తమ అవకాశంగా చర్చలకు దిగడమే సత్ఫరిణామం. భవిష్యత్తులో ఏర్పాటయ్యే సమావేశాలు నిష్పాక్షికంగా సాగి, సహేతుక, ఆమోదయోగ్య నిర్ణయాలు తీసుకునేందుకు నిజాయితీగా వ్యవహరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉంది. రెండు రాష్ట్రాలూ పంతాలు, పట్టింపులకు పోకుండా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ముఖ్యమంత్రులయ్యాక తొలిసారి గత ఏడాది జూలైలో రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు హైదరాబాద్‌లో సమావేశమై, ఇరు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి రెండు వైపుల సీనియర్ అధికారులతో, మంత్రులతో ప్రత్యేక కమిటీ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ అంశంలో పెద్దగా పురోగతి లేదు. తాజాగా, నీటి అంశాలపై సూచనలకు నిపుణుల కమిటీ వేయాలనే నిర్ణయం జరిగింది. అది సరైన రీతిలో ముందుకు సాగితేనే ప్రయోజనం. లేదంటే, ముఖ్యమంత్రులు మారినప్పుడల్లా 'చర్చల ద్వారానే జలవివాదాలకు పరిష్కారమ'నే ప్రకటనలు ప్రహసనంగా మారిపోతాయి. జల సమస్యలు రెండు రాష్ట్రాలకూ చాలా సున్నితమైన, భావోద్వేగాలతో కూడిన విషయం అయినందున సాంకేతిక నిపుణుల సలహాలు సంప్రదింపులతో రాజకీయ స్థాల ఏకాభిప్రాయసాధన కృషికీ ప్రాధాన్యత ఉంటుంది. ఇవి కేవలం అధికారంలో ఉన్న పార్టీ సమస్యలు కావు. యావన్మంది ప్రజల భవిష్యత్‌కు సంబంధించిన సమస్యలు. ముఖ్యమంత్రులు విశాల దృష్టితో వ్యవహరించాలి.

# బిసి రిజర్వేషన్లే 2028 ఎన్నికల ఎజెండా!



ఎస్‌కె. జకీర్
సీనియర్ జర్నలిస్ట్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బౌలింగ్ చేస్తే బంతి సూటిగా తగిలి స్టంప్స్ కూలిపోతున్నాయి. ఇక బ్యాటింగ్ చేస్తే సిక్సర్ పక్కా. పాలనా సమయం 18 నెలలే కావచ్చు. తెలంగాణ రాజకీయాల్లో ఆయన రిజయాలు విక్టరీలకు మలిపోతోంది. రేవంత్ రెడ్డి ఏ రోజుకా రోజు ఎజెండా ఫిక్స్ చేస్తున్నారు. 2028 అసెంబ్లీ, 2029 లోక్ సభ ఎన్నికల ఎజెండాను కూడా ఇప్పుడే ఖరారు చేయడంతో బిఆర్‌ఎస్, బిజెపి మైండ్ బ్లాంక్ అవుతోంది. వచ్చే ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల ప్రధాన ఎజెండా అని సిఎం తేల్చిపారేశారు. ప్రభుత్వ ఆర్డినెన్సు రాష్ట్ర గవర్నర్‌కు చేరింది. ఆయన ఆమోద ముద్రపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఆర్డినెన్సుకు ఆమోదం లభించగానే నోటిఫికేషన్ జారీ అవుతుంది. 'బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకించే వారిని సాంఘిక బహిష్కరణ చెయ్యాలి. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్ధండులైన న్యాయవాదులను రప్పిస్తా. నాకు తోడుగా ఉండండి. రక్షణ కవచంలా ఉండి రిజర్వేషన్లను కాపాడుకోవాలి. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది నేను. యాభై శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని గత కెసిఆర్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం చేసింది. ఈ చట్టం చేసినప్పుడు మంత్రులుగా ఉన్న గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్‌లను కెసిఆర్ మాపై ఉసిగొల్పుతున్నాడు' అని ముఖ్యమంత్రి రేవంత్ ఇటీవల ఒక కార్యక్రమంలో అన్నారు.'రిజర్వేషన్ల కోసం ఇంకా ఏం చేయాలన్నా నేను సిద్ధం. ఏం చేయాలో చెప్పండి. అర్ధరాత్రి కూడా నా మంత్రి వర్గం సమావేశం ఏర్పాటు చేస్తా. రిజర్వేషన్ల విషయంలో నన్ను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు. నా నిబద్ధతను ప్రశ్నించలేరు' అని కూడా ఆయన చెప్పారు. పదేళ్లు తానే సిఎంగా ఉంటానని ముఖ్యమంత్రి ఇదివరకు కొన్ని సమావేశాల్లో చెబుతుండేవారు. తాజాగా ఆయన వ్యూహం మార్చారు. తిరుమలగిరి సభలో ఆ మాట ఆయన మాట్లాడలేదు. మళ్ళీ అధికారంలోకి రావడమే ప్రధాన ఎజండా కనుక రేవంత్ 'బిసి కార్డు'తో యుద్ధం చేయాలని నిర్ణయించుకున్నట్టు అర్థం చేసుకోవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి రిజర్వేషన్లు అమలయితే తెలంగాణ రాజకీయ ముఖచిత్రమే మారిపోనుంది. ఎస్‌సి, ఎస్‌టిలకు పార్లమెంటు, అసెంబ్లీతో పాటూ స్థానిక సంస్థల్లో కూడా రిజర్వేషన్లు ఉన్నాయి. వాటిని ఎవరూ టచ్ చేయలేరు. కానీ బిసిలకు స్థానిక సంస్థల్లోనే తప్ప పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు లేవు. ప్రతి స్థానిక ఎన్నికల ముందు ఆ రిజర్వేషన్లను ప్రభుత్వాలు మార్చడం, చాలామంది కోర్టులకు వెళ్ళడం,రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆధారమైన కుల జనాభా లెక్కల గురించి కోర్టులు ప్రశ్నించడం ఒక తంతుగా నడుస్తోంది. దాంతో అది కేవలం ఎన్నికల హామీగానే మిగిలిపోతోంది. గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, మండల పరిషత్ చైర్మన్, జెడ్‌పిటిసి, జిల్లా పరిషత్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, నగర కార్పొరేటర్, నగర్ మేయర్ వంటి పదవుల్లో బిసిల రిజర్వేషన్లు కనుక పెరిగితే బిసిల రాజకీయ ప్రాతినిధ్యం బాగా పెరుగుతుంది. ఈ రిజర్వేషన్ వల్ల ఆయా గ్రామాల, పట్టణాల రాజకీయ పరిస్థితులు, అధికార కేంద్రాలు అన్నీ మారిపోతాయి. తెలంగాణ పరిస్థితుల మేరకు అగ్రకులాలకు వెళ్ళే చాలా సీట్లలో బిసిలు అధికారంలోకి వస్తారు. అందుకే బిసి సంఘాలు ఈ రిజర్వేషన్ కోసం చాలా పట్టుదలగా పోరాడుతున్నవి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయిస్తాయి. అయితే ఆ రిజర్వేషన్లను నిర్ణయించేందుకు సరైన ప్రాతిపదిక, కులాలవారీగా జనాభా లెక్కలు గతంలో ప్రభుత్వం దగ్గర లేవు. జనాభా లెక్కలు తీసేటప్పుడు ఎస్‌సి, ఎస్‌టి జనాభాను మాత్రమే లెక్కిస్తారు. బిసి, ఒసి జనాభా లెక్కలు తీసుకోరు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనతో ఆసమస్య తీరిపోయింది. దేశవ్యాప్తంగా రాజకీయ అలజడికి తెలంగాణలో జరిగిన కులగణన కారణం. 2018 నుంచి బిసి రిజర్వేషన్లపై పోరాటం జరుగుతోంది. తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు ఇస్తామని కెసిఆర్ అనేకసార్లు హామీ ఇచ్చారు కానీ, వాస్తవంలో జరిగింది లేదు. బిసి సంక్షేమ సంఘం కోర్టుకు వెళ్ళింది. కోర్టులో ఆ పిటిషన్‌పై కౌంటర్

> సర్వే నివేదిక ప్రకారం రాష్ట్ర జనాభా 3.7 కోట్లు. సర్వేలో పాల్గొన్న కుటుంబాలు 3.54 కోట్లు బిసిలుగా. గుర్తించిన కుటుంబాలు 1.15 కోట్లు. సర్వేలో పాల్గొన్న కటుంబాలు 1.12 కోట్లు. సర్వే కు 3 లక్షల కుటుంబాల్లోని 16 లక్షలమంది దూరంగా ఉన్నారు.ఇంటికి తాళంవేసిన ఇళ్ళు సుమా రు 1 లక్ష. రిపోర్టు ప్రకారం ఎస్‌సిల జనాభా 61,84,319(17.43శాతం). ఎస్‌టిల జనాభా 37,05,929(10.45శాతం). ముస్లిమేతర బిసిల జనాభా 1.64 కోట్లు(46.25శాతం). ముస్లిం మైనారిటీల్లో బిసిలు 35,76,588(10.08శాతం). ముస్లిం మైనారిటీల్లో ఒసిల జనాభా 8,80,424 (2.48శాతం), ముస్లిం మైనారిటీల్లో టోటల్ అంటే బిసి+ఒసి జనాభా 44,57, 012(12.56శాతం). ఒసిల జనాభా 47,21,115(13.31శాతం), ఒసిల జనాభా జనరల్+ ముస్లింలు కలిసి 56,01,539(15.79శాతం) ఉందని మంత్రి వివరించారు. దీనిప్రకారమే అచ్చంగా బిసిల జనాభా శాతం 46.25 శాతం అని ముస్లిం మైనారిటీల్లోని బిసిలను కూడా కలుపుకుంటే బిసిల జనాభా శాతం 56.33 శాతంగా తేలింది.

వేయకుండా బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆలస్యం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు అనుకూలం కనుక కౌంటర్ వేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు చాలా కీలకం. ఈ అంశంలో కెసిఆర్ ముద్దాయిగా నిలబడవలసి వస్తోంది. 1986లో ఎన్‌టి. రామారావు ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు ప్రారంభం అయ్యాయి. అప్పుడు అది 20 శాతంగా ఉండేది. తరువాత కోట్ల విజయ భాస్కర రెడ్డి హయాంలో 34 శాతానికి పెరగ్గా, 2019 లో సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా కెసిఆర్ ప్రభుత్వం దాన్ని 23 శాతానికి తగ్గించింది. 2023 ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ పేరుతో కామారెడ్డిలో సభ పెట్టిన కాంగ్రెస్ పార్టీ, బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చింది. అంతకు ముందు అంటే 2018 ఎన్నికల్లో కూడా బిసి కులగణన చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించింది. దేశమంతా వివాదం చాలా కాలంగా నడుస్తోంది.



దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ఏ కులం వారు ఎందరున్నారో తేల్చాలని కాంగ్రెస్ పార్టీ కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ చేస్తూ వస్తోంది. అవకాశం దొరికిన ప్రతిసారీ రాహుల్ గాంధీ ఈ అంశం గురించి మాట్లాడుతున్నారు. బిజెపి మాత్రం కులగణనకు మొదట్లో అనుకూలంగా లేదు. కోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం బిసిల కులగణన చేపట్టి, జనాభాలో బిసిల శాతం ఎంతో తేల్చింది. స్థానిక సంస్థల పదవుల్లో బిసిల సంఖ్య దాదాపు రెట్టింపు అవుతుంది. ఇది ప్రత్యక్షంగా స్థానిక రాజకీయాల మీద, పరోక్షంగా రాష్ట్ర రాజకీయాల మీద అతి పెద్ద ప్రభావాన్ని చూపవచ్చు. జనాభాలో తమ వాటా ఆధారంగా అన్నింటా ప్రాతినిధ్యం కోసం బిసి సంఘాలు డిమాండ్ చేస్తున్నవి. బిసిలకు స్థానిక సంస్థల్లో 40 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్ ఇస్తామన్న సందర్భం వచ్చిన ప్రతిసారీ కోర్టుల్లో వివాదం అవుతోంది. డాటా లేకుండా రిజర్వేషన్లు ఎలా ఇస్తారని కోర్టులు ప్రశ్నిస్తున్న సంగతి తెలిసిందే. 2018లో ఈ అంశంపై ప్రస్తుత బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ శ్రవణ్ దాసోజు మొదట పిటిషన్ వేశారు. అప్పట్లో జస్టిస్ రామచంద్ర రావు తీర్పు కూడా వచ్చింది. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో చెప్పినట్లు బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని దాసోజు ఇప్పుడు డిమాండ్ చేస్తున్నారు.2014లో కెసిఆర్ అధికారంలోకి రాగానే 'సకల జనుల సర్వే' పేరుతో ఒక సమగ్ర సర్వే నిర్వహించారు. అందులో తెలంగాణ మొత్తం కులాల వారీ జనాభా వచ్చింది. అయితే ఆ సమాచారాన్ని కెసిఆర్ ప్రభుత్వం బయట పెట్టలేదు. ఇక ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తరహాలో రాష్ట్రంలో బిసిల కోసం మరో పోరాటం తప్పదని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టంచేశారు. స్థానిక ఎన్నికల్లో 42% బిసి రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్రంలో భూకంపమే సృష్టిస్తామని హెచ్చరించారు. పార్టీపరంగా రిజర్వేషన్లు అంగీకార యోగ్యం కానేకాదని,42% రిజర్వేషన్లు బిల్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. జనాభాలో బిసిల సంఖ్యను బట్టి చట్టసభల్లో, విద్యా, ఉద్యోగా ల్లో 42% రిజర్వేషన్లను కల్పించాలని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించకపోతే, జరగబోయే పరిణామాల కు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు.42% బిసి రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్ వైఖరి ఇలాగే కొనసాగితే, బిసిలంతా ఏకమయ్యే సమయం ఆసన్నమైందని బిఆర్‌ఎస్ ఎంపి రవిచంద్ర వద్దిరాజు అన్నారు. రాజకీయ రిజర్వేషన్ల పేరుతో జిఒ విడుదల చేసి మరోసారి మోసం చేయడానికి కుట్రలు చేస్తుందని మండిపడ్డారు.ఎన్నికల్లో స్వలాభం కోసం రాజకీయపార్టీలు హామీలివ్వడం,ఆ తర్వాత వాటిని అమలుచేయలేక చేతులెత్తేయడం ఇప్పటిది కాదు. తెలంగాణలో కులగణన నివేదిక ప్రకారం బిసిల జనాభా ఎంతన్నది అధికారికంగా తేలిపోయింది.రాష్ట్రంలో బిసిల జనాభా 56.33 శాతం ఉన్నట్లు ఆ నివేదిక స్పష్టం చేసింది. రాష్ట్రంలో అనేక సామాజికవర్గాలుండగా ఒక్క బిసి సామాజికవర్గం మీద మాత్రమే ఎందుకు కేంద్రీకృతమైందంటే రాజకీయంగా కుంపట్లు రగిలించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్న కారణంగానే.

స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు సామాజికవర్గాలపరంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులు తొలగిపోయినవి. తాజానివేదికలోని జనాభాశాతం ప్రకారమే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా సర్పంచ్, ఎంపిటిసి, జెడిపిటిసి, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్లు, చైర్మన్లు, మేయర్ పోస్టులకు రిజర్వేషన్ నిర్ణయిస్తుంది.కులగణన సర్వే, డెడికేటెడ్ కమిషన్ కసరత్తు ప్రక్రియతో పోల్చుకుంటే ఎన్నికలకమిషన్ రిజర్వేషన్లను ఫైనల్ చేయటం కష్టమేమికాదు. గ్రామపంచాయితీలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఫైనల్ అయిపోతాయి. అవసరమైన చోట్ల లక్కీ డిప్ కూడా తీసే అవకాశముంది. మొత్తం రిజర్వేషన్లు శాతం 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఉంది. సుప్రీంకోర్టు తీర్పును కాదని రేవంత్ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు ఎలా అమలుచేస్తారని కొందరు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వనిర్ణయాన్ని ఎవరైనా కోర్టులో చాలెంజ్ చేస్తే వెంటనే కోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని కొట్టేస్తుంది. తాము బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అనుకున్నా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని ఎదురుదాడులకు ప్రభుత్వం దిగుతుంది. అధికారికంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు సాధ్యం కాదని బిసి సంఘాలు అనుమానిస్తున్నవి. పార్టీపరంగా బిసిలకు రిజర్వేషన్ కల్పించే ప్రత్యామ్నాయ మార్గాన్ని రేవంత్ ముందే ఆలోచించి పెట్టుకున్నారు. ప్రభుత్వపరంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించటం సాధ్యం కానపుడు పార్టీ పరంగా అమలుచేయటమే. స్థానిక సంస్థల్లో రాజ్యాంగ బద్ధంగా నిర్ణయించిన రిజర్వేషన్లు పోను ఒసిలు పోటీచేసే సీట్లలో కూడా వీలైనన్ని సీట్లను బిసిలకు కేటాయించి ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే వ్యూహాన్ని కూడా రేవంత్ రచించారు.

ఎపిలో 2019–24 మధ్య జగన్మోహన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ సీట్లు పోను, ఒసిలకు దక్కిన సీట్లలో కూడా జగన్ చాలావరకు బిసిలకే కేటాయించారు. జగన్ లెక్కల ప్రకారం జిల్లా పరిషత్ చైర్మన్లు, మేయర్ పోస్టుల్లో 70 శాతం బిసిలకే దక్కాయి. అదేసూత్రాన్ని ఇపుడు తెలంగాణలో రేవంత్ ఫాలో అయితే మాత్రమే బిసిలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లవుతుంది. బిసిలలో హీరోగా రేవంత్‌కు క్రేజ్ లభిస్తుంది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేయటం సాధ్యం కాదని, రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని 2010లో సుప్రింకోర్టు తీర్పున్నట్లు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవి చెప్పారు. కెసిఆర్ హయాంలో బిసిల రిజర్వేషన్‌లను 34 నుంచి 23 శాతానికి తగ్గించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.రాజ్యాంగ బద్ధంగా ఎస్‌సిలకు 18శాతం, ఎస్‌టిలకు 10 శాతం రిజర్వేషన్లు పోగా మిగిలింది 22 శాతమే అని చిరంజీవి అంటున్నారు. తెలంగాణ అసెంబ్లీ పంపిన తీర్మానాన్ని కేంద్రం పరిశీలించి క్యాబినెట్లో చర్చించి,పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి చర్చకు పెట్టి ఆమోదించవలసి ఉందని బిసి మేధావులు చెబుతున్నారు. బిసిలకు రాజ్యాంగ పరంగా చట్టబద్ధత లభించాల్సిందేనని బిఆర్‌ఎస్, బిజెపి మాట్లాడుతున్నాయి తప్ప, రాజకీయ విధానాన్ని మాత్రం ఆ పార్టీలు స్పష్టం చేయడం లేదు.ఆ రెండు ప్రతిపక్ష పార్టీల దాగుడుమూతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అస్త్రాలుగా భావించవచ్చు.

# గిగ్ వర్కర్లుగా వ్యవసాయ కార్మికులు!

మారుతున్న కాలంలో సంప్రదాయ వ్యవసాయ విధానాలు అటకెక్కుతున్నాయి. సాగు పార్ట్‌టైమ్ వృత్తిగా మారింది. ఎక్కువ మంది వ్యవసాయ కార్మికులు ఖాళీ సమయాల్లో దొరికిన పని చేస్తూ, గిగ్ వర్కర్లుగా మారిపోతున్నారు. వ్యవసాయ రంగంలోనూ ఈ ధోరణి చొరబడడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో లాభదాయకమైన ఉపాధి లేకపోవడంతో, వారు వలస వెళ్లే పట్టణ కేంద్రాల్లో హామీతో కూడిన ఉపాధి లేకుండా, అందుబాటులో ఉన్న పనులు చేస్తున్నారు. దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదనడానికి ఇది ఒక నిదర్శనం. నిజానికి భారతదేశంలో గ్రామీణ జనాభాకు ఉపాధి కల్పించే అతిపెద్ద రంగాలలో వ్యవసాయం ఒకటి. ఉపాధిలో వ్యవసాయ రంగం వాటా క్రమంగా పెరుగుతోంది. 2017–18లో 44.1 శాతం నుండి 2023–24లో 46.1 శాతానికి పెరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశ మొత్తం శ్రామిక శక్తి 48.17 కోట్లు. ఇందులో 72 శాతం మంది గ్రామీణ నేపథ్యం నుండి వచ్చినవారే. సగానికి పైగా అంటే 54.6 శాతం లేదా 26.3 కోట్ల మంది కార్మికులు వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నారు. వ్యవసాయ శ్రామిక శక్తిలో ప్రధానంగా సాగుదారులు, వ్యవసాయ కార్మికులు ఉంటారు. ఈ సమూహాల మధ్య ప్రాథమిక వ్యత్యాసం భూమి యాజమాన్య ఏర్పాట్లలో ఉంది, ప్రత్యేకంగా 'యాజమాన్య హక్కులు', 'లీజు హక్కు' లేదా 'భూమిపై ఒప్పందం' ఉండటం లేదా లేకపోవడం అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది.



ఒక సాగుదారుడికి భూమి ఉంటుంది. కనీసం ఆ భూమిలో పనిచేయడానికి లీజు లేదా ఒప్పందం అతని వద్ద ఉంటుంది. కానీ వ్యవసాయ కార్మికుల పరిస్థితి వేరు. వీరికి సొంతంగా వ్యవసాయ భూమి ఉండదు. కౌలు హక్కులు కూడా ఉండవు. కేవలం వ్యవసాయ క్షేత్రాల్లో పని చేస్తారు. అందుకు ప్రతిఫలం తీసుకుంటారు. నిన్నమొన్నటి వరకూ వ్యవసాయ కార్మికులే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కానీ, సుమారు దశాబ్దకాలంగా పరిస్థితులు మారుతున్నాయి. సన్నకారు వ్యవసాయదారుడు కూడా కార్మికుడిగా మారిపోతున్నాడు. క్రమంగా వ్యవసాయం పూర్తిగా ధారపడదగిన వృత్తి స్థానం నుంచి కుటుంబ పోషణ కోసం.. అదనపు ఆదాయం కోసం ఇతరత్రా మార్గాలను అన్వేషించాల్సిన దుస్థితికి దిగజారింది. వ్యవసాయ ఉత్పత్తిలో నిమగ్నమైన గ్రామీణ శ్రామిక వర్గంలో వ్యవసాయ కార్మికులు ఒక ముఖ్యమైన విభాగం. కానీ, వారు గ్రామీణ భారతదేశంలో అత్యంత అణగారిన తరగతిగా మారుతున్నారు. అన్ని వనరులను కోల్పోతున్నారు. వారిలో ఎక్కువ మంది భూమిలేని వారు. ఉత్పత్తి సాధనాలు అందుబాటులో లేకపోవడంతో, జీవనోపాధి కోసం వారు శ్రమపై మాత్రమే ఆధారపడాల్సి వస్తుంది. తమ సామాజిక, ఆర్థిక స్థితి కారణంగా, వారు నిరంతరం దోపిడీకి గురవుతునే ఉన్నారు. భూస్వాములు నిర్దేశించిన వేతనాలను అంగీకరించక తప్పని పరిస్థితి. అత్యధిక ప్రాంతాల్లో, వారి ఆదాయం కనీస వేతనాల కంటే చాలా తక్కువ. వీరిలో చాలామందికి ఇళ్ళు లేవు. ఇది వారి అస్థిర పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తుంది. ఆర్థికంగా, సామాజికంగా అణచివేతకు గురయ్యే వాతావరణాన్ని సృష్టిస్తుంది. విస్తృత వివక్షను ఎదుర్కోవడం తప్పడం లేదు. ఇక మహిళా వ్యవసాయ కార్మికుల పరిస్థితి మరింత దారుణం. వారు లింగ వివక్ష, సామాజిక అణచివేతను ఎదుర్కొంటున్నారు. ఒకే రకమైన పనికి పురుషుల కంటే చాలా తక్కువ మొత్తాన్ని అంగీకరించక తప్పడం లేదు. ఇది ఒక రకమైన వ్యూహాత్మక అణచివేత. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ సంస్థలు కట్టబెట్టే కుటిల యోజన. ఇప్పటికే సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు గిగ్ వర్కర్లుగా మారిపోయారు. పరిస్థితులు మారకపోతే, వ్యవసాయం బడా వ్యాపారస్తుల చేతుల్లోకి వెళ్లడం ఖాయం.

# సైన్యం నుంచి పొలానికి..




డ్రోన్లను నేడు అనేకానేక విధాలుగా ఉపయోగిస్తున్నారు. యుద్ధ సమయంలో డ్రోన్లతో దాడుల వార్తలను నిత్యం వింటునే ఉన్నాం. ఇజ్రాయెల్–ఇరాన్, రష్యా–ఉక్రేన్ యుద్ధాల్లో డ్రోన్లను ఎక్కువగా ఉపయోగించడం చూస్తున్నాం. యుద్ధాలకే కాదు... వ్యవసాయానికీ ఈ డ్రోన్లు ఉపయోగపడుతున్నాయి. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో అనేక పనులను రైతులు డ్రోన్ల సాయంతో నిర్వర్తిస్తున్నారు. తేనెటీగ మాదిరిగా శబ్దం చేస్తూ ఎగురుతుంది కాబట్టి డ్రోన్ అని పేరు వచ్చింది. పైలట్ లేకుండా పనిచేసే స్వభావ కారణంగా మానవరహిత బుల్లి విహంగం అంటారు. 4 వందల అడుగుల ఎత్తు, 20 కిలో మీటర్ల పరిధిలో గంటపాటు నిరంతరాయంగా ఎగరగలుగుతుంది. మనుషులు అడుగు పెట్టిన ప్రాంతాలకి సైతం నిమిషాల్లో చేరి ఫోటోలు, దృశ్యామలను చిత్రీకరిస్తుంది. ఆహారం, మందులను జారవిడుస్తుంది. దశాబ్దం నర కాలం క్రితమే ఆధునిక సమాజానికి పరిచయమైన డ్రోన్లని మొదట్లో సైన్యం అవసరాల కోసం వాడేవారు. నెమ్మదినెమ్మదిగా సరికొత్త రూపు సంతరించుకొని, బహుళ సౌక్ ర్యాలతో నిఘా, విభాగం రక్షణ గోడలు దాటుకొని ఇప్పుడు పొలంలోకి అడుగు పెట్టింది. క్రాప్ డస్టింగ్ డ్రోన్లు అనేవి రెండునర దశాబ్దాల క్రితం నుంచే జపాన్లో వాడుకలో ఉన్నాయి. ప్రసుత్తం అమెరికా సహా అనేక దేశాల్లో వాడుతున్నారు. పెద్ద పెద్ద వ్యవసాయపొలాలలో పంట పరిస్థితి చీడపీడల గురించి తెలుసు కోవడానికి ఎక్కువగా రైతులు, వ్యవసాయ పారిశ్రామికవేత్తలు డ్రోన్ల మీదే ఆధారపడుతున్నారు. పెద్ద పెద్ద తోటలు, డెయిరీ ఫారాల్లో అడుగడుగునా నడవలేనిచోట డ్రోనిని వినియోగించి క్షణాల్లో వీడియో తీసీ ఆ దృశ్యాలని కంప్యూటర్లో చూసి పంటల స్థితిగతులు, చీడపీడల ప్రభావం అంచనావేసి తదనుగుణంగా చేపట్టాల్సిన చర్యలు నిర్ధారించుకుంటున్నారు. అలాగే మట్టి నాణ్యత విశ్లేషణ, వాతావరణం, పంట దిగుబడి అంచనాలకి సైతం డ్రోన్లనే వాడుతున్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వాడకంలో జపాన్, చైనా ముందుండగా ఇటీవల కాలంలో ఇతర దేశాల్లోనూ ఈ సాంకేతిక యాంత్రిక యంత్రాలను విరివిగా వాడడం మొదలుపెట్టారు. వివిధ కంపెనీలు సైతం వ్యవసాయ రంగానికి అనుకులమైన డ్రోన్లని ప్రత్యేకంగా తయారు చేస్తున్నాయి.

**ఎలా పనిచేస్తుంది?** పైలట్ కంట్రోలర్, రెక్కలు, ఛార్జర్, బ్యాటరీలు, కెమెరాలు. నాజిల్స్, మెమొరీ కార్డులు, టాబ్లెట్, క్లౌడ్ ప్రాసెసింగ్ని సమాచారం పంపే సాఫ్ట్వేర్ ఇవీ ప్రాథమికంగా డ్రోన్ పరికరాలు మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్స్, చిన్నపాటి జీపీఎస్ మాడ్యూల్స్, అధిక శక్తి కలిగిన కంప్యూటర్ ప్రాసెసర్లు, చిన్నపాటి డిజిటల రేడియోస్ అన్నవి డ్రోన్లలోని నూతనత్వాలు. మన దేశంలో ఐదు రకాల పరిమానంలో డ్రోన్లు వడడానికి కేంద్రం మార్గదర్శకా లిచ్చింది. ఇవి నానో, మైక్రో, మిని, స్మాల్,లార్జ్, కనిష్ఠంగా 250 గ్రాములు, గరిష్ఠంగా 150 కిలిలో వరకు బరువుంటామి, డ్రోన్లు వినియోగించడానికి దేశంలో అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది 250 గ్రాములకంటే తక్కువ బరువున్న నానో డ్రోన్ల వాడకానికి ఎటువంటి లైసెన్సు అవసరం లేదు అయితే కేంద్ర ప్రభుత్వ డ్రోన్ల వాడకానికి సంబంధించిన నూతన విధానం తీసుకొస్తోంది. పరిమాణాన్ని బట్టి వాటిని వర్గీకరించి, డ్రోన్లకు విశిష్ట గుర్తింపు సంఖ్యలను, రేడియో ఫ్రిక్వెన్సీ ట్యాగ్లనూ తప్పని సరి చేయబోతుంది, ఇకడ్రోన్ పనిచేసే విషయానికి వస్తే పైలట్ కంట్రోలర్, మొబైల్ యాప్, స్మార్టు ఫోను లేదా కంప్యూటర్ ఆదేశాల ద్వారా పనిచేస్తుంది. వైమానికి ఇమేజింగ్ మ్యాపింగ్ ద్వారా నిర్దిష్ట ప్రాంతంలో నడిపించవచ్చు, డ్రోన్ ప్రత్యేకతలు, పని తనం రీత్యా రోజురోజుకి వీటి అవసరం, వినియోగం పెరుగుతోంది.

## 'దక్షిణ ఆఫ్రికా గాంధీ'

# నెల్సన్ మండేలా


దక్షిణ ఆఫ్రికా జాతి వివక్ష వ్యతిరేక పోరాటయోధుడు, న్యాయవాది, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) నాయకుడు, దాణశీలి, ప్రజాసేవకుడు, ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడిన దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వంలో తొలి నల్లజాతి దేశాధ్యక్షుడు (1994–99), 27 ఏండ్ల పాటు జైలు జీవితం అనుభవించిన అవిశ్రాంత నల్లజాతి ప్రతినిధి అయిన నెల్సన్ మండేలా పుట్టిన రోజు (18 జులై 1918) సందర్భంగా ఐరాస చొరవతో ప్రతి ఏట 18 జులై రోజున అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ నెల్సన్ మండేలాను పాటించడం 18 జులై 2010 నుంచి ప్రారంభం అయ్యింది. దక్షిణ ఆఫ్రికాలోని మ్వ్యాజో గ్రామంలోని తెంబూ రాయల్ కుటుంబంలో జన్మించిన మండేలా వం శంలో తొలి విద్యావేత్తగా పోర్ట్‌హేర్, విట్‌వాటర్స్రాడ్ యూనివర్సిటీల్లో బిఏ, న్యాయ పట్టాలు పొంది ఉన్న త విద్యావేత్తగా పేరు తెచ్చుకొని, లాయర్‌లా పని చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు తన పేరు ముందు నెల్సన్‌ను చేర్చడంతో నెల్సన్ మండేలా అనే పేరు ఖ్యాతిలోకి వచ్చింది.



నేడు అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం

1943లో వర్ణవివక్ష వ్యతిరేక పోరాటాలు ప్రారంభించిన మండేలా ఎఎన్‌సి పార్టీలో చేరి శ్వేతజాతి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభించారు. వర్ణ వివక్ష పోరాటంలో చురుకుగా పాల్గొనడంతో అరెస్టు కూడా అయ్యారు. ఇదే క్రమంలో మర్క్సిజం వైపు ఆకర్షితులై దక్షిణ ఆఫ్రికా కమ్యూనిస్టు పార్టీలో చేరి రహస్యంగా ఉద్యమాలు చేశారు. శాంతియుతంగా పోరాటం చేస్తూ ఉమ్కోంటో వీ స్వి జ్వే అనే తీవ్రవాద సంస్థను స్థాపించారు. నాటి శ్వేత జాతి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ, 12 జూన్ 1963 రోజున యావజ్జీవ కారాగార శిక్షను విధించడంతో 27 ఏండ్ల పాటు సుదీర్ఘ జైలు జీవితం అనుభవిస్తూ అంతర్జాతీయ మానవాళి దృష్టిని ఆకర్షించారు. జాతీయ, అంతర్జాతీయ ఒత్తిడులకు లొంగిన నాటి ప్రభుత్వం 11 ఫిబ్రవరి 1990న విడుదల చేసింది. జైలులో 466 గదిలో బంధించబడి 63 (1963)లో విడుదల కావడంతో 46663ని మండే లా సంఖ్యగా పిలవబడం జరుగుతోంది. విడుదల అనంతరం నాటి శ్వేతజాతి ప్రభుత్వంతో జరిపిన చర్చల ఫలితంగా 1994లో నిర్వహించిన ఎన్నికల్లో ఎఎన్‌సి పార్టీ నేతృత్వంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో నల్లజాతికి చెందిన తొలి అధ్యక్షుడిగా సేవలు అందించారు. వర్ణ వివక్షను రూపుమాపే కొత్త రాజ్యాంగాన్ని రూపొందించారు. భూసంస్కరణలు, పేదరిక నిర్మూలన, స్వపరిపాలనలకు పట్టం కట్టిన మండేలా నల్లజాతి ఉద్ధారకుడిగా చరిత్రలో నిలిచిపోయారు. 1998–99 మధ్య అలీనోద్యమం సెక్రెటరీ జనరల్‌గా విశిష్ట సేవలు అందించారు. రెండవ దఫా అధ్యక్షుడిగా సేవలు అందించడాన్ని ఇష్టపడకుండా తన పేరున ఒక ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన, హెచ్ఐవి – ఎయిడ్స్ వ్యతిరేక పోరాటాలు చేశారు. అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం సందర్భంగా పేదరిక నిర్మూలన కేంద్రంగా అన్నదాన కార్యక్రమాలు, వృద్ధుల పట్ల ఆదరణ, యువతకు ప్రేరణాత్మక కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవలు, పరిసరాల పరిశుభ్రత లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు. వర్ణ సమానత్వం, స్వేచ్ఛాయుత పౌర సమాజం, సమానావకాశాల కల్పన, సుహృద్భావ వాతావరణం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అందరికీ అందుబాటులో విద్య లాంటి కనీస అంశాలకు అంకితభావంతో సేవలు అందించిన నల్లజాతి వెలుగుల సూరీడు మండేలా నేటి యువతకు నిత్య ప్రేరణగా నిలుస్తూ, భవిష్యత్తుకు దారులు చూపే దారి దీపం అవుతున్నారు. ఏ లాంగ్ వాక్ టు ఫ్రీడం అనబడే పేరుతో ఆత్మకథను రాసిన మండేలాను దక్షిణ ఆఫ్రికా గాంధీగా పిలవడం సముచితంగా వుంది. మండేలా 67 ఏండ్ల జీవితాన్ని ప్రేరణగా తీసుకొని 67 నిమిషాలు ప్రజాహిత సేవలో అందరం గడిపి ఆయనకు అసలైన నివాళి అర్పించాలి. సామాజిక న్యాయమే ఊపిరిగా జీవించిన ప్రజాస్వామ్య జ్యోతి మండేలాను భారత రత్న, నోబెల్ శాంతి బహుమతి, దక్షిణాఫ్రికా జాతి పిత, జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య పురస్కారం లాంటి 250కి పైగా పురస్కారాలు ఆయన్ని వరించి మురిసి పోయాయి. ప్రతిష్టాత్మక 'మడిబా' అనే బిరుదును పొందిన మండేలా 05 డిసెంబర్ 2013న తుది శ్వాస విడిచారు.

– బిఎంఆర్, 9949700037



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## గుమ్మడికాయలతో అసెంబ్లీ ఎదుట ప్రతిపక్ష ఎమ్మెల్యేల నిరసన

**ముంబయి :** మహారాష్ట్ర విధాన భవన్ మెట్లపై గురువారం ప్రతిపక్ష పార్టీలు నిరసన కార్యక్రమం చేపట్టాయి. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా ప్రభుత్వం నుంచి ప్రజలకు ఏమీ లభించలేదని చెప్పేందుకు విపక్ష పార్టీల ఎమ్మెల్యేలు గుమ్మడికాయలతో విన్నూతంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. 'రైతులకు రుణమాఫీ–గుమ్మడికాయ', 'ప్రజలకు ఆరోగ్య సంరక్షణ– గుమ్మడికాయ', 'గిరిజనులకు హక్కులు – గుమ్మడికాయ', 'విద్యార్థులకు విద్య, కార్మికులకు ఉద్యోగాలు – గుమ్మడికాయ' వంటి నినాదాలు చేశారు. కాగా, శాసనసభ వర్షాకాల సమావేశాలు శుక్రవారంతో ముగియనున్నాయి. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై అధికార కూటమి విఫలమైందని వారు ఆరోపించారు. నిరసనకారుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీలు సతేజ్ పాటిల్, అభిజీత్ వంజరి, శివసేన ఎమ్మెల్యేలు సిద్ధార్థ్ ఖరత్, వరుణ్ సర్దేశాయ్ ఉన్నారు.

# మొదట ప్రకటనే.. ఆలోచన తరువాత

## ఉపాధిహామీ పథకంలో సమస్యలపై కాంగ్రెస్ మండిపాటు





**న్యూఢిల్లీ :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో సమస్యలకు సంబంధించి మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ విరుచుకుపడింది. పథకం అమలులో డిజిటల్ హాజరు, పనుల ధృవీకరణ కోసం నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ అప్లికేషన్‌కు సంబంధించిన కార్యాచరణ సమస్యలుపై విమర్శలు చేసింది. ఉపయోగం లేని, ప్రతికూలమైన నమూనా వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ 'ఫాస్ట్' అనేది మోదీ ప్రభుత్వ స్వీయప్రకటిత నినాదమని, వాస్తవానికి అది 'మొదటి ప్రకటన.. రెండవ ఆలోచన' అని ఆయన అభివర్ణించారు. మే 2022లో మోదీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకంలో హాజరు, పనుల డిజిటల్ ధృవీకరణ కోసం నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్ఎంఎంఎస్) యాప్‌ను ప్రవేశపెట్టింది. నాటి నుంచి కాంగ్రెస్ ఎన్ఎంఎంఎస్ వల్ల కార్యాచరణ సమస్యలు, ఈ యాప్ పథకం స్ఫూర్తిని ఎలా దెబ్బతీస్తుందో అనే విషయాలను ప్రతిసారీ ఎత్తిచూపుతోంది. ఈనెల జారీ చేసిన నోటిఫికేషన్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ చివరకు ఎన్ఎంఎంఎస్‌తో ముడిపడి ఉన్న వివిధ సమస్యలను అంగీకరించింది. ఉపాధిహామీ పనులు చేసే ప్రదేశం నుంచి ఫొటోలను అప్‌లోడ్ చేయడం వల్ల కనెక్టివిటీ సమస్యల కారణంగా ఫోటోలను అప్‌లోడ్ చేయలేని నిజమైన కార్మికులకు అన్యాయం జరుగుతోందని మొదటి నుంచి తాము చెబుతున్నామని జైరామ్ రమేష్ పేర్కొన్నారు.కాగా, ఎన్ఎంఎంఎస్ మస్టర్ రోల్స్‌లో కనిపించే నకిలీ కార్మికులను ఆపలేకపోయిందని, వారు రోజుకు రెండాసార్లు ఫొటోలు తీయించుకుంటున్నారని, ఒక్క నిమిషం కూడా పని చేయకుండా జీతం పొందుతున్నారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఉపాధిహామీ పథకం అమలులో కాంగ్రెస్ నిరంతరం అనేక కీలక మార్పులను డిమాండ్ చేస్తోందని, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ కోసం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ వీటిలో చాలా వాటిని ప్రతిధ్వనిస్తోందని, ఫోటో అప్‌లోడ్‌ల ఆధారంగా పనికిరాని, ప్రతికూలమైన ఎన్ఎంఎంఎస్ నమూనాను వెంటనే ఉపసంహరించుకోవడం, నరేగాలో టాస్క్‌ఆధారిత చెల్లింపులను తిరిగి ధృవీకరించడం వంటివి ఉన్నాయని రమేష్ వెల్లడించారు. దశల తరబడి నిలిచిపోయిన వేతనాల సంక్షోభం మధ్య, 2024 లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ న్యాయ్ పాత్రలో ఊహించినట్లుగా నరేగా వేతనాల పెరుగుదల కొత్త ప్రాముఖ్యతను సంతరించుకుంటుందని ఆయన అన్నారు. వేతనాలు రోజుకు రూ.400కు పెరగాలన్నారు. చట్టబద్ధంగా 15 రోజుల వ్యవధి లోపు వేతనాలు చెల్లించాలని, చెల్లింపులో ఏదైనా జాప్యం జరిగితే పరిహారం చెల్లించాలి అని రమేష్ అన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్‌లో, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్‌పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పార్లమెంటులో ఒక నివేదికను సమర్పించింది. ఈ పథకం కింద పని దినాల సంఖ్యను ప్రస్తుత 100 నుండి 150కు పెంచాలని సిఫార్సు చేసింది. వేతనాలను రోజుకు కనీసం రూ. 400కు పెంచాలని కూడా సూచించింది.

## బిజెపి 'ఎన్నికల చోరీ శాఖ'గా ఇసి

### ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ విమర్శ



**న్యూఢిల్లీ :** బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ పేరుతో ఓట్లను దొంగిలిస్తూ ఎన్నికల కమిషన్ 'రెడ్ హ్యాండెడ్‌గా' పట్టుబడిందని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పూర్తిగా బిజెపి 'ఎలక్షన్ చోరీ బ్రాంచ్'గా మారిందా అని ప్రశ్నించారు. 22 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ సవరణ ద్వారా అనర్హుల ఓటర్ల జాబితాను క్లీన్ చేస్తామని, నకిలీ నకిలీ ఓటర్లు చేరకుండా చూస్తామని, చట్టం ప్రకారం ఓటు వేయడానికి అర్హులైన వారిని చేర్చుతామని ఇసి ఇప్పటికే పేర్కొంది. కాగా, బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఆఐర్) ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్‌పై సిరీస్‌ను నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానెల్ అజిత్ అంజుమ్ చేసిన పోస్ట్‌ను గాంధీ పంచుకున్నారు. 'బిహార్‌లో ఎన్నికల కమిషన్ 'ఎస్ఐఆర్' పేరుతో ఓట్లను దొంగిలిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడింది. పని దొంగతనం మాత్రమే కానీ.. పేరు ఎస్ఐఆర్, దానిని బహిర్గతం చేసిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయబడుతుంది అని రాహుల్‌గాంధీ గురువారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇసి ఇప్పటికీ 'ఎన్నికల కమిషన్'గానే ఉందా లేక బిజెపి 'ఎన్నికల చోరీ శాఖ'గా మారిందా అని రాహుల్ నిలదీశారు. బెగుసరాయ్ జిల్లాలో స్థానిక అధికార యంత్రాంగం ద్వారా అంజుమ్ అనే వ్యక్తి మతపరమైన ఉద్రిక్తతలను వ్యాప్తి చేశాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ ఆరోపణలను ఆయన త్రోసిపుచ్చారు. ఆతనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను స్క్రీన్‌షాట్ తీసు షేర్ చేశారు. ఓటర్ల సవరణ ప్రక్రియ పౌరసత్వ పత్రాల కొరత కారణంగా కోట్లాది మంది అర్హతగల భారతీయ పౌరులు ఓటు హక్కును కోల్పోతున్నారని ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## నిమిషకు అన్ని రకాల సాయం అందించేందుకు సిద్ధం : ఎంఇఎ



**న్యూఢిల్లీ :** కేరళ నర్సు నిమిష ప్రియకు చెందిన కేసు చాలా సున్నితమైన అంశం అని, మరణశిక్షను తప్పించేందుకు ప్రభుత్వం వీలైనంత సాయం చేస్తోందని కేంద్ర విదేశాంగ గురువారం పేర్కొన్నది. యెమెన్ దేశస్థుడిని హత్య చేసిన కేసులో ఆ దేశం ఆమెకు మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఈనెల 16వ తేదీన నిమిష ప్రియను ఉరితీయాల్సి ఉంది. కానీ ఆ నిర్ణయాన్ని యెమెన్ దేశం వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ స్పందిస్తూ.. నిమిష ప్రియ కేసు కోసం కొన్ని స్నేహపూర్వక దేశాలతో టచ్‌లో ఉన్నట్లు తెలిపింది. చాలా క్లోజ్‌గా ఆ అంశాన్ని ఫాలో అవుతున్నామని, అన్ని రకాల సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు స్థానిక అధికారులతో నిత్యం టచ్‌లో ఉన్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. తలాల్ అబ్దో మెహదీని 2017లో హత్య చేసిన భారతీయ నర్సు నిమిష ప్రియకు క్షమాభిక్ష ప్రసాదించాలని లేదా నష్టపరిహారం తీసుకోవాలని(బ్లడ్ మనీ) వస్తున్న ప్రతిపాదనలను తమ కుటుంబం అంగీకరించే ప్రసక్తి లేదని బాధిత సోదరుడు అబ్దెల్ ఫత్తా మెహదీ స్పష్టం చేశారు. షరియా చట్టం ప్రకారం ప్రతీకార న్యాయం(కిసాస్) కావాలన్న తమ డిమాండును ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. చేసిన నేరానికి నిమిషను ఉరితీయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు.

## 19న ఢిల్లీలో ఇండియా కూటమి భేటీ



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఈనెల 19న ఇండియా కూటమి సమావేశం జరుగుతుందని ఆర్‌జెడి నాయకుడు తేజస్వి యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో తమ పార్టీ కూడా చేరుతుందని శివసేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ పేర్కొన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో లేవనెత్తాల్సిన కీలక అంశాలపై ప్రతిపక్ష నాయకులు చర్చించే అవకాశం ఉంది. ఢిల్లీలో జరిగే ఇండియా కూట మి సమావేశాన్ని పాట్నాలో విలేకరుల సమావేశం లో తేజ్వస్వి యాదవ్ ధృవీకరించారు. అదే విధం గా ముంబయిలో విలేకరుల సమావేశంలో రౌత్ మాట్లాడుతూ 'ఇండియా కూటమి సమావేశం ఢిల్లీ లో జరగనుందని, బుధవారం కెసి వేణుగోపాల్ నుండి తనకు కాల్ వచ్చిందన్నారు. ఉద్ధవ్ థాక్రే కూడా ఇండియా కూటమి సమావేశం అవసరం చెప్పారని, అందుకు తాము ఈనెల 19తేదీని ఎంచుకున్నామన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై 21 నుండి ప్రారంభమై ఆగస్టు 21 వరకు ఉభయ సభలు కొనసాగనున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం ఆదివారం జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి సహా అధికార బిజెపి, ప్రతిపక్షాల మధ్య ఘర్షణ వాతావరణం జరిగే అవకాశముంది. ఈ ఏడాది చివర్లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిహార్‌లో ఎన్నికల కమిషన్ ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు మధ్య తలెత్తే అవకాశం ఉన్న సమస్యలలో ఒకటిగా ఉంది. ఇప్పటికే పహల్గామ్ ఉగ్రవాద దాడి, బిహార్‌లో ఓటర్ల జాబితాల ఎస్ఆఐర్, జమ్ముకశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదా పునరుద్ధరణ, దేశంలో మహిళలపై పెరుగుతున్న దురాగతాలు వంటి అంశాలను పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో లేవనెత్తాలని కాంగ్రెస్ అగ్ర నాయకత్వం నిర్ణయించింది. రైతుల సమస్యలు, పెరుగుతున్న నిరుద్యోగం, దేశ భద్రత, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి అంశాలను వర్షాకాల సమావేశాల్లో లేవనెత్తాలని ప్రతిపక్ష పార్టీ నిర్ణయించింది. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ మంగళవారం సాయంత్రం తన 10, జనపథ్ నివాసంలో పార్టీ పార్లమెంటరీ వ్యూహాత్మక బృందం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభలో ఉప నాయకుడు ప్రమోద్ తివారీ, జైరామ్ రమేష్, కె సురేష్, మాణికం ఠాగూర్ వంటి అగ్ర పార్టీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రాబర్ట్ వాద్రాపై ఇడి చార్జిషీట్



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై శికోపూర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయన్ను పలు మార్లు దర్యాప్తు సంస్థ విచారణకు పిలిపించి.. ప్రశ్నించింది. ఇడి తెలిపిన ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గురుగ్రామ్‌లోని శికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డిఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ డీల్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఇడి విచారణ జరుపుతోంది. ఈ కేసుకు సంబంధించి 2018 సెప్టెంబర్‌లో వాద్రా పేరు ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. ఆయనతోపాటు నాటి హర్యానా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డిఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును దీనిలో ప్రస్తావించారు. అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి. మరోవైపు వాద్రా కుటుంబం మాత్రం మొదటి నుంచి ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని కొట్టిపారేస్తూ వచ్చింది. కేసును ధైర్యంగా ఎదుర్కొంటానని ఒక సందర్భంలో రాబర్ట్ వాద్రా స్వయంగా వెల్లడించారు. తాను గాంధీ కుటుంబంలో భాగం కావడం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారన్నారు.

# క్లీన్ సిటీగా 8వసారి ఇండోర్




**న్యూఢిల్లీ :** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం పరిశుభ్రతలో మరోసారి సత్తా చాటింది. దేశంలోనే అత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో తొలి స్థానం దక్కించుకొంది. 2024–25 సంవత్సరానికి గాను ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో వరుసగా ఎనిమిదోసారి కైవసం చేసుకుంది. గుజరాత్‌లోని సూరత్ రెండో స్థానాన్ని దక్కించుకుంది. గత ఏడాది ఇండోర్‌తో పాటు సూరత్ కూడా సంయుక్తంగా తొలి ర్యాంక్‌లో నిలిచిన సంగతి తెలిసిందే. మూడో స్థానంలో నవీ ముంబయి నిలిచింది. ఇక, ఈసారి తెలుగు రాష్ట్రాల నుంచి విజయవాడ సత్తా చాటింది. ఈ జాబితాలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. 3–10 లక్షల జనాభా జాబితాలో నోయిడా నగరం తొలి స్థానంలో ఉంది. చండీగఢ్, మైసూర్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో గృహ, పట్టణ వ్యహరాల మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ మిషన్ కింద 4,500 నగరాలను పరిశీలిస్తారు. పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణ, సేవల అందుబాటు వంటి పలు కొలమానాలను పరిగణనలోకి తీసుకుంటారు.

### సికింద్రాబాద్ కంటోన్మెంట్ నంబర్ వన్





క్లీనెస్ట్ కంటోన్మెంట్ బోర్డ్ కింద ఇచ్చిన అవార్డుల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ తొలిస్థానాన్ని సొంతం చేసుకుంది. వ్యర్థాల రహిత నగరం కేటగిరీలో తెలంగాణ రాజధాని హైదరాబాద్ 7స్టార్ రేటింగ్ సాధించింది. గతంలో 5 స్టార్ రేటింగ్ ఉండేది. ప్రామిసింగ్ స్వచ్ఛ షహర్ నగరాల జాబితాలో తెలంగాణ నుంచి హైదరాబాద్ చోటు దక్కించుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రామిసింగ్ స్వచ్ఛ షహర్‌గా రాజమండ్రి నిలిచింది. కాగా, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఐదు అవార్డులకు ఆంధ్రప్రదేశ్‌లోని 5 నగరాలు ఎంపికయ్యాయి. గ్రేటర్ వైజాగ్ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లకు అవార్డులు దక్కాయి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సూపర్ స్వచ్ఛ లీగ్ అవార్డుల్లో 10లక్షల కంటే ఎక్కువ జనాభా కేటగిరీలో విజయవాడ, 310 లక్షల్లోపు కేటగిరీలో గుంటూరు, 50వేల నుంచి లక్ష లోపు జనాభా కేటగిరీలో తిరుపతి నగరపాలక సంస్థలు అవార్డులకు ఎంపికయ్యా యి. కార్పొరేషన్ల కమిషనర్లతో కలిసి మంత్రి నారాయణ.. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. కేంద్రమంత్రి మనోహర్ లాల్, ఎపి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభితో పాటు ఆయా కార్పొరేషన్ల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ అవార్డుల్లో మరోసారి జిహెచ్‌ఎంసి సత్తా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) స్వచ్ఛ ర్యాంకింగ్ అవార్డులలో తన ప్రత్యేకతను మరోసారి చాటుకుంది. స్వచ్ఛసర్వేక్షణ్ 2024 ర్యాంకింగ్స్‌లో 'ప్రామిసింగ్ స్వచ్ఛ షహర్ ఆఫ్ తెలంగాణ'గా రాష్ట్రస్థాయిలో తొలి ర్యాంకింగ్‌తో నిలిచింది. 10 లక్షల జనాభా మించిన నగరాల గార్బేజ్ ఫ్రీ సిటీస్‌లో దేశవ్యాప్తంగా ఉన్న 44 నగరాల్లో 6వ ర్యాంక్ సాధించింది. గత సంవత్సరం 9వ ర్యాంక్ వచ్చింది. గతంలో ఉన్న 5 స్టార్ రేటింగ్‌ను దాటి ఈసారి 7 స్టార్ రేటింగ్‌కు పెరిగింది. వాటర్ ప్లస్ సిటీ హోదాను వరుసగా నాలుగో సంవత్సరం కూడా నిలబెట్టుకుంది. మొత్తం ఎనిమిది అంశాలకుగాను గ్రేటర్ హైదరాబాద్ ఏడు అంశాల్లో వందశాతం మార్కులు సాధించింది. ఇంటింటి నుంచి చెత్త సేకరణ, వ్యర్థాల ప్రాసెసింగ్, డంప్‌సైట్‌ల నివారణ, నివాసప్రాంతాల పరిశుభ్రత, మార్కెట్ ప్రాంతాల్లో పరిశుభ్రత, చెరువుల శుభ్రత, పబ్లిక్ టాయ్‌లెట్ల పరిశుభ్రత అంశాలు ఉన్నాయి. ఉత్పత్తిచోటే చెత్త వేరేచేసే ప్రక్రియలో మాత్రమే 93 శాతం మార్కులు వచ్చాయి. మొత్తం 12,500 మార్కులకుగాను జిహెచ్‌ఎంసి 11,805 మార్కులు సాధించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ కూడా కంటోన్మెంట్ బోర్డుల కేటగిరీలో మొదటి ర్యాంక్ సాధించడం విశేషం. గురువారం ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ చేతుల మీదుగా మునిసిపల్ శాఖ కార్యదర్శి డాక్టర్ కె.ఇలంబర్తి, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి.కర్ణన్ అవార్డులు, ధృవీకరణ పత్రాలు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్(ఆరోగ్యం పారిశుద్ధ్యం) సిఎన్.రఘుప్రసాద్, ఘనవ్యర్థాల నిర్వహణ విభాగం ఎస్ఇ కోటేశ్వరరావు, ఇఇ శ్రీనివాస్‌రెడ్డి, ఎఎస్‌బిఎం యశశ్రీరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, పారిశుద్ధ్య కార్మికురాలు ఊర్మిళ పాల్గొన్నారు.

## జాన్కంపేట్‌లో 'చిరుత' కలకలం మేకపై దాడి



**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో చిరుత పులి సంచారం స్థానికంగా కలకలం రేపింది. బుధవారం రాత్రి జాన్కంపేట్ గ్రామ శివారులో వెల్మల హన్మండ్లు అనే రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలోని పశువుల పాకలో చిరుత పులి భీభత్సం సృష్టించింది. పశువల పాకలో ఉన్న మేకలపై దాడికి పాల్పడిన చిరుత, ఒక మేకను నోట కరుచుకొని వెళ్లిపోయింది. గురువారం ఉదయం పశువుల పాక వద్దకు వెళ్లిన యజమాని హన్మండ్లు పరిస్థితిని చూసి ఆందోళన చెందారు. సిసి కెమెరాలను పరిశీలించగా రాత్రి సమయంలో చిరుత పులి పశువుల పాకలోకి ప్రవేశించి మేకను ఎత్తుకెళ్లిన దృశ్యాలు రికార్డు అయ్యాయి. ఈ ఘటనపై యజమాని హన్మండ్లు అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. చిరుత పులి సంచారం నేపథ్యంలో పోచారం, జాన్కంపేట్ గ్రామ రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. ఈ ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## కారు–బైక్ ఢీకొని ఏడుగురు మృతి..ఇద్దరికి గాయాలు


**నాసిక్ :** మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో కారు–మోటార్‌సైకిల్‌ను ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు జంటలు, రెండేళ్ల బాలుడు మృతి చెందగా, ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని పోలీసులు గురువారం తెలిపారు. మృతులు బంధువులు అని, మరో బంధువు పుట్టినరోజు వేడుకలకు హాజరై కారులో సరసాలేకు తిరిగి వస్తుండగా బుధవారం రాత్రి దిండోరి పట్టణం సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

వాణి–దిండోరి రోడ్డులోని నర్సరీ సమీపంలో జరిగిన ఈ సంఘటన గురించి రాత్రి 11.57 గంటలకు పోలీసులకు సమాచారం అందిందని ఒక అధికారి తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునేసరికి, రెండు వాహనాలు రోడ్డు పక్కన ఉన్న చిన్న కాలువలో పడిపోయినట్లు అధికారి తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తుల్లో ముగ్గురు పురుషులు, అనేక మంది మహిళలు, ఒక చిన్నారి మరణించగా, మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. నాసిక్ నుండి వాణికి వెళ్తుండగా కారు ముందు టైర్లలో ఒకటి పగిలిపోవడంతో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి రోడ్డు పక్కన ఉన్న కాలువలో పడిపోయిందని అధికారి తెలిపారు. కారులో ఉన్నవారు వాహనం నుండి బయటకు రాలేకపోవడంతో నీటిలో మునిగి అక్కడికక్కడే మరణించారని ఆయన చెప్పారు. గాయపడిన ఇద్దరు మోటార్ సైకిల్ రైడర్లను నాసిక్‌లోని జిల్లా ఆసుపత్రిలో చేర్చామని, వారి పరిస్థితి మెరుగుపడుతోందని అధికారి తెలిపారు.

మృతులను దేవిదాస్ పండిట్ గంగుర్దే (28), ఆయన భార్య మనీషా దేవిదాస్ గంగుర్దే (23), వారి కుమారుడు భవేష్ దేవిదాస్ గంగుర్దే (2), ఉత్తమ్ ఏక్‌నాథ్ జాదవ్ (42), ఆయన భార్య అల్కా ఉత్తమ్ జాదవ్ (38), దత్తాత్రాయ్ నామ్‌దేవ్ వాగ్మారే (45), ఆయన భార్య అనుసయ దత్తాత్రాయ్ వాగ్మారే (40)గా గుర్తించారు. వీరందరూ దిండోరి తాలూకాలోని వివిధ గ్రామాలకు చెందినవారని పోలీసులు తెలిపారు. 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు మోటార్ సైకిల్ రైడర్లు నాసిక్‌లోని సత్పూర్‌లోని పింపాల్‌గావ్ నివాసితులు అని వారు తెలిపారు. ఈ ప్రమాదంపై దిండోరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భూఆక్రమణ కేసులో కుమారస్వామికి ఊరట

## కంటెంప్ట్‌లో పార్టీగా చేస్తూ జారీచేయబడిన ఉత్తర్వులపై 'సుప్రీం' స్టే



**న్యూఢిల్లీ :** కర్ణాటక గ్రామంలో పెద్దయెత్తున భూఆక్రమణకు పాల్పడినట్లు ఆరోపణ ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి, జెడిఎస్ నాయకుడు హెచ్‌డి.కుమారస్వామిని కోర్టు ధిక్కారణ కేసులో ఒక పార్టీగా చేస్తూ జారీచేయబడిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది.

ఏప్రిల్ 17న కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి.క ఉమారస్వామి దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రశాంత్ భూషణ్ ప్రాతినిథ్యం వహిస్తున్న 'సమాజ్ పరివర్తన్ సముదయ' అనే ఎన్‌జిఓకు ఒక నోటీస్ జారీచేయడాన్ని అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తులు జస్టిస్ పంకజ్ మిథల్ , ప్రసన్న బి.వరలేతో కూడిన డివిజన్ బెంచ్ పరిగణనలోనికి తీసుకుంది. బిడదిలోని కేతగహన హళ్లి అనే గ్రామంలో కుమారస్వామి, ఆయన కుటుంబ సభ్యులు పెద్ద యెత్తున భూ ఆక్రమణకు పాల్పడ్డారని ఎన్‌జిఓ ఆరోపించింది. 2020 జనవరి 14న డివిజన్ బెంచ్ జారీచేసిన ఉత్తర్వులను ఉల్లంఘించారనే ఆరోపణలపై హైకోర్టు ముందు ధిక్కార చర్యలు పెండింగ్‌లో ఉన్నాయని అత్యున్నత న్యాయస్థానం గుర్తించింది. '2014 ఆగష్టు 5న కర్నాటక లోకాయుక్త జారీచేసిన ఉత్తర్వులను ప్రభుత్వం మూడడు వారాలలోపు పాటిస్తుందని అడిషనల్ అడ్వకేట్ జనరల్ చేసిన ప్రకటన ఆధారంగా హైకోర్టు రిట్‌పిటిషన్‌లో పై ఉత్తర్వులను జారీచేసింది' అని డివిజన్ బెంచ్ తెలిపింది. ధర్మాసనం మాట్లాడుతూ లోకాయుక్త ఉత్తర్వు వివరణాత్మకమైన సంభాషణ స్వభావాన్ని కలిగి ఉందని, తర్వాత, లోకాయుక్త చివరికి 2021 మార్చి 3న ప్రొసీడింగ్స్‌ను ముగించిందని పేర్కొంది.

లోకాయుక్త మధ్యంతర ఉత్తర్వులపై అంబుడ్స్‌మన్ కేసు దాఖలు చేసిన తర్వాత కోర్టు ధిక్కార చర్యలు ఉండవని పేర్కొంటూ, కేంద్ర మంత్రి కుమారస్వామి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది సిఏ.సుందరం వాదనలను సుప్రీం కోర్టు నమోదుచేసుకుంది. 'రెండవ సమర్పణ ఏమిటంటే సంబంధిత సమయంలో పిటిషనర్ ధిక్కార చర్యలలో పార్టీ కాదు కానీ వారిపై తొలగింపు చర్యలు కూడా తీసుకున్నారు. కాబట్టి ఈ కోర్టు 2025 మే 28 నాటి ఉత్తర్వు, పిటిషనర్ దాఖలు చేసిన ధిక్కార చర్యల నుంచి తాను తొలగించబడ్డానని హైకోర్టు దృష్టికి తీసుకురావడానికి స్వేచ్ఛతో పిటిషనర్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటీషన్(ఎస్.ఎల్.పి)ను కొట్టివేసింది' అని బెంచ్ రికార్డు చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కుమారస్వామి హైకోర్టులో అప్లికేషన్ దాఖలు చేశారని, కానీ ప్రస్తుతం కొనసాగుతున్న కోర్టు ధిక్కారణ కేసులో ఆయన్ను ప్రతివాదిగా చేర్చారని న్యాయవాది సుందరం చెప్పారు. 'అతను ఇంప్లీడ్‌మెంట్ కోసం దాఖలు చేయలేదు కానీ ఈ కోర్టు ఆదేశించిన విధంగా కోర్టు దృష్టికి తీసుకువచ్చాడు. నోటీస్ జారీచేయండి' అని ధర్మాసనం ఆదేశించింది. నాయకుడి విజ్ఞప్తిపై ఏదైనా ప్రతిస్పందన ఉంటే నాలుగు వారాలలోగా దాఖలు చేయాలని బెంచ్ ఆదేశించింది. 'ఈలోగా ఏప్రిల్ 17, 2025నాటి ఇంపంగ్డ్ ఆర్డర్ ప్రభావం, అమలు నిలిపివేయబడుతుంది' అని అత్యున్నత న్యాయస్థానం జోడించింది. అయితే మంత్రి కుమారస్వామి విజ్ఞప్తిపై కర్ణాటక ప్రభుత్వం సహా ఇతర పార్టీలకు ధర్మాసనం నోటీసులు జారీచేయలేదు. కాగా రాష్ట్ర ప్రభుత్వం తర్వాత, ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసింది. ఇది ఆరోపణలకు మద్దతు ఇచ్చే ప్రాథమిక ఆధారాలను కనుగొన్నది. 2025 మార్చి 28న కుమారస్వామి తన పిటిషన్‌ను రద్దు చేయాలని అభ్యర్థిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు అతడి పిటిషన్‌ను కొట్టివేసి ఈవిషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించింది.



# జనరల్
STATE & REGIONAL NEWS

## మంత్రి ఉత్తమ్‌కు హైకోర్టులో ఊరట

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన అభియోగాల కేసుల్లో రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. మూడు వేర్వేరు కేసుల్లో ఒకదానిని కొట్టేయగా, మరో రెండు కేసులను విచారణ జరిపే కింది కోర్టులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది.
ప్రతివాదులకు నోటీసులు ఇచ్చి విచారణను ఈనెల 18కి వాయిదా వేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులను వెలువరించారు. 2019 హుజూర్‌నగర్ ఉపఎన్నికలప్పుడు తన భార్య పద్మావతికి మద్దతుగా అనుమతి లేకుండా రోడ్ షో జరిపారని, మఠంపల్లి చౌరస్తాలో భారీ జనసభలో మాట్లాడారంటూ నేరేడుచర్లలో, మఠంపల్లిలో మూడు కేసులను నమోదు అయ్యాయి.
వీటిని రద్దు చేయాలంటూ ఉత్తమ్ వేసిన పిటిషన్లను విచారించిన న్యాయమూర్తి, నేరేడుచర్లలో నమోదైన ఓ కేసు కొట్టివేశారు. మిగిలిన కేసుల్లో ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు.

# 'ఎస్కార్ట్' విధులను పటిష్ఠం చేయండి

### డిజిపి కార్యాలయంలో ఖైదీల భద్రతపై ఉన్నత స్థాయి సమావేశం
### పలు కీలక సూచనలు జారీ చేసిన అదనపు డిజిపి మహేష్ భగవత్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేసు విచారణ నిమిత్తం ఖైదీలను జైలు నుంచి కోర్టుకు తీసుకు వచ్చిపోయే సమయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్కార్ట్ విధానాన్ని మరింత పటిష్టపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ భగవత్ తెలిపారు. డిజిపి కార్యాలయంలో గురువారం ఖైదీల భద్రతపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జైళ్ల శాఖ ఐజి డి.శ్రీనివాస్, ఎఎఆర్ సిపిఎల్ ఉన్నతాధికారులు, సిఎఆర్ డిసిపి రక్షిత కె.మూర్తి, అదనపు ఐజి రమణకుమార్‌లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో అధికారులను ఉద్దేశించి ఖైదీలకు ఇస్తున్న ఎస్కార్ట్ విధానంపై దిశానిర్దేశాలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖైదీలను ఆయా కోర్టులకు తీసుకురావడం, తీసుకుపోవడంతో ఖైదీల భద్రతపై ఎస్కార్ట్ పోలీసులు మరింత దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. తెలంగాణలో జైళ్లలో ఖైదీల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో ఖైదీలను సమయానికి సురక్షితంగా కోర్టులకు తీసుకెళ్లడం పెద్ద సవాలైపోయిందన్నారు. ఈ నేపథ్యంలోనే ఉన్నతస్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రయాణ సమయంలో ఎస్కార్ట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ, తటస్థ మధ్యాహ్న భోజనం, అనివార్య ఆధారాలు, రహదారి నియంత్రణపై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భద్రత కోసం తగినంత సంఖ్యలో అధికారులను ఏర్పాటు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా ఖైదీల ఎస్కార్ట్ వ్యవస్థను మెరుగుపరచడం లక్ష్యంగా సిబ్బందికి అధికారులు తగు సూచనలు ఇవ్వాలని అన్నారు. అధికారులు ఇతర రాష్ట్రాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని, ఎస్కార్ట్ అభ్యర్థనల కోసం రేడియో సందేశాలు కనీసం ఒక వారం ముందుగానే పంపించాలని ఆదేశించారు. అలా చేయడం వల్ల తగిన భద్రత తీసుకునేందుకు ఎస్కార్ట్‌కు సమయం, అంచనా ఉంటుందన్నారు. ఆయా విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడంతో పాటు అదనపు డిజిపి, సిఎఆర్, జైళ్లు, కోర్టు అనుసంధానం చేస్తూ, సంబంధిత యూనిట్ల అధికారులతో కూడిన ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని మహేష్ భగవత్ సూచించారు. జిల్లా వెలుపల ఖైదీ ఎస్కార్ట్ సిబ్బంది తక్కువగా ఉండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, ఎస్కార్ట్ సేవలను మెరుగుపరచడానికి సిబ్బంది సంఖ్యను పెంచాలన్నారు. అధికారులు బాధ్యతతో ఎస్కార్ట్ విధులకు నియమించాలని చెప్పారు. ఎస్కార్ట్ సమయంలో ఖైదీ తప్పించుకున్న ఏవైనా సంఘటనలలో బిఎన్ఎస్ 224, ఐపిసి సెక్షన్లు 261, 262 కింద కేసులు నమోదు చేయాలని చెప్పారు. ముఖ్యంగా గణేష్ పండుగ, స్థానిక సంస్థల ఎన్నికలు వంటి రాబోయే ప్రజా కార్యక్రమాల దృష్ట్యా బందోబస్తుకు వెళ్లాల్సి ఉంటున్న నేపథ్యంలో .. ఖైదీల విచారణ కోసం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు జిల్లా జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌లతో సంప్రదింపులు జరపాలని సూచించారు.

### హైదరాబాద్ నుండి రాజస్థాన్‌కు రైలు
# కేంద్ర రైల్వే మంత్రి గ్రీన్ సిగ్నల్

### ప్రతిపాదనలను అధ్యయనం చేయాలని అధికారులకు ఆదేశం





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ నుండి రాజస్థాన్‌కు రోజువారీ డైరెక్ట్ రైలుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గ్రీన్ సిగ్నల్ తెలిపారు. రాజస్థానీ కమ్యూనిటీకి చెందిన వివిధ సంఘాల నేతలు గురువారం న్యూ ఢిల్లీలో అశ్విని వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. దీనిపై ఆయన స్పదిస్తూ ఈ రైలు ప్రారంభిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈమేరకు రైలు సౌకర్యం గురించి అధ్యయనం చేయాలని అధికారులను వెంటనే ఆదేశించారు. హైదరాబాద్ నుండి జోధ్‌పూర్‌కు నాందేడ్ అకోలా, ఖాండ్వా, భోపాల్, ఉజ్జయిని, రత్లం, అజ్మీర్ మార్గం ద్వారా ప్రత్యామ్నాయ మార్గంలో రోజువారీ రైలు సర్వీసును నడపడానికి సాధ్యాసాధ్యాలను వెంటనే పరిశీలించాలని సంబంధిత జోనల్ రైల్వేల (సెంట్రల్ రైల్వే, వెస్ట్ సెంట్రల్ రైల్వే, నార్త్ వెస్టర్న్ రైల్వే, వెస్టర్న్ రైల్వే) అధికారులను ఆదేశించారు. అశ్విని వైష్ణవ్‌ను కలిసినవారిలో హైదరాబాద్ కిరాణా మర్చంట్ అసోసియేషన్, మహేశ్వరి సమాజ్ హైదరాబాద్ సికింద్రాబాద్, కుమావత్ సమాజ్ తెలంగాణ, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహేశ్వరి సభ, అఖిల భారతవర్షియ మహేశ్వరి మహాసభ మరియు హైదరాబాద్ సికింద్రాబాద్ మహేశ్వరి సభకు చెందిన నేతలు ఉన్నారు.

### రైల్వే మ్యానుఫ్యాక్చర్ యూనిట్‌ను సందర్శించిన జిఎం

కాజీపేట్‌లోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనుల పురోగతిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తనిఖీ చేసి సమీక్షించారు. ఈ తనిఖీలో సికింద్రాబాద్ డివిజన్లోని డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్ ఇతర ఉన్నతాధికారులు ఆయన వెంట ఉన్నారు.
సంబంధిత అధికారులు పనుల పురోగతిపై సమగ్ర నివేదికను జనరల్ మేనేజర్‌కు వివరించారు. ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తి చేసేలా పనులను మరింత వేగవంతంగా కొనసాగించాలని జనరల్ మేనేజర్ డివిజన్ అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను కూడా పరిశీలిస్తూ అన్ని భద్రతా మార్గదర్శకాలు, విధానాలు తప్పకుండా పాటించేలా సూపర్ వైజర్లు అధికారులు నిర్ధారించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేటలో వరంగల్ పశ్చిమ ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను కలిసి, తన ప్రాంతానికి సంబంధించిన రైలు అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించిన విజ్ఞాపనను సమర్పించారు. ఈ తనిఖీ సమయంలో జనరల్ మేనేజర్ వివిధ ప్రజా ప్రతినిధుల నుండి కూడా విజ్ఞాపనలను స్వీకరించారు.

## పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి

### సిఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన (రెన్యూవబుల్ ఎనర్జీ) కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు (సిపిఎస్‌యు)లు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్), నేవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎల్‌సిఎల్), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు (పిఎస్‌పి), బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బిఇఎస్ఎస్) వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తన లేఖలో తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించనున్నాయన్నారు.

## డ్రగ్స్ కేసు విచారణ ఉన్నట్టు ఆధారాలు చూపిస్తారా? : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డ్రగ్స్ కేసులో తనపైన విచారణ జరుగుతుందని సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆధారం ఏమిటో చెప్పాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి. రామారావు డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఉంటే బయటపెట్టాలన్నారు. సిఎం తనపై చేసిన నిరాధార ఆరోపణలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, లేదంటే పర్యావసనాలు ఎదుర్కోవల్సి వస్తుందని కెటిఆర్ హెచ్చరించారు. కేవలం చట్టం పరిధి,న్యాయస్థానాల పరిధి నుంచి తప్పించుకునేందుకు సిఎం చిట్‌చాట్‌ల పేరుతో దొంగచాటు మాటలు మాట్లాడుతున్నారని కెటిఆర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి చేసిన అసత్యమైన,దురుద్దేశపూర్వక నిందలకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.

## కాల్పుల కేసు నిందితుడికి ముందస్తు బెయిల్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** స్థానిక గచ్చిబౌలిలో ప్రిజం పబ్‌లో కాల్పుల సంఘటన కేసులోని 3 నిందితుడైన రామేంద్రకుమార్ రవికి హైకోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. కాల్పులు జరిపిన బాతుల ప్రభాకర్‌కు ఆయుధాలను సరఫరా చేశారంటూ నమోదైన కేసులో అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలన్న ఆయన పిటిషన్‌ను జస్టిస్ శ్రీనివాస్ రావు విచారించారు.రూ.50 వేల వ్యక్తిగత బాండ్‌తోపాటు అంతే మొత్తానికి రెండు పూచీకత్తులు, 4 వారాలపాటు ప్రతి సోమవారం పోలీసు స్టేషన్‌లో హాజరుకావాలన్నారు. దర్యాప్తునకు సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయరాదని షరతులు విధించారు

## కెటిఆర్ కేసులో నోటీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నల్లగొండ జిల్లా నకిరేకల్ పీఎస్‌లో బీఆర్ఎస్ అగ్రనేత కేటీ రామారావుపై నమోదైన కేసులో ప్రతివాదులైన పోలీసులకు ఫిర్యాదుదారులకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది. సాక్షుల వాంగ్మూలాలను అందజేయాలని పోలీసులను ఆదేశించింది. నకిరేకల్‌లో పదో తరగతి తెలుగు ప్రశ్నపత్రం పేపర్ లీక్ అయిందంటూ సోషల్ మీడియాలో కేటీఆర్ తప్పుడు ప్రచారం చేశారని నకిరేకల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ రజిత చేసిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసును కేటీఆర్ హైకోర్టులో సవాల్ చేశారు. మాస్ కాపీయింగ్ నిందితులతో తనకు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ఎక్స్'లో పోస్టు చేశారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. దీనిపై కేటీఆర్ లాయర్ స్పందిస్తూ, టీవీ చానల్‌లో వచ్చిన వార్తను మాత్రమే సోషల్ మీడియాలో పోస్టు చేశారని, అవి వ్యక్తిగత వ్యాఖ్యలు కావన్నారు. విచారణ ఆగస్టు 5కి వాయిదా పడింది.

## ఒఎంసి లీజు కీలకపాత్రధారి శ్రీలక్ష్మి
### హైకోర్టులో సిబిఐ వాదన

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఒఎంసికి లీజులు మంజూరులో నాటౌ పరిశ్రమల శాఖ కార్యదర్శి, ఐఎఎస్ ఆఫీసర్ వై.శ్రీలక్ష్మి కీలక పాత్ర అని సిబిఐ హైకోర్టులో వాదించింది. ఓఎంసీ కేసులో డిశ్చార్జి పిటిషన్‌ను సిబిఐ కోర్టు కొట్టివేయడాన్ని సవాలు చేస్తూ శ్రీలక్ష్మి వేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ గురువారం విచారించారు. ఆమె పిటిషన్‌ను కొట్టేయాలని సీబీఐ వాదించింది. ముడుపులు తీసుకున్నట్లుగా ఆమెపై ఆధారాలు ఉన్నాయని చెప్పింది వాదనలు శుక్రవారం కొనసాగుతాయి.

## యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా శ్యాం కోశీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా పి.శ్యాం కోశీ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఈ పదవిలో ఆయనను నియమిస్తూ కేంద్రం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్ కోల్‌కత హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఇదిలా ఉండగా, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ శనివారం బాధ్యతలు స్వీకరించనున్నారు. అప్పటివరకు జస్టిస్ పి.శ్యాం కోశీ యాక్టింగ్ సీజేగా విధులు నిర్వహిస్తారు.

# ఎన్నికల కోసమే కాంగ్రెస్ హడావిడి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ హడావిడి చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గడిచిన 19 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. బిజెపి కిసాన్ మోర్చా పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ రైతుల సమస్యల గురించి పట్టించుకోలేదన్నారు. ధరణిని భూ భారతిగా మార్చిన ప్రభుత్వం, రైతులకు ఉపశమనంగా మారాల్సిన ఈ వ్యవస్థను సమస్యల కూపంగా మార్చిందని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో రైతులకు జరుగుతున్న లాభ నష్టాలపై కిసాన్ మోర్చా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తుందన్నారు. రైతు భరోసాను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతో మార్కెటింగ్ రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర పెంచిందన్నారు. యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. వాస్తవానికి రబీ సీజన్ కోసం అవసరమైన 9.5 లక్షల మెట్రిక్ టన్నులకు బదులుగా, కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా యూరియాను రాష్ట్రానికి పంపిణీ చేసిందన్నారు. అనంతరం కిసాన్ మోర్చా కార్యవర్గం రాంచందర్ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడకు చెందిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు దైద రవి రాంచందర్‌రావు సమక్షంలో బిజెపిలో చేరారు.



## సచివాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.

## బనకచర్ల విషయంలో సిఎం రేవంత్‌రెడ్డివి పచ్చి అబద్ధాలు
### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బనకచర్ల ప్రాజెక్ట్‌పైన పచ్చి అబద్దాలు మాట్లాడిన రేవంత్ రెడ్డికి సిఎం పదవిలో కొనసాగే అర్హత లేదని బిఆర్ఎస్ మాజీ మంత్రి జి.జగదీష్ రెడ్డి అన్నారు. బిజెపి నాయకులు కూడా చంద్రబాబుకు వంత పాడుతూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు సహాయకులు రాసిచ్చిన స్క్రిప్టును సిఎం రేవంత్ చదువుతున్నారన్నారు. నీళ్ల విషయంలో రేవంత్ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక్కొక్క హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం ఎపికి దారాదత్తం చేస్తోందని, కెసిఆర్ ఏ నీటి కోసమైతే పోరాడారో ఆ నీళ్లనే సిఎం రేవంత్ రెడ్డి ఎపికి కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్ఎలు ఎన్.భాస్కర్ రావు ,గాదరి కిషోర్ కుమార్ ,బి ఆర్ఎస్ నేతలు ఒంటెద్దు నరసింహా రెడ్డి ,నంద్యాల దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

**జనజీవన స్రవంతిలో కలిసిన**
# మావోయిస్టుకు పునరావాస ఫలితాలు

### 45 ఏండ్ల అజ్ఞాతం వీడిన సీనియర్ మావోయిస్టు నాయకుడు, గద్దర్ సమకాలికుడు మాల సంజీవ్,అతని భార్య దీనా
### ఎల్బీనగర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ(ఎంఎల్) మావోయిస్ట్ ఉద్యమాన్ని వదిలి జన జీవన స్రవంతిలోకి వచ్చిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకం కింద లభించే ఫలితాలను అందచేస్తామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పిలుపునిచ్చారు. గత 45 ఏండ్లుగా అజ్ఞాతంలో ఉన్న సీనియర్ మావోయిస్టు నాయకుడు,గద్దర్ సమకాలికుడు,డికెఎస్‌జడ్ సి సెక్రటేరియట్ మెంబర్ (ఎస్ సిఎం) మాల సంజీవ్,అతని భార్య స్టేట్ కమిటీ మెంబర్ (ఎస్‌సిఎం) దీనాలతో కలిసి జన జీవన స్రవంతిలో కలిసినట్లు సుధీర్ బాబు గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ క్యాంప్ కార్యాలయంలో లొంగిపోయిన మావోయిస్టులతో మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా సిపి సుధీర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ మావోయిస్టు పార్టీ పట్ల అవలంబిస్తున్న సమగ్రమైన విధానానికి ఒక నైతిక విజయంగా భావిస్తున్నామని తెలిపారు.నాలుగు దశాబ్దాలపాటు సిపిఐ మావోయిస్టులో పనిచేసి జన జీవన స్రవంతిలోకి వచ్చిన సీనియర్ మావోయిస్టు నాయకులు మాల సంజీవ్ అలియాస్ దాదా, ఎస్ సిఎం అయిన అతని భార్య పెరుగుల పార్వతి బొంతల పార్వతి అలియాస్ దీనాల మాదిరిగానే అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన ఇతర మావోయిస్టులు కూడా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. అందుకోసం పోరు వద్దు!! ఊరు ముద్దు!! అనే పిలుపుని పునరుద్ధాటిస్తున్నామని రాచకొండ సిపి సుధీర్ బాబు చెప్పారు.

# 12 గంటల బంద్


- బిహార్‌లో కాలేజీ విద్యార్థిని ఆత్మహత్యకు నిరసనగా వీధుల్లోకి వచ్చిన ప్రతిపక్ష పార్టీలు
- స్తంభించిన జనజీవనం, రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం



**భువనేశ్వర్ :** లైంగిక వేధింపుల కేసులో న్యాయం జరగకపోవడంతో ఒడిశాలో గురువారం ప్రతిపక్ష కాంగ్రెస్, మరో ఏడు రాజకీయ పార్టీలు 12 గంటల బంద్ పాటు బంద్ చేపట్టాయి. దీంతో సాధారణ జీవితం స్తంభించింది. బంద్ కారణంగా రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి హింస లేదా అవాంఛనీయ ఘటనలు జరిగినట్లు నివేదికలు రాలేదని హోం శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. బంద్ ఎక్కువగా రవాణా, వ్యాపార రంగాలను ప్రభావితం చేసిందన్నారు. గనుల నుండి బొగ్గు, ఖనిజ రవాణాపై బంద్ ప్రభావం తీవ్రంగా పడగా, అంగుల్‌లోని నాల్కో, రూర్కెలాలోని రూర్కెలా స్టీల్ ప్లాంట్, ఇతర ప్రదేశాల్లోని ప్రధాన పరిశ్రమలలో కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగాయన్నారు. భువనేశ్వర్, కటక్, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయి. అయితే కొన్ని చోట్ల రైల్వే ట్రాక్‌లపై పికెటింగ్ కారణంగా రైలు సేవలు ప్రభావితమయ్యాయి. పోలీసులు నిరసనకారులను ట్రాక్‌ల నుండి తొలగించిన తర్వాత తెల్లవారుజామున నిలిపివేసిన కొన్ని రైళ్లు తిరిగి కార్యకలాపాలు ప్రారంభించినట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. నిరసన ప్రదర్శనల కారణంగా ఉదయం 6 గంటల నుండి అనేక రైళ్లు ఆలస్యంగా నడిచాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రదేశాలలో మార్కెట్లు, పాఠశాలలు, వ్యాపార సంస్థలు మూసివేశారు. అయితే, అంబులెన్స్‌లు, ఆసుపత్రులు, మిల్క్ పార్లర్లు వంటి ముఖ్యమైన సేవల కార్యకలాపాలపై ఎటువంటి ప్రతికూల ప్రభావం లేదు. బాలాసోర్‌లో మరణించిన కళాశాల బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, రాష్ట్ర రాజధానిలోని అనేక ప్రధాన రహదారులపై నిరసనకారులు దిగ్బంధనాలు నిర్వహించారు. కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐఎం (ఎంఎల్), ఫార్వర్డ్ బ్లాక్, ఆర్‌జెడి, ఎస్‌పి, ఎన్‌సిపి నాయకులు బంద్‌ను విజయ వంతం చేయడానికి తమ పార్టీ జెండాలను పట్టుకుని వీధుల్లోకి వచ్చారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి నివాసం సమీపంలో భద్రతా సిబ్బంది, కాంగ్రెస్ మద్దతుదారుల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు అదుపులోకి తీసుకున్న నిరసనకారులలో ఒపిసిసి అధ్యక్షుడు భక్త చరణ్ దాస్, పార్టీ ఒడిశా ఇన్‌చార్జ్ అజయ్ కుమార్ లల్లు కూడా ఉన్నారని వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఒడిశాలో మహిళలు సురక్షితంగా లేనందున బంద్‌కు మద్దతు ఇవ్వాలని తాము ప్రజలను అభ్యర్థిస్తున్నామని కాంగ్రెస్ శాసనసభా పార్టీ (సిఎల్‌పి) నాయకుడు రామ చంద్ర కదమ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రతిరోజూ 15 మంది మహిళలు, బాలికలు అత్యాచారానికి గురవుతున్నారని, ప్రభుత్వం ఇలాంటి ఘటనలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. భువనేశ్వర్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా జరిగిందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్లలో పికెటింగ్ నిర్వహించామన్నారు. అయితే బస్టాండ్‌లు, రైలు స్టేషన్‌లలో చిక్కుకున్న ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యం గురించి అడిగినప్పుడు, దాస్ మాట్లాడుతూ, తాము ప్రజలతో ఉన్నామని, వారు సహకరించాలని కోరారు. అత్యవసర అవసరాలు ఉన్నవారిని వెళ్లేందుకు అనుమతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఒడిశా ఇన్‌చార్జ్ అజయ్ కుమార్ లల్లు, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా రాష్ట్ర రాజధానిలో పార్టీ జెండాలను పట్టుకుని బంద్‌లో పాల్గొన్నారు. వ్యాపారవేత్తలు, ట్రేడ్ యూనియన్లు, పెట్రోల్ పంప్ కార్మికులు వంటి అన్ని వర్గాల ప్రజలు బంద్‌కు మద్దతు తెలిపారని లల్లు పేర్కొన్నారు. కాలేజీ విద్యార్థినిది ఆత్మహత్య కాదని, సంస్థాగత హత్య అని, మాఝి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందని లల్లు అన్నారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి సురేష్ పాణిగ్రాహి ఈ ఘటనపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం హయాంలో పరిస్థితులు చేయి దాటిపోతున్నందున తాము వీధుల్లోకి రావాల్సి వచ్చిందని, న్యాయం చేయాలని బాధితురాలు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, అందువల్ల ఇప్పుడు ఒడిశా ప్రజలు బంద్‌ను అమలు చేస్తున్నారు. బంద్‌కు మద్దతుగా, ఒడిశా పెట్రోలియం డీలర్ల సంఘం ముందు జాగ్రత్త చర్యగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఇంధన బంకులను ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మూసివేసింది. బంద్ దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం భద్రతను కట్టుదిట్టం చేసింది.

## సూక్ష్మ సేద్యం పరికరాలు పంపిణీ

**ప్రజాపక్షం/దేవరకొండ** : పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ ఏర్పాటు చేసిన సూక్ష్మ సేద్య పరికరాలు (పైపులు, స్ప్రింకర్లు) పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, మంజూరు అయిన 18 మంది లబ్దిదారులకు 18 సెట్ల సూక్ష్మ సేద్యం పరికరాలు (పైపులు, స్ప్రింకర్లు) లను దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కాంగ్రెస్ ఏర్పడిన తర్వాత ప్రజా పాలనలో భాగంగా వ్యవసాయం, విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రైతులు స్ప్రింకర్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఇప్పటి వరకు జిల్లాలో దేవరకొండ నియోజకవర్గానికి 900సెట్లు పంపిణి చేయడం జరిగిందన్నారు.



## నేడు సాగర్‌కు డిప్యూటీ సీఎం భట్టి

### ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పరిశీలన

**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం నాగార్జునసాగర్ లో పర్యటించనున్నారు. ఉదయం 8.30 నిమిషాలకు బేగంపేట్ ప్రజా భవన్ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి 11.30 నిమిషాలకు నాగార్జున సాగర్ చేరుకొని అక్కడ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి కాసేపు ముఖ్య నాయకులను అధికారులతో సమావేశమవుతారు.ఆ తరువాత 11.35నుండి 12.05 నిమిషాల వరకు నాగార్జున సాగర్ ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించి పరిశీలిస్తారు 12.05 నుండి 1.00 వరకు అక్కడ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సంబంధించి ఏర్పాటుచేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను తిలకించిన తర్వాత స్థానిక విజయ విహార్ అతిథి గృహం చేరుకుంటారు. అక్కడ కాసేపు విరామం తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ ప్రజా భవన్ కు బయలుదేరుతారు.





## అగ్నిమాపక కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో అగ్నిమాపక కేంద్ర కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంత రావు ప్రారంభించారు. అగ్నిమాపక పోలీసులు అందజేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆ తర్వాత అగ్నిమాపక వాహనాలను, పనిముట్లు, పరికరాలు, మిషన్లను పరిశీలించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగిన విపత్తులు ఎదురైనా మొదటగా స్పందించే శాఖ అగ్నిమాపక శాఖ, ఈ అగ్నిమాపక శాఖ ఉన్న పేరును 2009లో రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక శాఖగా పేరు మార్చారని. ఇటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఇలాంటి భవనాన్ని డొనేట్ చేసిన పలు సంస్థలకు అభినందనలు తెలిపారు. తమ సంస్థ సంపాదించిన దాంట్లో విపత్తుల సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే వారికి ఇలాంటి భవనం నిర్మించి ఇవ్వడం సంతోషకరమన్నారు.

## త్వరితగతిన 'డబుల్' నిర్మాణం

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/యాదాద్రి** : 2బిహెచ్‌కె (డబల్ బెడ్ రూమ్) ఇళ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం భువనగిరి మండలంలోని సింగన్నగూడెంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిలో ఉన్న పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పైప్ లైన్లు త్వరగా పూర్తిచేసి ప్రతి ఇంటికి కనెక్షన్లు ఇచ్చి నీటి సరఫరా అయ్యేలా చూడాలన్నారు. కరెంటు స్తంభాలకు కనెక్షన్లు ఇచ్చి ప్రతి ఇంటికి త్వరగా విద్యుత్ వచ్చేలా చూడాలన్నారు. డ్రైనేజీ, తదితర సంబంధిత పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగంలోకి తేవాలన్నారు. అనంతరం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేసే విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. టీచర్లు చెప్పేది అర్థమవుతుందా అని అడిగి, అర్థం కాకపోతే ఒకటికి రెండు సార్లు చదివి అర్థం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లౌడ్ రీడ్ తో బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## పురుగుల మందు డబ్బాతో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఓ బ్యాంక్ ఉద్యోగి తమ భూమిని ఆక్రమిస్తున్నాడంటూ బాధితులు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం పురుగుల మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామ శివారులోని సర్వే నెం.158, 153లోని ప్రభుత్వ భూమిలో ఏండ్ల తరబడి తాము కబ్జాలో ఉన్నామని, ఆ భూమిపై గతంలో మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో తమకు పట్టాలు కూడా వచ్చాయన్నారు. కాగా తమ పక్కన ఉన్న భూమిని కొనుగోలు చేసిన బ్యాంక్ ఉద్యోగి రామకోటి తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ రాత్రివేళల్లో యంత్రాల సాయంతో సరిహద్దులు కబ్జా చేస్తున్నాడంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అడవిదేవులపల్లి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ కబ్జాదారునికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని, తమకు ఎలాంటి సమాచారం లేకుండా సర్వే చేసి రామకోటికి అనుకూలంగా రిపోర్ట్ ఇస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్ పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఉత్సాహవంతులైన వారినే ఎన్నుకోవాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : వచ్చే కార్యవర్గ ఎన్నికల్లో సంఘ అభివృద్ధికి కృషి చేసే ఉత్సాహవంతులైన వారినే ఎన్నుకోవాలని రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యనిర్వాహక సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ మారిన బైలా ప్రకారం సంఘ ఆశయాలు,లక్ష్యాల సాధనకు కృషి చేయడం ప్రతి ప్రాథమిక సభ్యుని బాధ్యత అని గుర్తు చేశారు. హెల్త్ కార్డుల ద్వారా ఉచిత వైద్య సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.భవన కమిటీ అధ్యక్షులు గాయం నారాయణ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులోసంఘ పటిష్ట నిర్మాణానికి జిల్లాలోని సంఘ భాద్యులు కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి జె శ్రీశైలం కార్యదర్శి నివేది క కోశాధికారి మోహన్ రెడ్డి లు ఆర్థిక నివేదిక సమర్పించారు . ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు జి. వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు యన్. రంగయ్య,సహా అధ్యక్షులు మోహన్‌రావు,ఉపాధ్యక్షులుఆంజనేయులు,కృష్ణయ్య,కార్యదర్శులు నారాయణ రెడ్డి,హుస్సేన్ పిచ్చి రెడ్డి సంయుక్త కార్యదర్శులు సంతోష్ రెడ్డి,యాదగిరి,వెంకట్ రెడ్డి ప్రచార కార్యదర్శి మందడి శంకర్ రెడ్డి మరియు మండల అధ్యక్షు కార్యదర్శులు సత్యం,వాసుదేవ్ పాల్గొన్నారు.




## ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే ఉద్యోగం నుండి తొలగిస్తాం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక

### ఇకపై సంక్షేమ వసతి గృహాలలో ఫేస్ రికగ్నేషన్ యాప్ అమలు



**ప్రజాపక్షం/నల్లగొండ** : ఇక పై జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో ఫేస్ రికగ్నిషన్ యాప్ ను అమలు చేస్తామని, వార్డెన్లు ఫేస్ రికగ్నిషన్ యాప్‌లో రానట్లయితే అలాంటి వారి జీతాన్ని నిలిపివేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత ఉద్యోగులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించేందుకు వెనకాడబోమని హెచ్చరించారు.గురువారం ఆమె ఉదయాదిత్య భవన్‌లో అన్ని సంక్షేమ శాఖల అధికారులు,ప్రిన్సిపాల్ లు, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు.హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా వార్డెన్లు వారిని సొంత పిల్లలుగా చూడాలని ,ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో పేద పిల్లలే ఉంటారని, ధనవంతుల పిల్లలైన పేద పిల్లలైనా ఒకటే అనే భావనతో సంక్షేమ వసతి గృహాల అధికారుల పనిచేయాలన్నారు. వార్డెన్లు తప్పనిసరిగా జాబ్ చార్ట్ పాటించాలని ,ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఉదయం నుండి రాత్రి వరకు హాస్టల్ లో ఉండాలని, కార్య స్థానాలలో నివసించాలని, తప్పనిసరిగా మెనూ పాటించాలని, సంబంధిత రీజినల్ కోఆర్డినేటర్లు జిల్లాలో విస్తృతంగా పర్యటించి పాఠశాలలను, కళాశాలలను తనిఖీ చేయాలని ఫేస్ రికగ్నిషన్ యాప్ లో అందుబాటులో లేకుంటే తప్పనిసరిగా వారి జీవితాన్ని నిలిపివేస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్‌డిఓలు అశోక్ రెడ్డి, శ్రీదేవి ,రమణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆయా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, డీఈవో బిక్షపతి ,ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు సన్మానం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మొదటిసారిగా యాదగిరిగుట్టలో ఫైర్ స్టేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా వారిని సిపిఐ జిల్లా నాయకులు మండల నాయకులు కలిసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ చెక్క వెంకటేష్, జిల్లా సమితి సభ్యులు శ్రీధర్, మండల కార్యదర్శిలు కల్లెపెల్లి మహేందర్, సభ్యులు చిగుర్ల లింగం, అనెపు వెంకట్, గాదగాని మాణిక్యం, అనమైన వెంకటేష్, సలిగంజి వీరస్వామి, దాసరి లక్ష్మ య్య, ఎలగందుల అంజయ్య, బండి శ్రీశైలం, ఏఐవైఎఫ్ నాయకులు సునీల్ కుమార్, ఏఐటియుసి నాయకులు శ్యామల శోభన్ బాబు, ఒగ్గు కరుణాకర్, ఆరే పుష్ప, గోపగాని రాజు, ముక్కెర్ల పెంటయ్య, పాకాలపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 23న విద్యాసంస్థల బంద్




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 23న ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు,జూనియర్ కళాశాల విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు ముదిగొండ మురళీకృష్ణ, పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ,పిడిఎస్‌యు,ఏఐఎఫ్‌డిఎస్ తదితర సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యారంగ పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో పెనం లోంచి పోయిన పద్ద చందంగా మారిందని ఎద్దేవా చేశారు. ఒకవైపు ప్రభుత్వ బడులలో సౌకర్యాల లేమి, మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి పవన్, ఏఐఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి కాశి,ఏఐఎస్ఎఫ్ నాయకులు సూర్య తేజ, ఎండి సోయల్, లోకేష్, రాజు, ప్రభాస్, మధు, నవ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం

### కోదాడ ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



**ప్రజాపక్షం/కోదాడ:** వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. గురువారం ఉదయం కోదాడ పట్టణంలోని 30 పడకల ప్రభుత్వవైద్యశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఓపి రిజిస్టర్‌ను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గైనకాలజిస్టు పద్మావతి లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిని పరిశీలనకు వచ్చిన ప్రతిసారి గైనకాలజిస్టు విధులలో కనిపించడంలేదని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథను నివేదిక సమర్పించాల్సిందిగా కలెక్టర్ అదేశించారు. ఔషదాల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అన్ని రకాల పెషెంట్లకు మందులు అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రసూతి గదిలో సాధారణ ప్రసవాలు ఎన్ని జరిగాయని డ్యూటీ డాక్టర్ వైష్ణవిని అడిగి తెలుసుకున్నారు. అక్కడ సాధారణ ప్రసవం అయిన రెడ్లకుంట గ్రామానికి చెందిన ముత్యాల శీరిషతో కలెక్టర్ మాట్లాడారు. డాక్టర్లు వైద్యం సరిగా నిర్వహిస్తున్నారా, సకాలంలో మందులు అందజేశారా, పుట్టిన బాబుకు వ్యాక్సినేషన్ చేశారా లేదా అని శీరిషను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుండి కొత్తగా ఏర్పాటు చేసిన సిటిస్కాన్ రూమ్‌ను పరిశీలించారు. కొత్త బ్లాక్ కోసం జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు అదేశించారు. లేఅవుట్‌ను పరిశీలించి వారానికి ఒకసారి జరుగుతున్న పనుల నివేదికను సమర్పించాలని కలెక్టర్ అధికారులకు అదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, రోగులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యానారాయణ, తహసిల్దార్ వాజీద్‌అలీ, డిసిహెచ్ఎస్ ఎస్.వెంకటేశ్వర్లు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రామాణిక పౌష్టికాహారం : ఆర్‌డిఓ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పాఠశాల విద్యార్థులకు ప్రామాణిక పౌష్టికాహారాన్ని అందించాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. గురువారం ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలనలో భాగంగా పోచంపల్లి పట్టణంలోని సాయి నగర్ కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించిన ఆయన స్థానిక జిల్లా పరిషత్ బాలికల, బాలుర పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. స్టోర్ రూమ్‌లోని బియ్యం వంట సరుకులు వంటగదిని వండిన ఆహారం కూరలను సాంబారును పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని విద్యార్థుల సంఖ్య కనుగుణంగా వండిన ఆహారాలను పరిశీలించారు. పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆహారం నాణ్యతలో పోషకాహారం విషయంలో బాధ్యతగా ఉండాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఉపాధ్యాయులను కోరారు. నిర్వాహకులు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. కాగా అధికారులతో సమావేశాన్ని నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం విధించిన గడువు లోపల పూర్తిచేసి లబ్ధిదారులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకుమున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దారు నాగేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి ప్రభాకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆయన వెంట ఉన్నారు.

## పల్లె నర్సింహ్మాను సన్మానించిన ఎమ్మెల్యే బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులుగా నియమించిన ప్రముఖ ప్రజా కళాకారుడు, రచయిత పల్లె నర్సింహాను గురువారం దేవరకొండలో ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ శాలువాతో సత్కరించారు. దేవరకొండ మండలం పటమటిపల్లి గ్రామానికి చెందిన పల్లె నర్సింహాను సాంస్కృతిక సలహా మండలి సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం సంతోషకరమని పల్లె నర్సింహాను అభినందించారు. తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహాను ప్రభుత్వం గుర్తించడం మంచి పరిణామం అని కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంఎల్ఏ బాలునాయక్ అన్నారు. అనంతరం పల్లె నర్సింహా మాట్లాడుతూ సలహా మండలి సభ్యులుగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వంకు దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్‌కు, సిపిఐ నాయకులు, ప్రజా సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజానాట్యమండలి కళాకారులు రాములు, భారీములు పాల్గొన్నారు.

## ప్రతి గల్లీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రతిగల్లీ పరిశుభ్రంగా ఉండేలా మున్సిపాలిటి చర్యలు తీసుకుంటుందని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. గురువారం 40వ వార్డులో 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆ వార్డులోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం, మౌళిక సదుపాయల మెరుగుదలపై అధికారులు సమగ్రంగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వార్డు స్థాయిలోవచ్చే సూచనల, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. వర్షకాల నేపథ్యంలో దోమల నియంత్రణ, వ్యర్థాల నివారణ, డ్రైనేజీ ప్రక్షాళనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

**ప్రజాపక్షం/మునగాల:** కెజిబివి విద్యార్థులు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిత్వ వికాస నిపుణురాలు యాదాస్వాతి అన్నారు. గురువారం కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇష్టపడి తమ లక్ష్యంవైపు పయనించేలా బంగారు భవిష్యత్‌ను నిర్మాణం చేసుకునేందుకు మనలోని లోపాలను గుర్తించి మనస్సును జయించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకరావాలని కోరారు. మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, ఎస్‌వో సునిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కమిటీలో ముగ్గురికి చోటు




**ప్రజాపక్షం/చిట్యాల:** దేవరకొండ పట్టణంలో ఈనెల15న జరిగిన సిపిఐ 23వ జిల్లా మహాసభలో చిట్యాల మండలానికి చెందిన ముగ్గురికి జిల్లా కమిటీలో చోటు లభించింది. మండలంలోని గుండ్రాంపల్లికి చెందిన గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు, చిట్యాల పట్టణానికి చెందిన మండల కార్యదర్శి ఎండి అక్బర్‌లను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గుండ్రాంపల్లికి చెందిన అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం (ఐప్సో) జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్యను ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నేతృత్వంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగ దరఖాస్తులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రభుత్వ వైద్య కళాశాల, నల్లగొండ యందు డాక్టర్ విభాగంలో బోధన సిబ్బందిప్రొఫెసర్ (04), అసోసియేట్ ప్రొఫెసర్ (14), అసిస్టెంట్ ప్రొఫెసర్ (21) సీనియర్ రెసిడెంట్ (37)ట్యూటర్ (09), జూనియర్ రెసిడెంట్ (28) ,సివిల్ అసిస్టెంట్ సర్జన్ (06) (తాత్కాలికంగా) కాంట్రాక్ పద్ధతిపై మార్చి31,2026 కాల పరిమితి వరకు ఉంటుంది. ఈనెల 23న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు ఉదయం 10.00ల నుండి ప్రిన్సిపాల్ చాంబర్, ప్రభుత్వ వైద్య కళాశాల, సాగర్ రోడ్,ఎస్ఎల్‌బిసి నల్లగొండ కార్యాలయం నందు నిర్వహించబడును. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## తహసీల్దార్ ఆదేశాలు బేఖాతర్?

### గిరిజనుల ఫిర్యాదు బుట్ట దాఖలు?

### కేసు వాపస్ తీసుకోవాలని గిరిజనులపై సిఐ ఒత్తిడి?

**ప్రజాపక్షం/ఆలేరు :** తమ కుటుంబాలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించిన ఆలేరు తహసీల్దారు సంబంధిత వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి నేటికి 10 రోజులు గడుస్తున్నప్పటికీ తహసీల్దార్ ఆదేశాలు పోలీసు అధికారులు బేఖతర్ చేస్తున్నారని ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామానికి చెందిన గిరిజన (ఎస్టి) ఎరుకల కుటుంబాలు ఆరోపిస్తున్నారు. గిరిజనులు ఎస్టీ (ఎరుకల) కుటుంబాల సభ్యులు తెలిపిన కథనం ప్రకారం ఆలేరు మున్సిపాలిటీ ఆరో వార్డు బహదూర్ పేట గ్రామంలో ఎస్టీ (ఎరుకల) కుటుంబాల ఇళ్లకు, సుమారు 200మంది రైతులు వారి వారి వ్యవసాయ పంట భూములకు నడిచే గత 100 సంవత్సరాలకు పైగా ఉన్న బహదూర్ పేట నుంచి చిన్నకందుకూర్ గ్రామాన్ని కలిపే లింక్ రోడ్డు ను బహదూర్ పేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు దారిని గత 15 రోజుల క్రితం పూర్తిగా మూసి అడ్డుకున్నారు. దీంతో గ్రామ రైతులు, గిరిజన కుటుంబాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన గ్రీవెన్స్ లో అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు.

బహదూర్ పేట గ్రామానికి చెందిన ఎస్టి (ఎరుకల )గిరిజన మహిళ రాయపురం అనిత గ్రామానికి చెందిన కొంత మంది తమ ఇళ్ళ ముందు సీసీ కెమెరా ఏర్పాటు చేసి మహిళలమైన మమ్మల్ని ప్రతి రోజు రికార్డు చేస్తూ ఆయా వీడియో లు చూస్తూ తమ మనోభావాలు దెబ్బ తీసే విధంగా ప్రవర్తిస్తున్నారని వారిపై పై వెంటనే చర్యలు తీసుకొని.సీసీ కెమెరాలను వెంటనే తొలగించాలని ఈనెల 3న ఆలేరు పోలీస్ స్టేషన్ లో సిఐ కొండలరావుకు ప్రత్యక్ష సాక్షుల సంతకాలతో సహా తాము పిర్యాదు చేసినప్పటికీ అట్టి వ్యక్తిపై ఇప్పటి వరకు ఏలాంటి చర్య తీసుకోలేదని కనీసం సీసీ కెమెరా కూడా తొలగించ పోవడమే కాకుండా తిరిగి ఫిర్యాదును వాపస్ తీసుకోమని సీఐ కొండలరావు తమ కుటుంబ సభ్యులపై ఒత్తిడి చేస్తున్నట్లు గిరిజనులు వాపోయారు.

బహదూర్ పేట గ్రామానికి చెందిన ఎస్టి (ఎరుకల) గిరిజనులు ఈనెల 4 వ తేదీ న తమ ఇళ్ల లోకి వెళ్లే దారిని గ్రామానికి చెందిన కొందరు కావాలని ఉద్దేశపూర్వకంగా మూసివేసి దారిని అడ్డుకున్నారని అట్టి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి మాకు న్యాయం చేయాలని ఆలేరు తహసిల్దార్ ఆంజనేయులకు గిరిజనులైన రాయపురం లక్ష్మీ, రాయపురం శోభ, రాయపురం అనిత, రాయపురం లా వణ్య, రాయపురం అనిత లు పిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఆలేరు తహసిల్దార్ అదే రోజు సంబంధిత గిరిజనుల ఫిర్యాదు పై వెంటనే చర్యలు తీసుకోవాలని కార్యాలయ లెటర్ నెంబర్ బి/461/2025 ద్వారా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వోను అదే రోజు ఆదేశించారు. అయినప్పటికీ నేటి వరకు బాట ఆక్రమించిన వారిపై ఎలాంటి చర్య తీసుకోలేదని గిరిజనులు ప్రజా పక్షంతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ విషయమై తహసీల్దారు ఆంజనేయులను ప్రజా పక్షం రిపోర్టర్ ఫోన్ లో వివరణ కోరగా ఇప్పటివరకు నాకు ఎలాంటి సమాచారం లేదని సంబంధిత పోలీసు అధికారిని తెలుసుకుని తెలుపుతామన్నారు.

**మూడుసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్య తీసుకోలేదు: రాయపురం శోభ**

మా ఇళ్లలోకి వెళ్లే దారిని కబ్జా చేసి దారిని అడ్డుకున్న విషయమై ఆలేరు సీఐ కొండల్ రావుకు ఇప్పటికి మూడుసార్లు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద ఫిర్యాదు చేసిన అట్టి వారిపై ఎలాంటి చర్య తీసుకోలేదు.

**ఫిర్యాదును వాపస్ తీసుకోమంటున్నారు: రాయపురం అనిత**

మా ఇళ్ళ ముందు సీసీ కెమెరా ఏర్పాటు చేసి మమ్మల్ని, మా పిల్లలను సీసీ కెమెరాలో రోజు రికార్డు చేస్తున్న విషయమై ఆలేరు పోలీస్ స్టేషన్లో ఈనెల 3 న ఫిర్యాదు చేశాం. అయినప్పటికీ ఇప్పటివరకు ఏలాంటి చర్య తీసుకోలేదు. పైగా ఫిర్యాదును వాపస్ తీసుకోమని సిఐ మా కుటుంబ సభ్యులపై వత్తిడి తెస్తున్నాడు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన మాజీ మంత్రి



**ప్రజాపక్షం/అడ్డాకుల :** వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన వాకిటి తెలుగు మణెమ్మ భర్త వాకిటి బాల్‌రాం కి, ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 42 వేల రూపాయలు చెక్కును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి డా.జిల్లాల చిన్నారెడ్డి చేతుల మీదుగా అందించారు. లబ్ది దారులు డా.జిల్లాల చిన్నారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంజల్ రెడ్డి, యాదయ్య, సాగర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

## జడ్చర్ల కెజిబివిలో హెల్త్ క్యాంపు పరిశీలన



**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్ల దేవునిగుట్ట తండాలో గల కెజిబివిలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అక్కడి పిల్లలకు వ్యక్తి గత పరిశుభ్రత అవశ్యకతను చెప్పడం జరిగింది. వర్షకాలంలో వచ్చే వ్యాధు ల గురించి వివరించడం జరిగింది. కెజిబివి యొక్క వంట గదిని పరిశీలిం చడం జరిగింది. అక్కడి సిబ్బందితో శుభ్రతకై తీసుకుంటున్న చర్యల గురిం చి అడగడం జరిగింది. వంటలో వాడే ఉప్పును అయోడిన్ పరీక్ష చేయడం జరిగింది. తాగు నీటి ప్లాంట్‌ను పరిశీలించి వాటర్ శాంపిల్‌ను సేకరించడం జరిగింది. హాస్టల్ పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యాధికారి డా.మను ప్రియ, సూపర్ వైజ ర్ సలోమి, ఎఎన్‌యం కరుణ, ఆశలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సాయన్న ఆశయాలు కొనసాగిస్తాం

మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** పండుగ సాయన్న ఆశయాలు కొనసాగిస్తామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెట్టు కాడి ప్రభాకర్ అన్నారు. పండుగ సాయన్న జయంతి సందర్భంగా హన్వాడ మండల కేంద్రంలో గురువారం పండుగ సాయన్న విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పండుగ సాయన్న ఎక్కడ ఉంటే అక్కడ పండుగ వాతావరణం ఉండే దని, నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండే పండుగ సాయన్న ప్రతి ఒక్క రి సంక్షేమం కోసం పరితపించే వారిని తెలిపారు. పండుగ సాయన్న ఓ గొప్ప మానవతా వాది అని కులాలను కూడ గట్టి అన్యాయాలపై పోరాటం చేసిన తిరుగుబాటు బావుట అని అన్నారు. ఇప్పుడు పండుగ సాయన్న జ యంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పండుగ సాయన్న అందరివారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీల నేతలు స ల్లోనిపల్లి బాలరాజు, మున్నోక్షం చెన్నయ్య, బోడ సురేందర్, కొండ బాల య్య, లక్ష్మ య్య, పల్లెమోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ప్రయోగాలకు సన్నద్ధం



**ప్రజాపక్షం/ మద్దూర్:** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదిరిపాడులో గురువారం రోజు అటల్ టింకరింగ్ ల్యాబ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో విద్యార్థులలో సృజనాత్మకత ఆవిష్కరణ అటల్ టింకరింగ్ ల్యాబులు చాలా దోహతపడాలని, జిల్లాలో రెండూ కెంద్రాలలో మరికల్, పెదిరిపాడ్ కేంద్రాలలో 2 రోజుల శిక్షణ కార్యక్రమం ముగిసిన సంధర్భం గా జిల్లా సైన్స్ అధికారి హెచ్ భానుప్రకాష్ మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణలో ప్రత్యక్షప్రయోగ నిర్వహణలోప్రభుత్వ పాఠశాలల్లో చదివె విద్యా ర్థులకు శాస్త్రసాంకేతిక రంగాలలో రాణించే అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఎంతగానో దోహదపడుతుందన్నారు .ఒక పిరియడ్ టైం ధం ఏర్పాటు చేసు కోవాలని నూతన విద్యా రంగంలో వచ్చే మార్పులకు అనుగుణంగా సాంకే తిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ కొఆర్డినేటర్ అరుణ్ శ్రీనివాస్ ,పురుషోత్తం,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా ఏనుగు నరసింహారెడ్డి బాధ్యతలు



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ అద నపు కలెక్టర్‌గా ఏనుగు నరసింహరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతన రెవెన్యూ అదనపు కలెక్టర్ విజ యేందిర బోయిని మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 30న రెవెన్యూ అద నపు కలెక్టర్ యస్.మోహన్ రా వు పదవి విరమణ చెందడంతో స్పెషల్ కలెక్టర్ ఎల్‌ఎ మధు సూదన్ నాయక్ రెవెన్యూ అదనపు కలెక్టర్ గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు, సెక్షన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

## ఘనంగా పండుగసాయన్న జయంతి



**ప్రజాపక్షం/బిజినేపల్లి :** మండలకేంద్రంలోని మత్స్యకారుల భవనంలో ఘనంగా పండుగసాయన్న జయంతిని మత్స్యకారులు గురువారం జరుపు కున్నారు. ఈసందర్భంగా మండలబిజెపి ప్రధాన కార్యదర్శి జాజుల ఆంజ నేయులు పండుగసాయన్న యొక్కపోరాటాన్ని కీర్తిని త్యాగాల గురించి వివ రించారు. ఆయనను తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పిలవబడతారని తెలిపారు. కార్యక్రమంలో బిజినేపల్లి గ్రామ బిసిసంఘం అధ్యక్షులు గంగనమోనిశివ, శ్రీశైలం, బొడ్డు ఈశ్వర్, కేశవులు, మనోహర్, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలి

**ప్రజాపక్షం/నారాయణపేట్ :** కోయిల్ కొండ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని కార్యకర్తలందరూ ఐకమత్యంగా ఉండి ఎన్ని కలకు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పల్లె కు వెళ్లినా ఏ వాడకు వెళ్లిన మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చని, బిఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ శ్రేణులను బలపర్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల స మస్యలను తెలుసుకొని వారికి అండగా నిలువాలని అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త యస్.రవీందర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యులు యువ నాయకులు, సోషల్ మీడియా సభ్యులు , కార్యకర్తలు పాల్గొన్నారు.




# మైనార్టీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 200 ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి





**ప్రజాపక్షం/మక్తల్ :** మైనార్టీలకు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక, డెయి రీ, క్రీడా యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. గురువారం పట్టణ కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం రేవం తన్న భరోసా కార్యక్రమంలో భాగంగా 200 మంది ము స్లిం మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ నియోజకవర్గంలో ప్రతి ఏటా కనీసం 500 మం ది మైనారిటీలకు ఉచిత కుట్టు మిషన్లకు అందచేస్తామని ఒక కుట్టు మిషన్‌తో ఒక కుటుంబం జీవనోపాధి పొంద వచ్చని తెలిపారు. ఈ తరహాలో మైనారిటీలకు అనేక సం క్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అతి త్వర లో మైనారిటీ వ్యక్తికి మార్కెట్ చైర్మన్ పదవిని కేటాయిం చనున్నట్లు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. దీంతోపాటు జిల్లా షెడ్యూల్ కులాల సమాఖ్య లిమిటెడ్ పెద్ద జట్రం ,న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మరో 35 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహతి పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబె దుల్లా కొత్వాల్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ జిల్లా మైనారిటీ ఆఫీసర్ రషీద్, నాయకులు మాజీ జెడ్పి టిసి లక్ష్మారెడ్డి, బి కే ఆర్ ఫౌండేషన్ అధినేత, బాలకృష్ణా రెడ్డి, కోళ్ల వెంకటేష్ తదితరలు పాల్గొన్నారు.

**17న క్రీడాకారిణులకు మెడల్, సర్టిఫికెట్ అందజేత**

సైకిలింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు నా రాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 13న మక్తల్లో నిర్వహించిన, జిల్లా స్థాయి కేలో ఇండియా ఉమెన్స్ రోడ్డు స్పీడ్ సైక్లింగ్ 10 కిలోమీటర్ల పోటీలలో ఊట్కూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు 40 మంది పాల్గొని అసమాన క్రీడ ప్రతిభను చాటి కే.హేమ లత మొదటి స్థానం, ఇందు 10వ స్థానం, అలేఖ్య, వైశా లి, కీర్తి కళ్యాణి, మంచి స్థానాలు పొంది, వీరు కాక పాఠ శాల నుండి మొత్తం 30 మంది బాలికలు సబ్ జూనియ ర్, జూనియర్ కేలో ఇండియా సౌత్ జోన్ జాతీయ స్థా యి సైకిల్ పోటీలకు ఎంపికైన పాఠశాల ప్రిన్సిపాల్ మం జుల సైక్లింగ్ క్రీడలకు ఎంపికైన సైకిల్ రైడర్స్‌ను ఈ నెల 17న మన డైనమిక్ క్రీడా శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహ రి క్రీడాకారిణులను మెడల్, సర్టిఫికెట్ అందజేసి ఘనం గా సన్మానించి అభినందించారు. మంత్రి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొంది కూడా జాతీయస్థాయి క్రీడాకా రులను తయారు చేస్తున్న బి.గోపాలంను అభినందిస్తూ, జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని మా ప్రభుత్వం నూతన క్రీడా పాలసీని తీసుకువచ్చిందని, దాని వలన అ న్ని మండలాలలో క్రీడా స్టేడియాల నిర్మించి గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీస్తామని ఆయన తెలిపారు. జిల్లా సైకిల్ ప్రధాన కార్యదర్శి బి.గోపాల మాట్లాడుతూ ఈ కే లో ఇండియా సౌత్ జోన్ ఉమెన్స్ జాతీయ స్థాయి సైకిల్ పోటీలలో మన మక్తల్ నియోజకవర్గం నుండి 70 మంది బాలికలు పాల్గొంటు న్నారని, వీరు ఈనెల 20న హైదరాబాద్ బండ్లగూడ నాగోల్‌లో జరుగు జాతీయ స్థాయి సైకిలింగ్ క్రీడలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

**పెద్దలను దోచి పేదలకు పంచిన మహనీయుడు పండుగ సాయన్న**

పెద్దలను దోచి పేదల కడుపు నింపిన మహనీయుడు పండుగ సాయన్న అని రాష్ట్ర పశు సంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి కొనియాడారు. తెలంగాణ రాబిట్ హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం పట్టణ కేంద్రంలో ముదిరాజు సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకు లు, ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లా డుతూ నిజాం కాలంలోనే ఉన్న వాళ్లను దోచిపెట్టి పేదో ళ్లకు పంచిన బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ పండు గ సాయన్న అన్నారు. కేవలం ఒక ముదిరాజు వర్గానికే కాకుండా ముదిరాజు బిడ్డగా ఆయన పేదల కష్టాలు తెలి సి ఉన్నవాళ్ల గడీలను బద్దలు కొట్టి పేదలకు పంచిపెట్టిన మహనీయుడని కొనియాడారు. పండుగ సాయన్న ఆశ యాల సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆ యన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బికేఆర్ ఫౌం డేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల కృష్ణరెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గణేష్ కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/బిజినేపల్లి :** మండలంలోని గుడ్లనర్వ గ్రామంలోనివట్టెం సహస్ర ఇందిరమ్మ ఇంటికి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు లేట్లబాలస్వామి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలకు స్థలం ఉన్నప్రతి ఒక్కరికి విడతలవారిగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇ ల్లురాని వారు ఎవరుకూడా ఇబ్బందులుపడాల్సిన అవసరం లేదని భరో సానిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లేట్లరాములు, లేట్లవెంకటే, లేట్లరాములు, ఎండి సర్వర్, మేస్త్రీలు రెడ్డపాకుల అభిరామ్, తోటపల్లి శ్యామ్, వట్టెం బాలనారాయణ, వట్టెంశ్రీదేవి పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ప్రతిభ చాటాలి

రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా



**ప్రజాపక్షం/నారాయణపేట/కోత్తపల్లి:** తెలంగా ణ విద్యార్థులు దేశంలోనే కాదు ప్రపంచ స్థాయిలో ప్రతిభ చాటాలని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యద ర్శి యోగితారాణా అన్నారు. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఆకాంక్ష అదేనని, అందుకే విద్యాశాఖపై సిఎం ప్రత్యేక దృష్టి పెట్టారని, విద్యాశాఖలో కొత్త కొత్త పథకాలు, కార్యక్రమాలను ముందుగా తన సొంత నియోజక వర్గమైన కొడంగల్ అమలు చేస్తు న్నారని, అందులో భాగంగానే సిఎం అల్పాహారం పథకాన్ని కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తు న్నారని వాటి ఫలితాల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తం గా అంతటా అమలు చేసేలా కార్యచరణను రూ పొందించే అవకాశం ఉందని ఆమె తెలిపారు. వి ద్యాశాఖ కార్యక్రమాల అమలు తీరు తెన్నుల పరి శీలన నిమిత్తం వచ్చిన యోగితా రాణా గురువా రం కొడంగల్ నియోజకవర్గంలోని గుండుమాల్ మోడల్ స్కూల్ కళాశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ లో ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల సమా వేశాన్ని ఆమె పూజా కార్యక్రమం నిర్వహించి ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పిల్లల చదువు విషయంలో తల్లిదం డ్రులు నిర్ల క్ష్యం చేయవద్దని, ఇలాంటి సమావేశాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల చదువు, పా ఠశాలల్లో వసతి సౌకర్యాల గురించి తెలుసుకోవాల న్నారు. మధ్యాహ్న భోజనాన్ని వారానికోకసారి పరిశీలించాలన్నారు. పాఠశాలలోని బయాలజీ ల్యాబ్, కంప్యూటర్ గది, ఇంగ్లీష్ ల్యాబ్, లైబ్రరీ, బ్యూటీషన్ ట్రైనర్ గది, లైబ్రరి , మరుగుదొడ్లు, పా ఠశాల పరిసరాలను చూసి అపరిశుభ్రతపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, విద్యాశాఖ జాయింట్ డై రెక్టర్లు వెంకట నరసమ్మ, మదన్, అర్జెడి విజయ లక్ష్మి , రాష్ట్ర విద్యాశాఖ జిసిడిఓ శిరీష, డిఇఓ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరం

ఎంపి మల్లురవి



**ప్రజాపక్షం / వనపర్తి :** పోటీ పరీక్ష లకు సన్నద్ధమయ్యే యువతకు డిజి టల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరమని నాగ ర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాల యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సిఎస్ఆర్‌లో ఏర్పాటు చేసిన డిజి టల్ లైబ్రరీని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథా లయ చైర్మన్ గోవర్ధన్ సాగర్‌తో కలిసి జ్యోతి ప్ర జ్వలన చేసి రిబ్బన్ కటింగ్‌తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పోటీ పరీక్ష లకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ లైబ్రరీ ఒ క వరమని అన్నారు. ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని విషయాల ను ఆన్‌లైన్ క్లాసెస్ ద్వారా వినవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి చదువుకోవడా నికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాల యంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. గ్రంథాలయంలో తాగునీటి స మస్య గురించి విద్యార్థులు ప్రస్తావించగా ఎమ్మె ల్యే మెగారెడ్డి స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తా నని హామీనిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మేఘారె డ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి డిజిటల్ లైబ్రరీ వనపర్తిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డిఆర్డిఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరా వు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఇతర అధికా రులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును కలిసిన కోశాధికారి శాంతికుమర్



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** పాలమూరు జిల్లా నాయకులు భార తీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ని హైదరాబాదులో మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికు మార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ నాయకులు ప్రతాప్ రెడ్డి, మున్నూరు రమేష్, అశ్విన్, ఆత్మకూరు ఆనంద్, శంకరోల్లా రవి, అంజనేయులు, నాగరాజు, మఠం మయూర్ నాథ్, అవినాష్, దోమ సాయి శివారెడ్డి, అభిలాష్, కిట్టు , వంశీ తదితరులు పాల్గొ న్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయిలో పార్టీ బలపరచడం, భవిష్యత్తు కార్య చరణ పై చర్చించబడింది. నాయకులందరూ పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని సంకల్పించారు.

## పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే మేఘారెడ్డి



**ప్రజాపక్షం / వనపర్తి :** జిల్లా కేంద్రంలోని రెండ వ వార్డులో ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి న కేవలం 19 నెలల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథ కాలను అమలు చేస్తున్నామని, పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం, రేషన్ కార్డులతో పాటు సన్నబి య్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పే ద ప్రజలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 3500 ఇందిర మ్మ ఇళ్ల పట్టాలను లబ్దిదారులకు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు. గతం లో కొన్ని బిల్డింగ్స్ కట్టి అదే అభివృద్ధి అని ప్రజల ను నమ్మించే ప్రయత్నం చేశారని, ప్రజలు మా త్రం కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోపెట్టా రని గుర్తు చేశారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా మౌలిక వసతులు కూడా గత ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగా లు, దాదాపు లక్ష యాబై వేల ప్రైవేట్ ఉద్యోగాల నియామకాలు చేశామని, ఒక ప్రణాళికబద్ధంగా నియామకాలు చేయడం వల్ల ఒక్క పొరపాటు కూడా జరగలేదన్నారు. పైరవీరులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో తావు లేదన్నారు. మా ర్నింగ్ వాక్ చేయడం అంటేనే ప్రజల కష్టసుఖాలు తెలుసుకొ ని వాటిని పరి ష్కరించడం అని, భవిష్యత్తులో కూ డా ఈ కార్యక్రమాన్ని కొనసాగించి ప్రజ లను నేరుగా కలుసుకొని వారి సమ స్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ , నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ , ము న్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్ , స్థా నిక తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి, మధుసూదన్ గౌడ్ , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వా కిటి ఆదిత్య, బొంబాయి మన్నెంకొండ, రంజిత్ తదిత రులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో విద్యార్థులు ముందుడాలి



**ప్రజాపక్షం/ మక్తల్ :** విద్యార్థులు సమాజ సేవలో ముందుడాలని సత్య సా యి సేవ సంస్థ కృష్ణారావు అన్నారు. గురువారం మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సత్యసాయి సేవా సంస్థ యుత్ విభాగం ఆధ్వర్యం లో కాలేజీ టు కార్పొరేట్ అనే కార్యక్రమంలో భాగంగా రేపటి తరం లీడర్స్ గా తయారు కావడారికి, సమాజం లో తమ వంతుగా గ్రామంలో ఒక్కరోజు వంటి గ్రామ సేవా కార్యక్రమాలలో కళాశాల విద్యార్థులు పాల్గొనానికి అవ కాశం కల్పిస్తు కొన్ని కార్యక్రమాలను రూపోందించారు. శిక్షణ కార్యక్రమలో భాగంగా కార్పొరేట్ ఉద్యోగులు సునీల్, రమేష్, అఖిల్ విద్యార్థులకు మెలకు వలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ వారు కృష్ణ రావు, సతీష్, కళాశాల అధ్యాపకులు తిరుపతి,నర్సోజి, లింగప్ప, బాలరాజ్, లక్ష్మి కాంత్ రెడ్డి, జాంగిర్, రమేష్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మహి ళా సంఘాలను బలోపేతం చేసి ఆర్థికంగా, ఉన్న తంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరా మహిళా శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు దేవరకద్ర శా సనసభ్యులు జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురు వారం దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర ము న్సిపాలిటీ కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో దేవరకద్ర, సిసి కుంట, కౌకుంట్ల, అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ ఆరు మండలాలకు చెం దిన మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య, మహిళా సంఘాల సభ్యులతో నిర్వహించిన ఇందిరా మ హిళా శక్తి సంబరా ల్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూ దన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎది గే విధంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి కాంగ్రె స్ ప్రజా ప్రభుత్వంఅనేక కార్యక్రమాలు చేపట్టిం దన్నారు. దేశ ప్రధానిగా పనిచేసిన ఉక్కు మహి ళా ఇందిరా గాంధీ మహిళలకు ఆదర్శం అన్నా రు. ఇందిరా గాంధీ ఆదర్శాల అనుగుణంగా ప్ర జా ప్రభుత్వం మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పం తో ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం ఎ న్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ సంక్షే మ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ని యోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇం డ్ల నిర్మాణంకు మహిళల పేరు మీద ఇంటి మం జూరు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజ యేందిర బోయి మాట్లాడుతూ మహిళా సంఘాల కు ఇటీవలే అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గం ఎన్నిక పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు చురుగ్గా పని చేయా లని అన్నారు. స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ శివేంద్ర ప్రతా ప్ మాట్లాడుతూ మహిళా సంఘాలు బ్యాంకు లింకేజి రుణాలు తీసు కుని ఆదాయ అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టాలని సూచించారు. తదనంతరం మ హిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీకి ఇచ్చిన మూడు అద్దె బస్సుల గాను వచ్చిన ఆదాయం మూడు మండల మహిళా సమాఖ్య లకు 2,08,404 రూపాయలు,చెక్ ను 2487 సంఘాలకు వడ్డీ లేని రుణాలు 2,78, 28,795 రూపాయల చెక్కును బ్యాంకు లింకేజి కింద 25,50 కోట్ల రూపాయల చెక్ ను, లోన్ భీమా కింద 31 మంది సభ్యులకు 18,09,047 రూపాయల చెక్కును స్వయం సహాయక మహిళ సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వయం సహా యక సంఘాల సభ్యులు తమ విజయ గాథలు తెలిపారు.

## గ్రామాల్లో జోరందుకున్న ఇండ్ల నిర్మాణాలు

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు మండల పరిధిలోని వివిద గ్రామాలలో ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జోరు అందుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్టత్మాకంగా చేపట్టిన పేదింటి కల సహకారం చేసే దిశగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాలతో పెబ్బేరు మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటికి ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ముకుందం గౌడ్ , వైస్ ప్రెసి డెంట్ ఎల్లయ్య, గోపాల్ , శ్రీను, శంకర్ , శేఖర్ , మహేందర్ , బాలరాజుశెట్టి, మహిళలు శారదమ్మ, లక్ష్మి తదితరులు , గ్రామ ప్రజలు అందరు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులుగా తమను ఎన్నిక చేసినం దుకు ఎమ్మెల్యే తూడి మెగారెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.



# క్రీడ

## సాత్విక్ – చిరాగ్ జోడీ ఓటమి



**జ**పాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్లకు వరుస పరాజయాలు ఎదురవుతున్నాయి. మహిళల సింగిల్స్‌లో పివి సింధు తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా.. లక్ష్య సేన్, సాత్విక్ – చిరా గ్ ఆమెను అనుసరిస్తూ ఇంటిదారి పట్టారు. గురువారం జరిగిన పు రుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో ఎనిమి దో ర్యాంకర్ సేన్ తేలిపోయాడు. స్థానిక ఆటగాడు కొడాయ్ నరొకా చేతిలో 19–21, 11–21తో అనూహ్యంగా కంగుతిన్నాడు. డబుల్స్‌లో ఫేవరెట్లుగా బరిలోకి దిగిన సాత్విక్ సాయిరాజ్ – చిరాగ్ శెట్టి ద్వయం తొలి రౌండ్‌లో అద్భుత విజయం సాధించింది. అయితే.. రెండో రౌండ్‌లో మాత్రం ఐదో సీడ్ జంట ధాటికి చేతులెత్తేసింది భారత జోడీ. గురువారం హోరాహోరీగా జరిగిన పోరులో లియాంగ్ వీ కెంగ్ వాంగ్ చాంగ్ (చైనా) జంటకు బదులివ్వలేకపోయింది చిరాగ్ ద్వయం. తొలి సెట్‌లో గట్టిగానే పోరాడినా..22–24తో వెనకబడింది. రెండో సెట్‌లో పుంజుకుంటారనుకుంటే బలహీనమైన డిఫెన్స్ కారణంగా 14–21తో దారుణ ఓటమి చవిచూసింది. ఈ పరాజయంతో చైనీస్ షట్లర్లు భారత స్టార్లపై తమ విజయాల ఆధిక్యాన్ని 72కు పెంచుకున్నారు.

## క్వార్టర్స్‌లో తెలంగాణ కెరటం..

### వరల్డ్ నంబర్ 1 ఆట కట్టించిన ప్రజ్ఞానంద..!




**భా**రత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద విశ్వ వేదికపై మరోసారి సంచలన ఆటతో అదరగొట్టాడు. వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌కు ముచ్చెమటలు పట్టించాడు. లాస్ వెగాస్‌లో జరుగుతున్న ఫ్రీస్టయిల్ గ్రాండ్ స్లామ్ టూర్‌లో మాగ్నస్‌ను సులువగా మట్టికరిపించి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. తెలంగాణ కుర్రాడు అర్జున్ ఎరిగేసి కూడా అద్భుత విజయంతో క్వార్టర్స్ చేరుకున్నాడు. ఈమధ్యే భారత గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ చేతిలో కార్ల్‌సన్ ఓడిపోయిన విషయం తెలిసిందే. ఆ షాక్ నుంచి తేరుకొనేలోపే ఈసారి ప్రజ్ఞానంద అతడిని చావుదెబ్బ కొట్టాడు. తెల్ల పావులతో ఆడిన ఈ కేరళ కుర్రాడు ఆది నుంచి వ్యూహాత్మక దాడితో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేశాడు. ఒకదశలో నార్వ దిగ్గజానికి పట్టు సాధించే అవకాశం వచ్చింది. కానీ, ప్రజ్ఞానంద అతడికి ఏమాత్రం పుంజుకునే అవకాశం ఇవ్వకుండా చెక్ పెట్టాడు. ఇదివరకే వెస్లే సో చేతిలో కంగుతిన్న కార్ల్‌సన్ మూడో స్థానం కోసం పోటీపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫ్రీస్టయిల్ గ్రాండ్ స్లామ్ టూర్‌లో వివిధ దేశాలకు చెందిన 16 మంది గ్రాండ్‌మాస్టర్లు పోటీ పడుతున్నారు. వీళ్లను రెండు గ్రూపులుగా విభజించి నిర్వహిస్తున్న ఈ టోర్నీలో .. రెండు గ్రూప్‌ల నుంచి టాప్4లో నిలిచిని వాళ్లు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు. విజేతగా నిలిచిన వాళ్లకు 750,000 యూఎస్ డాలర్ల (భారతీయ కరెన్సీలో రూ.6.45 కోట్లు) ప్రైజ్‌మనీ దక్కనుంది.

## దూసుకొస్తున్నాడు మన బోల్ట్..

### అథ్లెటిక్స్‌లో కొత్త చరిత్ర సృష్టిస్తాడా..!

**క్రి**కెట్.. హాకీ.. బ్యాడ్మింటన్.. నీరజ్ చోప్రా రాకతో ఈమధ్య కాలంలో జావెలిన్ త్రోలో భారతదేశం పేరు విశ్వవేదికపై మార్మోగిపోతోంది. కానీ, అథ్లెటిక్స్‌లో మాత్రం ఆసియా క్రీడల వరకే మనోళ్ల విజయాలు పరిమితం అయ్యాయి. కరణం మల్లీశ్వరీ, పీటి ఉష.. అంజూ బీజార్జ్.. కుంజరాణి వంటి వారు దేశ ప్రతిష్టను పెంచినా.. ఆ తర్వాతి తరం వీళ్ల వారసత్వాన్ని అందిపుచ్చుకోలేకపోయింది. అవినాష్ సబ్లే, పరుల్ చౌదరీ, జ్యోతి ఎర్రాజీలు ఫర్వాలేదనిపిస్తున్నా ఫీల్డ్ మీద చిరుతాల పరుగెత్తి పతకాలు కొల్లగొట్టే అథ్లెట్లు కరువయ్యారు. అయితే.. అనిమేశ్ కుజుర్ రూపంలో భారత్‌కు 'ఉసేన్ బోల్ట్' లాంటి పరుగుల వీరుడు దొరికాడు. టోక్యోలో జరుగబోయే వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ మీద గురిపెట్టాడు. ఈ పోటీలకు అర్హత సాధించాడంటే అనిమేశ్ చరిత్ర సృష్టించడం ఖాయం. ట్రాక్ మీద రాకెట్ వేగంతో దూసుకెళ్లే అనిమేశ్ కుజుర్ ఈమధ్యే 100 మీటర్ల దూరాన్ని 10.18 సెకన్లలో చేరుకొని చరిత్ర సృష్టించాడు. తద్వారా గురిందెర్వీర్ (10.20 సెకన్లు) పేరిట ఉన్న జాతీయ రికార్డును బద్ధలు కొట్టి ది 'ఫాస్టెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా అవతరించాడు అనిమేశ్.

## క్రికెట్‌కు వెస్టిండీస్ బ్యాట్స్‌మన్ అండ్రి రస్సెల్ వీడ్కోలు



వెస్టిండిస్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. వెస్టిండీస్‌తో ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లు చివరి మ్యాచులు కానున్నాయి. 37 ఏళ్ల రస్సెల్ ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం జట్టులో చోటు దక్కించుకున్నాడు. జమైకాలోని సబీనా పార్క్‌లోని హోంగ్రౌండ్‌లో జరిగే తొలి రెండు మ్యాచులు ఆడి ఇంటర్నేషనల్ క్రికెట్‌కు వీడ్కోలు పలుకనున్నాడు. విండీస్ క్రికెట్ రిటైర్మెంట్‌ను ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'దాని అర్థాన్ని పదాలు వివరించలేవు. వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో గర్వించదగ్గ విజయాలలో ఒకటి. నేను చిన్నప్పుడు ఈ స్థాయికి చేరుకుంటానని ఊహించలేదు. కానీ , మీరు క్రీడను ఎంత ఎక్కువగా ఆడటం, ప్రేమించడం ప్రారంభిస్తే మీరు ఏమి సాధించగలరో మీరు గ్రహిస్తారు. ఇది నన్ను మెరుగ్గా మారడానికి ప్రేరేపించింది ఎందుకంటే నేను మెరూన్ రంగులో ఒక ముద్ర వేయాలని, ఇతరులకు ప్రేరణగా మారాలని కోరుకున్నాను' అని రస్సెల్ పేర్కొన్నాడు. కరేబియన్ నుంచి వచ్చే తదుపరి తరం క్రికెటర్లకు రోల్ మోడల్‌గా ఉంటూనే నా అంతర్జాతీయ కెరీర్‌ను ఉన్నతంగా ముగించాలనుకుంటున్నాను' అని పేర్కొన్నారు. రస్సెల్ 2019 నుంచి టీ20 స్పెషలిస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. వెస్టిండిస్ తరఫున 84 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 22.00 సగటు, 163.08 స్ట్రైక్ రేట్‌తో 1,078 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యుత్తమ స్కోరు 71 పరుగులు. 30.59 సగటుతో 61 వికెట్లు తీసుకోగా.. అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 3/19. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు ఏడు నెలల ముందు రస్సెల్ రిటైర్మెంట్ ప్రకటించాడు.

## ఫోకస్

## రైతు సమస్యల పరిష్కారానికి 'గ్రీవెన్స్ డే'





**వ్య**వసాయదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, తగిన పరిష్కాలు సూచించడానికి లేదా చర్యలు తీసుకోవడానికి తమిళనాడులో సుమారు రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైన 'గ్రీవెన్స్ డే' నిర్వహణ ఇప్పుడు దేశమంతా విస్తరించాల్సిన అవసరం ఉంది. జులై మాసంలో మొదటి శుక్రవారం వ్యవసాయదారుల కోసం 'గ్రీవెన్స్ డే' నిర్వహించాలని అప్పట్లో తమిళనాడు సర్కారు నిర్ణయించింది. తిరునల్‌వెల్లి వంటి ప్రాంతాల్లో జులై మూడో శుక్రవారం (ఈ ఏడాది జులై 18న) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వ్యవసాయ దేశమైన భారత్‌లో రైతులకు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణ ఎంతైనా అవసరం. దేశంలో సుమారు 60 శాతం మంది ప్రజలు నేరుగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపై ఆధారపడ్డారు. అయితే, రైతులు ఎన్నో సంక్షోభాలను, సమస్యలను ఎదుర్కొంటున్నారు. అకాల వర్షాలు, నష్టపరిహారాల్లో జాప్యం, పంటలకు సరైన ధరలు లభించకపోవడం, భూమి సంబంధిత రికార్డుల్లో అవకతవకలు, రుణ భారం, మార్కెట్‌లో అనైతిక మధ్యవర్తిత్వం, బీమా వ్యవస్థలో లోపాలు వంటి అనేక సమస్యలు రైతులను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతుల సమస్యలు నేరుగా ప్రభుత్వాధికారులకు తెలియజేసి పరిష్కారం పొందేందుకు ఒక వేదిక అవసరమైంది. ఇదే 'అగ్రికల్చర్ గ్రీవెన్స్ డే' ఆవిర్భావానికి కారణమైంది. ఈ కార్యక్రమంలో రైతులు తమ వ్యవసాయ సంబంధిత సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేస్తారు. తగిన చర్యలు తీసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తారు. ఇది ప్రతి జిల్లాలో, నెలలో ఒకసారి లేదా వారంలో ఒకసారి ఈ గ్రీవెన్స్ డేను నిర్వహిస్తారు.

**ఆవశ్యకత...**

వ్యవసాయ గ్రీవెన్స్ డే నిర్వహణ ఆవశ్యకత రోజు రోజుకూ పెరుగుతున్నది. వ్యవసాయ రంగం క్రమంగా సంక్షోభంలో చిక్కుకోవడం దీని ఆవసరాన్ని పెంచుతున్నది. వారసత్వ భూముల తగాదాలు, భూ రికార్డుల అర్థం కాని మార్పులు, సాగునీటి కొరత, మార్కెట్ అస్థిరత వంటి అనేక వ్యవసాయ సమస్యలు వృద్ధి చెందుతున్నాయి. ఇక, రైతు ఆత్మహత్యలు ప్రధానంగా ఆర్థిక సమస్యల వల్ల జరుగుతున్నాయి. అయితే, ఈ సమస్యలు విన్నవించుకునే సరైన వేదిక లేకపోవడం కూడా ఒక ముఖ్యమైన కారణం. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని స్పందించే విధంగా పాలన ఉండాలనే దృష్టితో ప్రజల్ని పాలనా వ్యవస్థలో భాగస్వాములుగా చేయాలన్న ప్రయత్నమే గ్రీవెన్స్ డే.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె) ద్వారా గ్రామస్థాయిలో రైతుల సమస్యలు నమోదు చేస్తారు. తెలంగాణ ప్రభుత్వం వద్ద కొనుగోలు కేంద్రాలు, పంటల బీమా సదస్సులు ద్వారా సమస్యలు చేర్చేందుకు అవకాశాలు కల్పిస్తుంది. రైతులు తమతమ ఫిర్యాదులతో కార్యాలయానికి హాజరవుతారు. సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా రైతులను కలుస్తారు. సమస్యలను నమోదు చేసి, పరిష్కారానికి నిర్ణీత సమయాన్ని నిర్ధారిస్తారు. తరువాతి సమావేశంలో పరిష్కార పురోగతిని తెలియజేస్తారు. నీటి పంపిణీ, ట్రాన్స్‌ఫార్మర్లు, సాగు రహదారులు వంటి మౌలిక సదుపాయాల కొరత, మద్దతు ధరల అమలు, కొనుగోలు కేంద్రాల్లో అవినీతి వంటి మార్కెట్ సమస్యలను అధికారుల దృష్టికి రైతులు తీసుకెళతారు. వ్యవసాయ రంగానికి సంబంధించి ఇవన్నీ ప్రధాన అంశాలు కాబట్టి, గ్రీవెన్స్ డే అవసరం

**ఉపయోగాలు..**

గ్రీవెన్స్ డే నిర్వహణ వల్ల రైతు సమస్యలపై త్వరిత స్పందన లభిస్తుంది. ప్రభుత్వంపై వ్యవసాయదారులకు నమ్మకం పెరుగుతుంది. బాధితులతో అధికారులు నేరుగా కలుస్తారు కాబట్టి, వారి పని తీరు మెరుగుపడుతుంది. అవినీతి, మధ్యవర్తిత్వం తగ్గుతుంది. రైతుల సంతృప్తి, ఉత్సాహం పెరుగుతాయి. దీనికి ఓ ఘటనను ఉదాహరణగా పేర్కోవచ్చు. తమిళనాడు తంజావూరు జిల్లాలో ఒక రైతు ఐదేళ్లుగా ఏళ్లుగా భూమికి పట్టా మంజూరు కోసం ప్రయత్నిస్తున్నాడు. గ్రీవెన్స్ డే సమావేశంలో కలెక్టర్ ముందే వ్యవహారాన్ని లేవనెత్తాడు. రెండు వారాల్లో పట్టా జారీ అయింది. ఇది రైతు జీవితంలో మార్పును తీసుకువచ్చింది.

**ఎదురయ్యే సవాళ్లు..**

గ్రీవెన్స్ డే వల్ల ఉపయోగాలేకాదు.. ఈ కార్యక్రమ నిర్వహణలో సమస్యలు ఎదురయ్యే అవకాశాలు లేకపోలేదు. ఉదాహరణకు ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం లేకపోవడం ఒక ప్రధాన సమస్య. కొన్ని సమస్యలు వ్యవస్థాత్మకంగా ఉండటంతో పరిష్కారం ఆలస్యం అవుతుంది. చాలా ప్రాంతాల్లో రైతుల్లో అవగాహన కొరత కారణంగా ఈ కార్యక్రమం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. అంతేగాక, ఈ సమావేశాల గురించి గ్రామాల్లో పూర్తిగా తెలిసిన రైతుల శాతం తక్కువే. ఇక ఆన్‌లైన్ ఫిర్యాదులలో తప్పులు, అప్రమత్తత లేకపోవడం వంటి సాంకేతిక లోపాలు కూడా ఉంటున్నాయి. ఒకసారి ఫిర్యాదు చేసిన రైతుకు తర్వాత పరిష్కారం జరిగిందా లేదా అన్న సమాచారం లేకపోవడం కూడా ప్రధాన సమస్యల్లో ఒకటి. ఇలాంటి ప్రతిబంధకాలను, సమస్యలను నివారిస్తే, ఉత్తమ ఫలితాలు ఉంటాయి. గ్రీవెన్స్ స్టేటస్ ట్రాకింగ్, నోటిఫికేషన్లతో రైతులకు సమాచారం అందించగల మొబైల్ యాప్‌లు అవసరం. గ్రామాల్లో రైతులకు ప్రభుత్వ వేదికలపై అవగాహన పెంచేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రీవెన్స్ నమోదు కోసం స్థానిక భాషలో పనిచేసే టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయాలి. జిల్లాలో వచ్చిన సమస్యల సంఖ్య, పరిష్కార శాతం వంటి డేటాను ప్రజలకు చూపించగల డాష్‌బోర్డులు అభివృద్ధి చేయాలి. ఇలాంటి చర్యలతో రైతుల్లో అవగాహన పెంచడం, వారి సమస్యలు అర్థం చేసుకోవడం, పరిష్కరించడం సాధ్యమవుతుంది. ఏదిఏమైనా, రైతు సంతృప్తి లేకుండా దేశాభివృద్ధి అసాధ్యం అన్న మాట పూర్తిగా నిజం. అగ్రికల్చర్ గ్రీవెన్స్ డే ఒక ప్రజాస్వామ్య పద్ధతిలో రైతు సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే అద్భుత వేదిక. ఈ వేదికను మరింత సమర్థవంతంగా, వ్యవస్థాపితంగా నిర్వహిస్తే, రైతుల జీవితాల్లో సానుకూలమైన మార్పు ఏర్పడుతుంది. ఇది కేవలం రైతు సంక్షేమమే కాదు, దేశ భద్రత, ఆహార భద్రతకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అన్నదాత సుఖీభవ అనేది నినాదం మాత్రమే కాకుండా రైతుల వాస్తవ అనుభూతిగా మారాలంటే అగ్రికల్చర్ గ్రీవెన్స్ డే వంటి వేదికలు నిరంతరం అభివృద్ధి చెందాలి, రైతులకు చేరువ కావాలి.

## 23న విద్యాసంస్థల బంద్

### వామపక్ష విద్యార్థి సంఘాలు నాయకుల పిలుపు



**ప్రజాపక్షం/హనుమకొండ:** ఈ నెల 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు నాయకుల పిలుపునిచ్చారు. వామపక్ష విద్యార్థి సంఘాలైన ఏఐఎస్‌ఎఫ్, ఎస్‌ఎఫ్‌ఐ, పిడిఎస్ యూ, ఏఐఎఫ్డీఎస్, ఏఐఎస్బి ,ఏఐడిఎస్‌ఓ ,ఏఐపీఎస్‌యూ ఆద్వర్యంలో గురువారం బాల సముద్రం ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి, పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష, ఏఐఎస్బి హనుమకొండ జిల్లా కన్వీనర్ రోహిత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలన్నారు. 18న అంబేద్కర్ జంక్షన్ లో ఉదయం 11 గంటలకి పోస్టర్ ఆవిష్కరణ, 19న కాళోజీ జంక్షన్ లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం, 21న జిల్లా వ్యాప్తంగా విద్య సంస్థలకు విద్యార్థి సంఘాల వినతి, 23న విద్యాసంస్థల బంధు నిర్వహిస్తూ భారీ, బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏఐఎస్‌ఎఫ్ నాయకులు జక్కుల భానుప్రసాద్, వేల్పుల చరణ్, బొజ్జ జ్యోతి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ చెన్నూరి సాయి కుమార్, మల్లేష్, బైరెడ్డి జశ్వంత్, రాహుల్ గణేష్. (ఏఐఎఫ్డిఎస్) జిల్లా నాయకులు పూల బోయిన రాజు, (పిడిఎస్‌యు) నాయకులు బాల కృష్ణ, వంశీ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 5, 6తేదీలలో సిపిఐ మహబూబ్‌నగర్ జిల్లా మహాసభలు



**ప్రజాపక్షం/జడ్చర్ల:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబ్‌నగర్ జిల్లా 23వ మహసభలను జడ్చర్ల పట్టణ కేంద్రంలో ఆగస్టు 5,6 వ తేదిలలో గౌడ ఫంక్షన్ హాల్ నందు జరిగే మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బృంగి బాలకిషన్ తెలిపారు. మాజీ శాసనసభ్యులు, సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి అతిథులుగా పాల్గొంటారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వివిధ జిల్లాలుగా ఏర్పడిన తర్వాత మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి కుంటుపడిందని ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ మాఫియా, ప్రభుత్వ భూములు, భూదాన్ భూములు, దేవాదాయ భూములు, గాంధీ ట్రస్టు భూములు అక్రమణల నుండి కాపాడాలని సిపిఐ పోరాటం నిర్వహిస్తుంది. సిపిఐ జిల్లా 23వ మహసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 5వ తేదీన చంద్రగార్డెన్ నుండి ఫంక్షన్ హాల్ చేరుకుని బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. ఆగస్టు 6న పార్టీ భవిష్యత్తు కార్యాచరణ నిర్వహించుకుని ప్రజా ఉద్యమాలకు సన్నద్ధం అయ్యేందుకు ప్రణాళిక నిర్వహిస్తామన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల్‌రెడ్డి, సిపిఐ పార్టీ జడ్చర్ల మండల కార్యదర్శి బాగి కృష్ణయ్య, మండల నాయకులు కలీం, మన్సూర్, చిన్నజంగయ్య, శ్రీశైలం, నాగరాజు, రహమతుల్లా, సుందర్, సూరి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం

### ఎఐటియుసి గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

### జూలై 9న సమ్మెను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణిలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న దేశ వ్యాప్త సమ్మె ను విజయవంతం చేసిన కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2.వ ఇంక్లైన్ లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. అదే విధంగా ప్రజాప్రతినిధులకు కొంతమంది జనరల్ మేనేజర్ లు చపరాసులుగావ్యవహరిస్తూకార్మికులసమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. సింగరేణి కి 36 వేల కోట్ల రూపాయల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి చెల్లించక పోవడం వల్ల కొత్త గనులు రావడం లేదని, సంస్థ లో యంత్రాలు, పనిముట్లు పాతబడి, చెడిపోయి, కొత్తవి కొనలేని పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు సంఘంగా ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యలపై, సంక్షేమం పై సి అండ్ ఎండి మరియు డైరెక్టర్ పా స్థాయి సమావేశాల్లో అంగీకరించిన కార్మికుల సమస్యలను అమలుచేయాలనిఆయనడిమాండ్ చేశారు. అదేవిధంగా మారుపేర్లు, స్వంతఇంటి పథకం, పెర్క్సుపై ఆదాయపు పన్ను ను సింగరేణి అధికారులకు అమలు చేసినవిధంగా కార్మికుల కు అమలు కోసం, డిస్మిస్ కార్మికుల ను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకునేందుకు కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే అమలుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలో సీనియారిటీ ప్రకారం కార్మికులకు కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్స్ అలాట్‌మెంట్ చేయాలని, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు డిప్యూటేషన్లు ఇవ్వాలని, పైరవీ కారి విధానం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ ను కాపాడుకునేందుకు ఏఐటియుసి పోరాటాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, మిట్ట శంకర్, సయ్యద్ సోహేల్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, పెద్దెల్లి శంకర్, భక్తి శ్రీనివాస్, ఎల్. రమేశ్, వెంకటేశ్వర్లు, ఏ.వి.ఎస్ ప్రకాష్, బుడిమె సమ్మయ్య, పడాల కనకరాజు, పర్లపెల్లి రామస్వామి, గంగారపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల వైఖరిని యువత ఎండగట్టాలి

### ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర పిలుపు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ...పెత్తందారుల చేతిలో ప్రభుత్వాలను కీలుబొమ్మలుగామార్చినపాలకుల వైఖరిని ప్రజాక్షేత్రంలో యువత ఎండగట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర పిలుపునిచ్చారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని ముత్తగూడెం డివిజన్‌లోని సావిటి సెంటర్‌లో అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్)13వ మండల మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత అక్కడి పురవీధుల్లో డప్పు శబ్దాలతో ర్యాలీ సాగింది. అరుణపతాకాన్ని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, యువజన సంఘం జెండాని ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధినేని కర్ణకుమార్ ఆవిష్కరించారు. ఘనపారపు ఉపేందర్, దేవరపల్లి వెంకటకృష్ణ, కళ్లెం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు...18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటు హక్కు, పలు హక్కులు ఏఐవైఎఫ్ చేసిన పోరాట ఫలితంగానే లభించాయన్నారు. కానీ ప్రభుత్వాలు యువత ఓట్లను అధికార పీఠాన్ని ఎక్కించే సాధకులుగా మాత్రమే చూస్తున్నాయన్నారు. భారతదేశంలో 60శాతం ఉన్న యువతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. ఆపరేషన్ కగర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అడవుల్లోని 36రకాల ఖనిజ సంపదను కొల్లగొట్టేందుకే నక్సలైట్లనుహతమారుస్తున్నట్లు ఆరోపించారు. అంతేకాకుండా తమ అధికార వాంఛతో ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతూ..మతోన్మాదం సృష్టిసుందని దుయ్యబట్టారు. ప్రధాని మోడీ దేశానికి అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిగా పరిగణించాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మతతత్వ రాజకీయాలపై ఏఐవైఎఫ్ యువకులు ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజాకోర్టులో శిక్షపడేలా చూడాల్సినబాధ్యత ఉందన్నారు. అనంతరం ఖమ్మం రూరల్‌మండలం, ఏదులాపురంమున్సిపాలిటీలను కలిపి 63మందితో 14వ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొహ్మద్ గౌస్‌పాషా, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐవైఎఫ్ పాలేరునియోజకవర్గ అధ్యక్షుడు ఉసికల రవి, కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, అజ్మీరా రామ్మూర్తినాయక్, జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు, యడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం చొరవచూపిరాష్ట్రంలో ఉన్న ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సిపిఎంజిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, జిల్లా నేత హలావత్ లింగ్య డిమాండ్ చేశారు. ఆర్టీసీకార్మికులు నాడు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని 50 రోజులపాటు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తుంటే వారికి మద్దతుగా నిలిచిన వామపక్షనేతలు, కార్యకర్తలపై కేసు పెట్టినవిషయంతెలిసిందే. కేసులో భాగంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కోర్టుకు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, సిపిఐ ఎంఎల్ నేతలు హలవత్ లింగ్య, జగ్గన్న, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, సమ్మెట రాజమౌళి, నాగయ్య, రమాదేవి, శ్రీలత హాజరయ్యారు. బి. విజయ సారథి, సాధులశ్రీనివాస్,హలావత్ లింగ్య మాట్లాడుతూ నాడు ఆర్టీసీ కార్మికుల కోసం ఉద్యమం చేస్తుంటే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ కేసులు పెట్టారన్నారు. నాడు పెట్టిన అక్రమ కేసులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ చూపి అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు.

## 19నుండి మధిరలో సిపిఐ మహాసభలు

### పెనుబల్లి మండల సిపిఐ నూతన కమిటీ ఎన్నిక

### సిపిఐ మండల కార్యదర్శిగా కొమ్మినేని సుధాకర్

**ప్రజాపక్షం/పెనుబల్లి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 9వ మండల మహాసభ లింగగూడెం గ్రామంలో జరిగింది. ఈ మహాసభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు ప్రజా సమస్యలపై మండల మహాసభలో చర్చించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా కొమ్మినేని సుధాకర్ ను మరోసారి ఎన్నుకోవడం జరిగింది. సహాయ కార్యదర్శులుగా చిల్లి ముంత ముత్తారావు, సరియం నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా పొదిల భాస్కరరావు, లక్ష్మ ణరావు,పిఎసిఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య సవలం సునీత,వట్టం శ్రీను, పైదా వెంకటేష్ కమిటీ సభ్యులుగా మంచాల కుటుంబరావు పైదా కిరణ్, కారం రాములు, పద్దం లక్ష్మి పద్దం దేవి, పుల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మినేని సుధాకర్ మాట్లాడుతూ సిపిఐ మండల కార్యదర్శిగా మరోసారి అవకాశం కల్పించినందుకు పార్టీ సభ్యులకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 19, 20 తేదీల్లో మధిరలో ఖమ్మం జిల్లా మహాసభలు జరగనున్నాయని,ఈ మహాసభల జయప్రదానికి ప్రతినిధులు తరలి వెళ్తారని జిల్లా స్థాయిలో సమస్యలపై ఈ మహాసభలో చర్చ జరుగుతుందని తెలియజేశారు. మహాసభలు విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD



గురువారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి నుంచి స్వచ్ఛ ర్యాంకింగ్ అవార్డులను మునిసిపల్ శాఖ కార్యదర్శి కె.ఇలంబర్తి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి.కర్ణన్ స్వీకరించారు. అదనపు కమిషనర్ సిఎన్.రఘుప్రసాద్, ఘనవ్యర్థాల నిర్వహణ విభాగం ఎస్ఇ కోటేశ్వరరావు, ఇఇ శ్రీనివాస్‌రెడ్డి, ఎఎస్‌బిఎం యశశ్రీరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, పారిశుద్ధ్య కార్మికురాలు ఊర్మిళ పాల్గొన్నారు.

## శ్మశానవాటిక అభివృద్ధికి నిధులు

కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ప్రజాపక్షం/ఎల్‌బినగర్ :** సాహెబ్‌నగర్ గ్రామ శ్మశాన వాటికలో జరుతున్న పనులను గురువారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీ గ్రామ ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.26లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. శ్మశాన వాటికలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని ఆయన తెలిపారు. బస్తీలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం భవనం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాబయ్య, అంజయ్య, శేఖర్, రాజు, దేవరాజు, బలరాం, సుధాకర్, రమేష్, రాజు, మధు, సంజీవ, స్వామి, శ్రీనివాస్, చిరంజీవి పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మల్‌రెడ్డి రంగారెడ్డి



**ప్రజాపక్షం/ఇబ్రహింపట్నం :** నియోజక వర్గం అభివృద్ధికి మల్‌రెడ్డి రంగారెడ్డి కృషి చేస్తున్నారని యాచారం మండల పరిషత్ మాజీ ఎంపిపి రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఈ సంధర్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా నియోజక వర్గం ఎంతగానో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలువడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత : ఎసిపి



**ప్రజాపక్షం/యాచారం :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహింపట్నం ఎసిపి కెపివి రాజు అన్నారు. గురువారం యాచారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలన్నారు. డ్రగ్స్‌వంటి వాటికి అలువాటు పడి వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని తెలిపారు. మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలున్న 100 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. పోలీస్ శాఖ ఎప్పుడు మహిళలలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో యాచారం సిఐ నందిశ్వర్‌రెడ్డి, ఎస్ఐ మధుకుమార్, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నర్సింహ్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన సేవలు అందించాలి

ఎమ్మెల్యేలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** హస్తినాపురం డివిజన్‌లోని జడ్పీ రోడ్డులో నూతన ఏబి ఫిల్లింగ్ స్టేషన్‌ను గురువారం ఎమ్మెల్యేలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు అయిలేని యాదగిరిరావు, భీమ సాయి కిరణ్, నాయకులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, సత్యంచారి, బిచేనేపల్లి వెంకటేశ్వరరీవు, నర్సింహారావు, రవి ముదిరాజ్, జక్కిడి రఘువీర్‌రెడ్డి ఉన్నారు.

**ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ సుజాత నాయక్**

ఏబి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వజీర్ ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

## విద్యతోనే విద్యార్థులకు భవిష్యత్



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి వివరించారు. గురువారం మండల పరిధిలోని హాజిపల్లి గ్రామంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, షూలు, టై, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభిసిస్తే భవిష్యత్ బంగారు మయంగా ఉంటుందని వివరించారు. చదువుతోనే పేదల తలరాతలు మారుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, గ్రామీణ ప్రాంత ప్రజలు సర్కారు బడులను సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు తాము భవిష్యత్తులో డాక్టర్లు, లాయర్లు, టీచర్లు, పోలీసులు వంటి అనేక రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపినాథ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ స్వాతి, నాయకులు ఇస్నాతి గంగాధర్, మోహన్‌సింగ్, చేగు సుధాకర్ అప్ప, చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి, రాజునాయక్, సింగారం ప్రశాంత్, ఇస్నాతి ధరణిధర్, కటికె నవీన్, సింగారం రఘు, మహేశ్వరం నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్‌లో నాలాలు పరిశీలించిన హైడ్రా కమిషనర్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బంజారా హిల్స్‌లో నాలాలను హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ పరిశీలించారు. రోడ్డు నెంబర్ 14, 3లలో తలెత్తుతున్న వరద సమస్యకు గల కారణాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నారు. రోడ్డు నెంబరు 3లోని జ్యోతి నెస్ట్ నివాసితులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కెబిఆర్ పార్కు, నందినగర్ మీదుగా బంజారాహిల్స్ నుంచి జలగం వెంగళరావు పార్కులోని చెరువులోకి చేరే వరద కాలువను పరిశీలించారు. పైన 4 మీటర్ల వెడల్పుతో ఉన్న నాలా బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 3 వద్దకు వచ్చేసరికి కొన్నిచోట్ల 2 మీటర్లకే పరిమితమవ్వడాన్ని చూశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 14తో పాటు 3 లోనూ నాలాలు కుంచించుకుపోవడాన్ని పరిశీలించారు. పైన 4 మీటర్ల వెడల్పుతో ఉన్న బాక్సు డ్రైన్ రోడ్డు నెంబరు 3కి వచ్చేసరికి 2 మీటర్ల వెడల్పునకు పరిమితమైంది. అలాగే ఒక మీటరు వెడల్పు ఉన్న పైపు లైను ఏర్పాటు చేయడంతో ఎగువ నుంచి భారీ మొత్తంలో వస్తున్నవరద పోటెత్తే పరిస్థితి ఏర్పడుతోందని హైడ్రా కమిషనర్‌కు అధికారులు చెప్పారు. బఫర్ లేకుండా చేయడమే కాకుండా నాలాను కూడా ఆక్రమించడం పట్ల కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పైనుంచి చివరి వరకూ నాలా వెడల్పును పరిశీలించి వరద ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## జలమండలి ఉద్యోగులు ఆందోళన చెందొద్దు

జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షుడు రాజిరెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జలమండలి కింది స్థాయి ఉద్యోగులు ఓటి, కంపెన్సేషన్‌కు సంబంధించి ఏలాంటి ఆందోళన అవసరం లేదని గతంలో ఇచ్చిన మాదిరిగా కంపెన్సేషన్ ఇప్పించనున్నామని, ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి తెలిపారు. దీనిపై తప్పుడు ప్రచారాన్ని కార్మికులు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కొంతమంది అత్యవసర విభాగం కార్మికులు 8 గంటలకు బదులుగా 12 గంటలు లతోపాటు సెలవు దినాలలో అదనంగా విధులను నిర్వహిస్తున్నారని అలాంటి వారందరికీ తప్పకుండ కంపెన్సేషన్ ఇప్పించబడుతుందని చెప్పారు. ఒక వేళా అధికారులు తిరస్కరిస్తే తక్షణమే కంగర్ యూనియన్ దృష్టికి తీసుకరావాలని రాజిరెడ్డి కార్మికులను కోరారు. కార్మికులు ఓ.టి చేస్తే తప్పకుండ కంపెన్సేషన్ వస్తుందని, అయితే యూనియన్ నం. 2873 అధ్యక్షులుగా చలామణి అవుతున్న రాంబాబు యాదవ్ అసత్య ప్రచారాలు చేసి కార్మికుల మధ్య గందరగోళం సృష్టించడం దుర్మార్గమన్నారు. జలమండలిలో రాంబాబు యాదవ్ కార్మికులకు మోసాలు తప్ప చేసింది ఏమిలేదని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## 'స్థానికం'లో వడ్డెర్లకు ప్రాధాన్యం

రాజకీయ పార్టీలకు సంఘం కొత్త కార్యవర్గం విజ్ఞప్తి



**ప్రజాపక్షం /ఖైరతాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని వివిధ రాజకీయ పార్టీలకు జాతీయ వడ్డెర సంఘం కోరింది. గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో జరిగిన సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. జాతీయ అధ్యక్షులుగా పిట్ల శ్రీధర్, రాష్ట్ర అధ్యక్షులుగా వల్లపు శివ, యువజన జాతీయ అధ్యక్షులుగా వేముల భరత్ ఎన్నికయ్యారు. సంఘం నేతలు కుంచాల ఏడుకొండలు, లోకనాథం, బత్తుల లక్ష్మీ కాంతయ్య, వల్లెపు మొగిలి, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర్లను చైతన్యం చేసేందుకు ఈ నెల 25 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేస్తామన్నారు. గురుకులాల్లో దరఖాస్తు చేసుకొన్న వడ్డెర విద్యార్థులకు సీట్లివ్వాలని కోరారు. సమావేశంలో సంఘం నేతలు పిట్ల గోపాల్, డేరంగుల నరసింహ, ఎత్తరి గుర్రాజ్, శివరాత్రి ఎల్లయ్య, పల్లం రమేశ్, దండువుల శేఖర్ వెంకటస్వామి, వల్లపు గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ డెలివరీ కార్మికులపై వేధింపులు ఆపకుంటే సమ్మెకెళ్తాం

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** గ్యాస్ డెలివరీ కార్మికులను వేధిస్తున్న గ్యాస్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర చంద్రయ్యగౌడ్, గౌరవ సలహాదారులు చామకూర రాజు, కె.వి.గౌడ్ విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ ఘటనలపై కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 30వేల మంది గ్యాస్ డెలివరీ వర్కర్స్ వివిధ గ్యాస్ డీలర్ల వద్ద పనిచేస్తున్నారని, ఏ ఒక్క గ్యాస్ ట్రేడర్ కూడా కార్మిక శాఖ నిబంధనలు పాటించడంలేదని మండిపడ్డారు. జీతాలు ఇవ్వకుండా, ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లించకుండా, అకారణంగా కార్మికులను తొలగిస్తున్నారని తెలిపారు. సమావేశంలో యూనియన్ నేతలు నరసింగరావు, అజయ్ రెడ్డి, శ్రీకాంత్, బి.రాజశేఖర్, ఎన్.అశోక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే మొక్కలు నాటి పచ్చదనం పెంచాలి

ఘనంగా 'మొక్క నాటు - గిఫ్ట్ పట్టు' కార్యక్రమం



**ప్రజాపక్షం /ఖైరతాబాద్ :** పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని క్రాంతి కీన్ ఫౌండేషన్ డైరెక్టర్ పిఎస్ఆర్ క్రాంతి సూచించారు. క్రాంతి కీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'మొక్క నాటు గిఫ్ట్ పట్టు' పర్యావరణ చైతన్య కార్యక్రమాన్ని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. పచ్చదనం కోసం ముందుకొచ్చిన ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. మొక్కలు తీసుకొని తమ ఇంటి వద్ద నాటి ఫొటోలు పంపడం ఆనందంగా ఉన్నదని క్రాంతి పేర్కొన్నారు. ప్రతి రెండు నెలలకొకసారి లక్కీ డ్రా ద్వారా ఒకరికి విలువైన రేంజర్ సైకిల్ బహుమతి కూడా ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డీన్ జకబ్, ప్రిన్సిపాల్ కల్యాణి, అడ్మిన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా నియంత్రణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి

డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.వెంకటేశ్వర్ రావు



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటేశ్వర్‌రావు కోరారు. గురువారం రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో కామినేని ఆస్పత్రి ఆడిటోరియంలో ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం "ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్య కరమైన సమయం, అంతరం"అనే థీమ్‌తో ముందుకు వెళ్ళాలని సూచించారు. యువతకు నాణ్యమైన విద్య, వైద్యం, మంచి కుటుంబాలను సృష్టించేందుకు సాధికారత కల్పించాలని తెలిపారు. అనంతరం అన్ని డివిజన్‌లలో బాగా పని చేసి, ఎన్నిక అయిన వైద్య అధికారులకు, హెల్త్ ఎడ్యుకేటర్‌లకు, హెల్త్ సూపర్ వైజర్లకు, స్టాఫ్ నర్స్ లకు, ఫార్మసిస్ట్ లకు, ల్యాబ్ టెక్నీషియన్ లకు, ఎ.ఎన్.ఎమ్ లకు ఆశాలకు అవార్డులను వెంకటేశ్వర్‌రావు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు పాపారావు, శిఖా, పూనమ్, రాధిక, జిల్లా ఉప వైద్య అధికారులు పూర్ణిమ, వి.విజయలక్ష్మి, గీతా, నాగేంద్ర బాబు, ఆనంద్ బాబు, జిల్లా మాస్ మీడియా అధికారి కె.శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ అధికారి అక్రమ్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వర్‌రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు 23,24 తేదీల్లో శిక్షణా తరగతులు

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** ఈనెల 23,24 తేదీల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు రెండు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రెస్ అకాడమీ సెక్రటరీ ఎన్.వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్లగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో కొత్తగా జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి ప్రాధాన్యతగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, జర్నలిజం రంగంలో నిష్ణాతులైన ప్రముఖులతో నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పేర్లు నమోదు చేసుకోని జర్నలిస్టులు జూలై 22వ తేదీ లోగా తమ పేర్లను రంగారెడ్డి కలెక్టరేట్ లో ఉన్న డిపిఆర్ఓ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. గుర్తింపు పొందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వారికి ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, రెండు రోజుల శిక్షణా తరగతులకు హాజరైన జర్నలిస్టులకు మీడియా అకాడమీ నుంచి సర్టిఫికేట్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## భూమి కలిగిన అన్నదాతలు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి ఉషా

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** వ్యవసాయ భూమి కలిగిన ప్రతి అన్నదాత విధిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి డి.ఉషా సూచించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెల్‌జర్ల, కొండన్నగూడ గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారుల బృందం సభ్యులు పర్యటించారు. వెల్‌జర్ల గ్రామంలోని రైతు వేదిక వద్ద ఫార్మర్ రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించారు. కొండన్నగూడ గ్రామంలో రైతు వెంకట్ రెడ్డి సాగుచేసిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉషా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేయించుకున్న అన్నదాతలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు సులువుగా వర్తించే అవకాశం ఉంటుందన్నారు. రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వ విధాలయం ద్వారా ఫరూక్‌నగర్ మండలంలోని రెవిన్యూ గ్రామాల నుండి ముగ్గురు రైతుల చొప్పున ఎంపిక చేసి 108వరి నాణ్యమైన విత్తనాల మినీ కిట్స్‌ను రైతులకు అంధించారు. నకిలీ విత్తనాలను నిరోధించేందుకు ఈ అవకాశాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకొని పంటలను సాగు చేసుకునేందుకు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు స్వీకరిస్తూ పంటలను సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ వ్యవసాయ అధికారిణి రమాదేవి, ఏవో టెక్నికల్ శోభారాణి, ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్‌కుమార్, గోవర్ధన్, తేజ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తే గుర్తింపు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఉద్యోగ పరంలో క్రమ శిక్షణతో విధులు నిర్వహిస్తే సమాజంలో గుర్తింపు లభిస్తుందని రంగారెడ్డి జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి బి.వెంకటేశ్వర్‌రావు సూచించారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి వార్డును అందజేశారు. షాద్‌నగర్ డివిజన్‌లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారి విధుల్లో రెగ్యూలర్‌గా పనిచేస్తూ కేటాయించిన టార్గెట్‌ను పూర్తి చేసిన నేపథ్యంలో ఉత్తమ అవార్డులను అందజేశారు. కేశంపేట పిహెచ్‌సి హెల్త్ అధికారిణి డాక్టర్ నికిత, కొత్తూరు పిహెచ్‌సి అధికారి డాక్టర్ నాగేష్, షాద్‌నగర్ బెస్ట్ పిహెచ్ఎన్ హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, కొందుర్గు పిహెచ్‌సి డాక్టర్ లుదియా, హెల్త్ సూపర్‌వైజర్‌గా చంద్రకళ చించోడు పిహెచ్, బెస్ట్‌స్టాఫ్ నర్సుగా సునీత బూర్గుల పిహెచ్‌సి, బెస్ట్ ల్యాబ్ టెక్నిషియన్ వెంకటముణి పిహెచ్‌సి బూర్గుల, షాద్‌నగర్ పిపి యూనిట్‌లో బెస్ట్ ఏఎన్ఎంగా స్వప్న, నందిగామ పిహెచ్‌లో పనిచేస్తున్న బెస్ట్ ఆశగా రాధిక అవార్డు అందుకున్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం



షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/కొత్తూరు/శంషాబాద్:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొత్తూరు మండలం పిల్లోనిగూడ గ్రామం నుండి తిమ్మాపూర్ రైల్వే గేటు మరియు నానాజీపూర్ వరకు వేయనున్న బిటి రోడ్డు నిర్మాణానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ( గ్రామీణ ప్రాంతాల రహదారులు అభివృద్ధి సాధిస్తేనే స్థానికంగా పరిశ్రమలు రావడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తన్వీరాజు, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, నేతలు శేఖర్‌రెడ్డి, ప్రభాకర్, దయానంద్, దర్శన్, బాలశౌరిరెడ్డి, చంద్రారెడ్డి, శ్రావణ్‌గౌడ్, కిరణ్ గౌడ్, శివశంకర్‌గౌడ్,



జగన్, రాందాస్‌నాయక్, శ్రీహరి, కొమ్ము కృష్ణ, జంగ నర్సింలు, కుమార స్వామిగౌడ్, నర్సింలు, నవీన్, సాయి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూరు కాశన్నకుంట చెరువుకు మహర్దశ**

కాశన్న కుంటను సుందరీకరణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. గురువారం కొత్తూరు మున్సిపాలిటిలో చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్‌తో కలిసి కాశన్న కుంట చెరువును పరిశీలించి, అభివృద్ధి పనులు ప్రారంభించారు. చెరువును సుందరీకరణ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు మున్సిపల్ మెయింటెనెన్స్ ఫండ్ ద్వారా రూ.48లక్షల కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాశన్నకుంట చెరువుకు మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ రవీందర్‌రెడ్డి, డిఇ ప్రతిమా, కాంగ్రెస్ పార్టీ నేతలు హరినాథ్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, జగన్, కొమ్ము కృష్ణ, కొత్తూరు నర్సింలు, లింగారెడ్డిగూడ అశోక్, సీతారాములు, అంబటి అంజి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీకి 3వ ర్యాంకు

**ప్రజాపక్షం/గండిపేట :** రాష్ట్రవ్యాప్తంగా సర్వేక్షన్ చేపట్టిన సర్వే కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీకి 3 ర్యాంక్, మణికొండ మున్సిపాలిటీకి 7వ ర్యాంక్ దక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి మున్సిపాలిటీల్లో స్వచ్ఛ సర్వేక్షన్ 2024–25 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలకు ర్యాంకులను ప్రకటించింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ఉన్న ఒక జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి, మణికొండ, శంషాబాద్ మూడు మున్సిపాలిటీల్లో స్వచ్ఛ సర్వేక్షన్‌లో కేవలం నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలు ర్యాంకులు సాధించగా శంషాబాద్ మున్సిపాలిటీకి ఎలాంటి ర్యాంక్ దక్కలేదు. బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ కు 19వ ర్యాంకు దక్కగా, నార్సింగి మున్సిపాలిటీ 3వ ర్యాంకు సాధించగా, మణికొండ మున్సిపల్ 7వ ర్యాంకు దక్కించుకుంది. బండ్లగూడ జాగీర్ మున్సిపాలిల్ కార్పొరేషన్ 19వ ర్యాంకుతో సరిపెట్టుకుంది. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సర్వేక్షన్‌లో చాలా వెనుకబడింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంతోనే 20 ర్యాంకు లోపల మున్సిపాలిటీ పేరు లేకపోవడం గమనార్హం. బండ్లగూడ జాగిర్ మున్సిపాల్ కార్పొరేషన్ చివరి నుంచి రెండో స్థానంలో నిలిచింది.

# మహానగరి
## గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా జి.రాజు



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా జి.రాజు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇప్పటి వరకు మల్కాజిగిరి డిప్యూ టి కమిషనర్‌గా విధులు నిర్వహించి ఉప్పల్‌కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయనను చిలుకానగర్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్, తెలంగాణా గంగపుత్ర సంఘం రాష్ట్రకార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్‌ఖన్నాలు కల్సి శాలువాతో సత్కరించారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని జిల్లా ఆర్‌టిఎ మెంబర్, తూంకుంట కాంగ్రెస్ అధ్యక్షుడు బీమిడి జైపాల్‌రెడ్డి అన్నారు. గురువారం తూంకుంట మున్సిపల్ దేవరయాంజాల్, సింగాయిపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుపోసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఇండ్లు లేని వారికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరంగా కొనసాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి, మెనేజర్ శ్రవన్‌కుమార్, హౌసింగ్ ఎఇ కమలాకర్, వార్డు ఆఫీసర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బానూరి శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదుకు స్పందించిన అధికారులు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అలియాబాద్ మున్సిపాలిటి పరిధిలోని లాల్‌గడి మలక్‌పేట రెవెన్యూలో పట్టా భూమి కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని అలియాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు బానూరి శ్రీనివాస్‌రెడ్డి పిర్యాదు చేశారు. ఇట్టి విషయమై స్పందించిన మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు టిపివో శ్రీధర్, అసిస్టెంట్ టిపివో విజయ్‌కుమార్ ఇతర అధికారులు నిర్మాణం చేపడుతున్న స్థలానికి వెళ్లి పరిశీలించారు.



లాల్‌గడిమలక్‌పేట రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 641లో పట్టాభూమిలో స్థలం ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నట్లు వచ్చిన ఆరోపణలపై అధికారులు స్పందించారు. టిపివో శ్రీధర్ తన సిబ్బందితో కలిసి స్థలాన్ని కొలిచారు. అలాగే రోడ్డు 33 ఫీట్లు విడిచిపెట్టి నిర్మాణం చేపట్టాలని నిబంధనలు ఉన్నా రోడ్డును కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారుల సర్వేలో తెలిసిందని భూ యజమాని శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఇట్టి విషయమై కమిషనర్ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా టిపివో నాకు నివేదిక ఇవ్వలేదని చెప్పారు.



## ప్రతి గ్రామానికి బిటి రోడ్డు వేస్తాం : ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/దోమః** పరిగి నియోజకవర్గంలోనిదోమ మండల దాదాపూర గ్రామం లో గడిసింగపూర్, రంగారెడ్డిపల్లి, డబుల్ రోడ్డు పనులను గురువారం స్థానిక నయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా రూ.75కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులను డిసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ ప్రతి గ్రామనికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని ,మారుమూల ప్రాంతలలోని చిన్న, చిన్న తండాల అనుసంధానం కోసం లింక్‌రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అని అన్నారు. పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. రాబోయేకాలంలో ప్రతిగ్రామానికి రోడ్లు వేస్తామని 10లక్షల ఆరోగ్య కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలను మహరాణులను చేస్తున్నామని తెలిపారు. మహిళ ప్రోత్సాహంతోనే భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రతి మండలంలో మహిళ సమాఖ్య ద్వారా వడ్డీ డబ్బులు తిరిగి ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి, భరత్‌కుమార్, అనుసూజమ్మ, ప్రభాకర్‌రెడ్డి, రాములు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు బాధ్యతగా సేవలందించాలి

### డిఎంహెచ్ఓ డా.ఉమాగౌరి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** ప్రతి గర్భిణీకి గౌరవంగా, భద్రతగా సేవలందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని, అలాగే ప్రతి ప్రసవం శాస్త్రీయంగా జరగాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమాగౌరి సూచించారు. జిల్లాలోని పిహెచ్‌సి, యుహెచ్‌స వైద్యాధికారులకు కలెక్టరేట్‌లో గురువారం దక్షిత శిక్షణా శిబిరం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవాలు హై రిస్క్ కేసులుగా భావించినప్పుడు ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా రిఫరల్ ఇవ్వాలని, తల్లీ బిడ్డల క్షేమ బాధ్యత వైద్యులపై ఉందన్న విషయాన్ని మరచి పోవద్దన్నారు. సురక్షిత ప్రసవ నిర్వహణ, నూతన శిశువుల సంరక్షణ, తల్లీబిడ్డల ప్రసవానంతర శ్రద్ధ, కుటుంబ నియంత్రణ పద్ధతులున ప్రసవానంతర సంక్షిప్తతల నిర్వహణ, సంక్రమణ నివారణ పద్ధతులు, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ తదితర కీలక అంశాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ అధికారులు శోభరాజ్, గీత, తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్‌లకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం / కొడంగల్ :** డిగ్రీ చదువుతున్న విద్యార్థులు స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి ఉచ్చత్తర్ శిక్షా ప్రోత్సాహన్ యోజన ద్వారా విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ పొందే అవకాశం ఉన్నట్లు అందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ మీడియట్ తత్సమాన పరీక్షను రెగ్యులర్‌లో ఉత్తీర్ణులై ఉండాలని, పరీక్షలలో 80 శాతం మార్కులు సాధించి ఉండాలని అప్పుడు మాత్రమే ఈ స్కాలర్ షిప్‌కు అర్హులుగా నమోదు చేయబడుతారని పేర్కొన్నారు. కాగా అర్హులైన విద్యార్థి కుటుంబ సభ్యుల వార్షిక ఆదాయం నాలుగున్నర లక్షలలోపు ఉండాలన్నారు. అందుకు డిగ్రీ మొదటి, రెండవ, మూడవ సంవత్సరానికిగాను సంవత్సరానికి 12వేల చొప్పున స్కాలర్ షిప్ అమలుఅవుతుందని అదేవిధంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో సంవత్సరానికి 20వేల చొప్పున మంజురు చేయడం జరుగుతుందన్నారు. ఎంపిక అయిన విద్యార్థులు ప్రతీ సంవత్సరం 50శాతం కంటే అధికంగా మార్కులు సాధించాల్సి ఉంటుందని తెలిపారు. అందుకు పూర్తి సమాచారం నిమిత్తం కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ రాంబాబును సంప్రదించాలని తెలిపారు.

## పార్క్ స్థలం కబ్జాదారులను అరెస్టు చేయాలి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.యేసు రత్నం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బృందవన్ హిల్స్ లోని పార్క్, సర్వే నెంబర్ 93 ప్రభుత్వ స్థలం 'సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం పరిశీలించారు.

అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ సర్వే నెంబర్ 93,95 ప్రభుత్వ స్థలం, నిజాంపేట్ సర్వే నెంబర్94 ప్రవేటు స్థలం అంటే పట్టా భూమి అని అన్నారు. బృందావన్ హిల్స్ కాలనీ ఏర్పడప్పుడు స్థానికంగా వున్న సర్వే నెంబర్ 93 ప్రభుత్వ భూమిలో కొంత స్థలాన్ని స్థానికంగా వున్న బృందవన్ హిల్స్ ప్రజల అవసరానికి పార్క్ కేటాయించారనీ, నిజాంపేట్ సర్వే నెంబర్ 93 ప్రభుత్వ స్థలం గతంలో కొంత కబ్జా చేస్తున్నారని మిగిలిన పార్క్ స్థలం కూడా కబ్జా చేసే ప్రయత్నంలో భాగంగా ధ్వంసం చేసి వుంటారని అన్నారు. కనుక వెంటనే సర్వే నెంబర్ 93 ప్రభుత్వ స్థలం, పార్కును కాపాడాలని, అలాగే కబ్జాదారులను అరెస్టు చేసి, కఠినంగా శిక్షంచాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తిరుమలరావు, దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఎదుగుదలే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి పథకం

### చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహకారంతో స్వయంగా ఆర్జిస్తూ కోటీశ్వరుల జాబితాలో చేరవేసే సంకల్పంతో ముందుకు వెళుతోందని శాసన మండలి సభ్యులు, చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేట మండలంలోని ఆలియాబాద్‌లోని శుభం ఫంక్షన్ హాలులో గురువారం సెర్ప్. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ లింకేజి కింద 619 స్వయం సహాయక సంఘాలకు రూ.38కోట్ల 86 లక్షలు, జిల్లాలోని 5 మండలాలకు 3698 స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ రాయితీ కింద రూ. కోటి 79లక్షలు, ఐదు మంది మహిళలకు లోన్ బీమా కింద రూ.3 లక్షల 19 వేల చెక్కులను మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిలతో కల్సి ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు నడిపటం, గృహ జ్యోతిలాంటి పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్లు అప్పచెప్పి వ్యాపారరంగంలో రాణించే అవకాశం కల్పించిందన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా ప్రభుత్వం అందిస్తున్న చేయూతను వినియోగించుకొని ఎదగాలన్నారు. ప్రస్తుతం మేడ్చల్ నియోజకవర్గంలో 36 వేలకు పైగా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని, అర్హులైన మహిళలందరిని ఈ సంఘాల గ్రూపుల్లో చేర్పించాలన్నారు. కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ మహిళల ఉత్పాదనలు విక్రయించుకొనేందుకు సైతం ప్రభు త్వం అవకాశాలు కల్పిస్తుందని, తద్వారా వచ్చే వ్యాపారాభివృద్ధి చేసుకోవాలన్నారు. వారికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, హాస్టల్ విద్యార్థుల దుస్తుల తయారీ బాధ్యతలు అప్పచెప్పామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింగ్‌యాదవ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్, ఇంచార్జి డిఆర్‌డిఓ శాంతమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షులు, అలియాబాద్ మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటకులకు ఆహ్లాదకరంగా అనంతగిరి గుట్ట

### మహిళా సహాయక బృందాలకు మంజూరైన 9కోట్ల 12లక్షల రూపాయల వడ్డీ మాఫీ

### నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్పీకర్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :**వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలు , నూతన రేషన్‌కార్డుల పంఫిణీ కార్యక్రమంలో స్పికర్ ప్రసాద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో సగభగంగా ఉన్న మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళ సంఘల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షల రూపాయల భీమా అందుతుందని మరణిస్తే 2లక్షల రూపాలయల వరకు ఉన్నా లోన్ భీమా అమలు అవుతుందని అయన అన్నారు. వికారాబాద్ జిల్లాలో మొత్తం 32,70కోట్ల రుణమాఫీ జరిగిందని అయన అన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన రెండు వేల 987 సంఘాల లోని 30వేల మంది మహిళా సభ్యులకు 9కోట్ల 12లక్షల రూపాయల మిత్తీరుణమాఫీజరిగింది అన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సంఘాలకు చెక్కులను అర్హులన పేదలకు స్పీకర చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అదనపు కలెక్టర్ లింగ్యానాయఖ, సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, కిషన్‌నాయక్ , ఆర్టీవో సభ్యులు జాఫర్ సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

**అనంతగిరిగుట్టపై పర్యావరణ పట్టణ పార్క్ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం**

పట్టణ కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో క్రీడా ప్రాంగణం పునఃనిర్మాణ పనులను బ్యాట్మెంటన్ కోర్టు ఏర్పాటు నిర్మాణ పనులకు శంకుస్థాపనలతో పాటు వన మహోత్సవ కార్యక్రమంలో భగంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అనంతగిరి అటవీ ప్రాంతంలో పర్యాటకులకు మంచి అనుమతి అధికారులనుద్దేశించి మాట్లాడుతూ అనంతగిరి అటవీ ప్రాంతంలో పర్యాటకులకు మంచి అనుభూతి ,సంతృప్తిని కలిగించే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. సుదీర్ఘ కాలంగా అవసరానికి వచ్చే నిర్మాణాలతో పాటు సుదపాయాలన నాణ్యతతో పకడ్బందిగా పట్టాలని అయన అధికారులకు సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఆకుపచ్చ తెలంగాణ దిశగా పెద్ద మొత్తంలొ మొక్కలు నాటేందుకు అధికరులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. కోటి రుపాయల వ్యయంతో చేపట్టే వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ పునఃనిర్మాణ బ్యాట్మెటన్ కోర్టు పనులను నాణ్యత లోపము లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో ఆటవి శాఖ చీఫ్ కన్జర్వేటర్ ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ , పంచాయతీరాజ్ ఉమేష్ ,డిఆర్‌డిఓ శ్రీనివాస్ , అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ,ఆర్‌డిఓ వాసుచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## వారంలోగా మిగిలినవి కేటాయిస్తాం : కలెక్టర్

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** జిల్లాలో ఈ వారాంతంలోగా డబుల్ బెడ్ రూంలను పూర్తి స్థాయిలో కేటాయించేలా తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో కల్సి డబుల్ బెడ్ రూం ఇళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 30068 డబుల్ బెడ్ రూంలకు గాను ఇప్పటికే 29094 ఇళ్లను కేటాయించామని, మరో 974ఇళ్ల కేటాయించాల్సి ఉందన్నారు. జిల్లాలో జిహెచ్ఎంసి పరిధిలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న 6880 ఇళ్లను మరో మూడు మాసాలలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిహెచ్ఎంసి ఈఈలు. జిల్లా పంచాయతి, ఆర్ అండ్ బి, హౌసింగ్ విభాగ అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## అమ్మగూడ యాప్రాల్ గ్రేవ్ యార్డులు నవీకరణ

### శ్రీ దేవి అమ్మవారి ఉత్సవాల్లో ఈటల రాజేందర్



**ప్రజాపక్షం/జవహర్ నగర్ :** దేవి (కామాక్షి) కురుమారి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. గురువారం యాప్రాల్ పరిధిలోని అమ్మగూడా అమ్మ బజార్లో శ్రీ దేవి అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ భక్తి మార్గంతోనే శాంతియుత వాతావరణం కలుగుతుందని దేవి కురుమారి అమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు. తమిళ మాసమైన ఆదిమాసం పురస్కరించుకొని (ఆషాడ మాసం మొదలు) శ్రీ శుక్ల పూజారి ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు సంగోజి పరమేష్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారి మొదటి తమిళ మాసమైన ఆషాడ మాస పూజలు వైభవంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమాల్లో పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొనడం శుభ ఆనందదాయకమని తెలిపారు. ఈరోజు నుండి నెలరోజుల వరకు తమిళ్ అందరూ అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తి శ్రద్ధలతో కొలుచుకుంటారని పరమేష్ కుమార్ అన్నారు. అమ్మ గూడ యాప్రాలకు 27 లక్షల రూపాయలు గ్రేవీ యార్డుకు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో 314 కోట్ల రూపాయలతో అమ్మగూడ యాప్రాల్ గ్రేవ్ యార్డులను నవీకరించుతున్నామని తెలిపారు. ఇన్ని వసతులు కల్పించినందుకు నిధులు కేటాయించినందుకు పార్లమెంటు సభ్యులకు తమిళ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి శుక్ల మహేష్, సంగోజి పరమేష్ కుమార్, ఓం ప్రకాష్ ,శ్రీధర్, శివకుమార్, జయసింహ, మనోజ్ ,విశాల్, భీమ్, రామన్, శేఖర్ ,విజయ్ కుమార్, అనిల్ కుమార్ ,విష్ణు, నితిన్ స్వామి, శ్రవణ్ కుమార్ ,కార్తికేయన్ ,మహిళా భక్తులు వరలక్ష్మి, బాలమణి, షణ్ముఖ నందన్ ,దీన్ దయాల్, రంజిత ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సిసి రోడ్డు వేయాలని సిపిఐ బృందం వినతి

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** మౌలాలి డివిజన్‌లోని మారుతీనగర్ చౌరాస్తా నుండి కీర్తి స్టోర్ సూపర్ మార్కెట్ వరకు సిసి రోడ్డు వేయాలని సిపిఐ బృందం జిహెచ్ఎంసి అసిస్టెంట్ కమిషనర్ అజయ్‌కు వినతిపత్రం సమర్పించారు. పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సిహెచ్ దశరథ్,మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు, ఎస్‌కె అజీజ్, బి.యాదగిరి, వెంకటేష్ తదితరులు గురువారం ఆయనను కల్సి సిసి రోడ్డు అవసరాలను తెలియ చేసారు. నిత్యం వందలాది వాహనాలు సంచరించే ఈ మార్గంలో డ్రైనేజి పనులను చేపట్టి పూర్తిచేయకుండా వదిలి పెట్టటం వల్ల ఆ మార్గమంతా ప్రమాదాల నిలయంగా తయారైందన్నారు. గతంలో ఈ విషయంలో పలు మార్లు చెప్పినా పట్టించుకోవటం లేదన్నారు.

## వాహనం ఢీ కొని మాజీ సర్పంచ్ మృతి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మజీద్‌పూర్‌లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మజీద్‌పూర్ గ్రామానికి చెందిన కొరబోయిన వెంకటస్వామి(56) మాజి సర్పంచ్, అతడి స్నేహితుడు అబ్బగౌని బిక్షపతితో కలిసి హోండా యాక్టివపై మజీద్‌పూర్ నుంచి శామీర్‌పేట వైపు వస్తుండగా సూర్యవంశీ స్పిన్నింగ్ మిల్ ప్రజయ్ హోమ్స్ గేట్ వద్దకు రాగానే వెనక నుంచి గుర్తు తెలియని వాహనంతో హోండా యాక్టివాను ఢీ కొట్టాడు. వైద్యం కోసం తిరుమలగిరిలోని సిటిన్యూరోకేర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కొరబోయిన వెంకటస్వామి 19952001 వరకు మజీద్‌పూర్ గ్రామానికి సర్పంచ్‌గా ఎనలేని సేవలందించారని గ్రామస్థులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ శ్రీనాథ్ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి జినోమ్‌వ్యాలి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా, గజ్వేల్‌కు చెందిన పిట్ల గణేష్ కొల్తూర్‌లో విద్యుత్ మరమత్తు పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని గనేష్ కుటుంబీకులు రోడ్డుపై బైఠాయించారు. ఎఇ, ఎడి రావాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేశారు. జినోమ్‌వ్యాలి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు.

## రోడ్డు తవ్విన వ్యక్తికి జరిమానా

**ప్రజాపక్షం/శామీర్‌పేటః** తూంకుంట మున్సిపాలిటిలో 7వ వార్డు ఆర్‌టిసి కాలనీలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రోడ్డును తవ్వడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురపాలక పరిధిలో రోడ్డు తవ్వాలన్నా, చెట్లు నరికివేయాలన్నా సంబంధిత అధికారుల అనుమతులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## బిఎల్‌ఒలకు ముగిసిన శిక్షణా తరగతులు

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** వికారాబాద్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుండి ఒకరు చొప్పున నలుగుర్ని ఎంపిక చేసి ఇటీవల ఢిల్లీలో శిక్షణ అందించారు. ఆధునిక సాంకేతికతతో అందుబాటులోకి తెచ్చి ఇసిఐ వెబ్‌సైట్ కొత్త విధానంపై అవగాహన కల్పించారు. వీరు నియోజకవర్గాల వారీగా బూత్‌స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వనున్నారు. నియోజకవర్గానికి మాస్టర్ ట్రైనర్లను నియమించారు. బూత్‌స్థాయి అధికారులకు శిక్షణ ఈనెల 3నుంచి 17 వరకు కొనసాగింది. ఎన్నికల సంఘం ఎప్పటికపుడు నూతన సంస్కరణలు తీసుకొస్తోంది. ఈసారి పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఎక్కువ సమయం నిలబడకుండా చూడనున్నారు. కేంద్రాల సర్దుబాటు, కొత్త వాటిని ఏర్పాటుచేయటం వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఇకపై ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో 1200లోపు మంది ఓటర్లు మాత్రమే ఉండనున్నారు. వికారాబాద్ జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇటీవల జిల్లా యంత్రాంగం పోలింగ్ కేంద్రాల వారీగా వివరాలు సేకరించి ఇందులో 1200మంది ఓటర్ల కంటే ఎక్కువ వున్న కేంద్రాలను గుర్తించింది. జిల్లాలో 118 కేంద్రాలు ఈ జాబితాలో ఉన్నట్లు తేల్చారు. వాటి వివరాలను ఎన్నికల సంఘం వెబ్‌లో ఎక్కించారు. వికారాబాద్‌లో 15 కేంద్రాలు , పరిగిలో25, తాండూర్‌లో 50, కొడంగల్ 23 కేంద్రాలు. తదుపరి ఉత్తర్వులు రాగానే ఎక్కువమంది ఓటర్లు ఉన్న కేంద్రం నుంచి పక్కనే ఉన్న దాంట్లోకి సర్దుబాటు చేయనున్నారు. ఇక్కడా ఎక్కువమంది ఉంటే కొత్త కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. ఈసారి కుటుంబంలోని ఓటర్లంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల పుర కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులకు శిక్షణ నిర్వహిస్తున్నారు. అదనపు కలెక్టర్ సుధీర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. కుటుంబంలోని సభ్యులంతా ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా చూడాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాలో అవసరమైన పాత చిత్రాన్ని తొలగించి కొత్తది ఎక్కించాలన్నారు. పేర్లు తప్పుంటే సవరించనున్నారు. మృతి చెందిన వారి పేర్లను తోలగించాలని సూచించారు. ఈ రోజుతో శిక్షణ తరగతులు ముగిశాయి. క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుంది అని అన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేస్తున్న జిల్లా యంత్రాంగం పై అధికారుల సూచనలను బిఎల్‌ఒలకు చేరవేస్తు సమన్వయంతో ముందుకు వెళ్తున్నారు.

## ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి

### రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి

**ప్రజాపక్షం/కొడంగల్ :** ప్రజలకు సేవచేయడం ఎంతో అదృష్టంగా భావించాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ పట్టణంలోని కెఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ 37వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలన్నారు. ఈ సమాజంలో ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో ప్రజలకు సేవచేయడం, సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. ఈ మేరకు కొడంగల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం కంటి వైద్య శిబిరాలు, దంత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులతో పాటు సన్మానాలు, ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం, చెవిటి వాళ్లకు వినికిడి మిషన్‌లను అందించడం, పేద విద్యార్థులకు సహాయ సహకారాలు చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం ఎంతో శుభసూచికమన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో పాటు మరెన్నో కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. కొడంగల్ లయన్స్ క్లబ్ మెంబర్‌లు చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ప్రతి సంవత్సరం కొత్త ఒరవడితో ఉత్సాహపరుస్తూ యువకులకు కూడా అవకాశాలు కల్పించడం సంతోషకరమన్నారు.

**నూతన కమిటీ ఏకగ్రీవం :** కొడంగల్ లయన్స్ క్లబ్ నూతన కమిటీని ఇన్‌స్టాలేషన్ అధికారి జిల్లా పూర్వ గవర్నర్ నటరాజ్, ఇన్‌స్టాలేషన్ కమిటి చైర్మన్ ముద్దప్ప దేశ్‌ముఖ్‌ల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా మురారీ వశిష్ట, కార్యదర్శి గా వడ్డె భీమరాజు, కోశాధికారిగా వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్‌లతో పాటు క్లబ్ మెంబర్‌లను ఎన్నికయ్యారు. అనంతరం వారితో కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఇండక్షన్ అధికారి మృత్యుంజయ, లయన్స్‌క్లబ్ సభ్యులు దాసప్ప యాదవ్, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్, ఏనుగుల భాస్కర్, శ్రీకిషన్ రావు, జయతీర్థచారి,మునీర్, తదితరులు పాల్గొన్నా రు.







# తెలిసిన పాత్రల చుట్టూ తిరిగే కథ

–రాణా దగ్గుబాటి

కొత్తపల్లిలో ఒకప్పుడు సినిమా ఈ నెల 18న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ప్రీమియర్ షో నిర్వహించారు . ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో చిత్ర సమర్పకులు

**రానా దగ్గుబాటి మాట్లాడుతూ**

ఈ సినిమా నేను ఫస్ట్ టైం చూసినప్పుడు పాత్రలన్నీ చాలా సజీవంగా కనిపించాయి. అన్ని మనకి తెలిసిన పాత్రలే మన చుట్టూ ఉన్న పాత్రలే అనిపించాయి. డైరెక్టర్ ప్రవీణ కార్డియాలజిస్ట్. తను ప్రాక్టీస్ చేస్తూనే ఈ సినిమా తీశారు. అలాగే మనోజ్ కూడా జాబ్ చేస్తున్నాడు. ఒక సినిమా చేయాలంటే అన్ని వదిలేసుకుని రావాలి అనే ఒక ఆలోచనకు భిన్నంగా వాళ్లు ఈ సినిమాని తీయడం జరిగింది. ఈ సినిమా జూలై 18న రిలీజ్ అవుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ప్రవీణ పరుచూరి , హీరో మనోజ్ చంద్ర , నటులు రవీంద్ర విజయ్, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## ‘అన్న అంటేనే’ పాట విడుదల



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'కింగ్‌డమ్'. సత్యదేవ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్ పై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. జూలై 31న విడుదల కానున్న ఈ సినిమాలోని 'అన్న అంటేనే' పాటను విడుదల చేశారు. ఇది అన్నదమ్ముల అనుబంధాన్ని చాటి చెప్పే పాట. అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందించారు. అన్నదమ్ముల బంధాలను గుర్తుచేసే పాట, మనసుని తాకే పాటగా నిలిచి పోతుందని నిర్మాత వంశీ అన్నారు. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో పాటలోని భావోద్వేగాల లోతుని చక్కగా పండించారు. ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంటుందని చెప్పారు. జోమోన్ టి. జాన్, గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

నటుడు సాయి ధరమ్ తేజ్ గుళ్ళు గోపురాలు తిరుగుతున్నారు. తిరువనంతపురంలోని అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.



## 'జూనియర్' పైసా వసూల్ మూవీ : రాజమౌళి



ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ 'జూనియర్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో జెనిలియా కీలక పాత్ర పోషిస్తున్నారు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దర్శకుడు రాజమౌళి ఇది పైసా వసూల్ మూవి అని అన్నారు.హీరో కిరీటి మాట్లాడుతూ ఈ సినిమా కోసం మూడేళ్లు కష్టపడ్డాము. జూలై 18న సినిమా రాబోతోంది. కష్టపడి నిజాయితీగా ప్రయత్నిస్తే తెలుగు ప్రేక్షకులు సక్సెస్ చేస్తారనే నమ్మకం ఉందన్నారు. ఈనెల 18న సినిమా రిలీజ్ అవుతోందని చెప్పారు. హీరోయిన్ జెనీలియా మాట్లాడుతూనన్ను మళ్ళీ తెరపైకి తీసుకువచ్చిన టీమ్ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు. హీరోయిన్ శ్రీ లీలా మాట్లాడుతూ జెనిలియా తో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ కళ్యాణ్ చక్రవర్తి ఈ సినిమాకి అద్భుతమైన మాటలు లిరిక్స్ రాశారు. శ్రీమణి కూడా ఇందు లో మరో అద్భుతమైన పాట రాశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఓపి సెంథిల్ కుమార్ , నటులు సందీప్ రాజ్ , వైవా హర్ష తదితరులు పాల్గొన్నారు.

## హరి హర వీరమల్లు'లో నటించడం అదృష్టం

– హీరోయిన్ నిధి అగర్వాల్



'హరి హర వీరమల్లు' లో పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న నేపథ్యంలో నిధి అగర్వాల్ మీడియాతో చిట్ చాట్ చేశారు



*** సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

హరి హర వీరమల్లు అనేది ఒక భారీ చిత్రం. ఇందులో నటించే అవకాశం రావడమే గొప్ప విషయం. అలాంటిది నాకు పంచమి అనే శక్తివంతమైన పాత్ర లభించింది. ఈ పాత్రలో ఎన్నో కోణాలున్నాయి. పవన్ కళ్యా ణ్ కి, నాకు మధ్య సన్నివేశాలు బాగుంటాయి. అలాగే నా పాత్ర కనిపించే పాటల్లో కూడా వైవిధ్యం ఉం టుం ది. పంచమి పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు.

*** పవన్ కళ్యాణ్ తో కలిసి నటించడం ఎలా ఉంది?**

పవన్ కళ్యాణ్ తో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. పవన్ కళ్యాణ్ కు ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఆయన సినిమా అంటే ఖచ్చితంగా ఎక్కువమంది ప్రేక్షకులకు చేరువ అవుతుంది. వేరే వంద సినిమాలు చేసినా ఒకటే.. పవన్ కళ్యాణ్ తో ఒక్క సినిమా చేసినా ఒకటే. పవన్ కళ్యాణ్ నుంచి ఎంతో నేర్చుకున్నాను.

*** ఇద్దరు దర్శకులు క్రిష్ , జ్యోతి కృష్ణతో పని చేయడం ఎలా అనిపించింది?**

క్రిష్ నన్ను పంచమి పాత్రకు ఎంపిక చేశారు. అలాగే జ్యోతి కృష్ణ సరైన సమయానికి దర్శకత్వ బాధ్యతలు తీసుకొని సినిమాని పూర్తి చేశారు. ఇద్దరూ నాకు స్పెషల్. జ్యోతి కృష్ణ సాంకేతికం గా గొప్పగా ఆలోచిస్తా రు. సాంకేతికతను వేగం గా అందిపుచ్చుకొని.. ఈ తరానికి తగ్గట్టుగా పని చేస్తారు.

*** రాజాసాబ్‌లో ప్రభాస్‌తో నటించడం ఎలా ఉంది?**

ఎంత పెద్ద స్టార్స్ అయితే అంత హంబుల్ గా ఉంటారేమో అని వారిద్దరినీ చూస్తే అనిపించింది. పవన్ కళ్యాణ్ గొప్ప నటుడు. పాత్రలో సులభంగా ఒదిగిపోతారు. ప్రభాస్ చాలా మంచి మనిషి. అందరూ చెప్పినట్టుగానే ఆయన నిజంగానే డార్లింగ్.

*** హరి హర వీరమల్లులో మీకు ఛాలెంజింగ్ గా అనిపించిన సన్నివేశం?**

భరతనాట్యం నేపథ్యంలో ఒక సన్నివేశం ఉంటుంది. ఆ సన్నివేశం చిత్రీకరణ సమయం ఛాలెంజింగ్ గా అనిపించింది.

## ఆగస్టు 8న ‘బకాసుర రెస్టారెంట్’




నటనతో, డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్ జే మూవీస్ పతాకంపై లక్ష్మ య్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న విడుదలకు సిద్ధమవుతోంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోందని దర్శకుడు శివ అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మీ హృదయాలను హత్తుకునే ఎమోషన్ ఉంటుందని చెప్పారు. ఇతర పాత్రల్లో శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్ధస్త్ అప్పారావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, నిర్మాతలు: లక్ష్మ య్య ఆచారి, జనార్ధన్ ఆచారి, దర్శకత్వం: ఎస్‌జే శివ.

## పోస్ట్ ప్రొడక్షన్ లో ‘శంబాల’

హీరో ఆది సాయి కుమార్ ‘శంబాల ’ఎ మిస్టికల్ వరల్డ్ చిత్రంతో అందరినీ ఆకట్టుకునేందుకు రెడీ అవుతున్నారు. ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ టీజర్ అందరిలోనూ ఉత్కంఠను రేకెత్తిస్తోంది. తాజాగా నిర్వహించిన నార్త్ అమెరికా తెలుగు సొసైటీ కార్యక్రమంలో ‘శంబాల’ టీజర్ ఆవిష్కరించారు. అక్కడ ‘శంబాల’ టీజర్‌ను ప్రదర్శించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్, సమంత, శ్రీలీల వంటి టాప్ స్టార్లు హాజరయ్యారు. శంభాల టీజర్‌ను సంగీత దర్శకుడు ఎస్ థమన్ లైవ్ కచేరీలో ప్లే చేశారు.

ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ మూవీని షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమాలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ వంటి వారు నటించారు. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్‌గా ప్రవీణ్ కె. బంగారి అద్భుతమైన విజువల్స్ అందించగా.. శ్రీచరణ్ పాకాల నేపథ్య సంగీతం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ రిలీజ్ డేట్‌ను త్వరలోనే మేకర్లు ప్రకటించనున్నారు.




# కాంగ్రెస్ మాటకు కట్టుబడి ఉండే పార్టీ

### కెసిఆర్ అప్పులు చేస్తే మెం కడుతున్నాం
### టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ అంటే మాటకు కట్టుబడి ఉండే పార్టీ అని, మెదక్ జిల్లా ఇందిరా గాంధీ జిల్లా..ఇది కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని ఎన్నికలు ఏవైనా మెదక్ లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కెసిఆర్ అప్పులు చేస్తే మెం కడుతున్నామని, బనకచర్ల పై కెసిఆర్, హరీష్ రావు తప్పులు చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారని, సంతకం పెట్టింది కేసీఆర్, హరీష్ రావు లు అని అబద్ధాలు చెప్పిన వారిని ప్రజలు ఇంటికే పరిమితం చేశారని దుయ్యబట్టారు. బనకచర్ల కోసం ఆంధ్ర, రాయలసీమ మీద ప్రేమ ఒలకబోస్తూ మాట్లాడారని, అబద్ధాలు ఆడారన్నారు. బనకచర్ల నీటి బొట్టును కూడా వదిలిపెట్టమని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, ఎమ్మెల్యే రోహిత్‌రావు ఆధ్వర్యంలో లిలా గ్రూప్ స్వచ్ఛంద సంస్థ నాయకులు మోహన్ నాయక్,మెదక్ నియోజకవర్గ పరిధిలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పిసిసి నేత, మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, మెదక్ జిల్లాను కేసీఆర్ ముంచారని, మెదక్ జిల్లా అభివృద్ధికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని అన్నారు. మెదక్ అభివృద్ధి, సంక్షేమం కోసం ఇంఛార్జి మంత్రి వివేక్ ను నియమించామని పేర్కొన్నారు. నాడు రాష్ట్రంలో కెసిఆర్ ను అందలం ఎక్కిస్తే అప్పులపాలు చేశాడని, ఖజానా కొల్లగొట్టిండని, అందుకే ప్రజలు ఆయన్ను ఇంటికి వెల్లగొట్టారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీదే విజయమన్నారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లిన్ స్వీప్ చేస్తుందని తెలిపారు. మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వంను మెచ్చుకుంటున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల తో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్‌లో 10 ఏండ్లలో జరగని అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, గ్రంథలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నాయకులు ఆవుల రాజీ రెడ్డి,మ్యాడం బాలకృష్ణ, రాగి అశోక్, అరునార్తి వెంకట రమణ, బొజ్జ పవన్,శ్రీనివాస్ రెడ్డి, హరికృష్ణ, పరుశురాం గౌడ్,మాజీ కౌన్సిలర్లు,నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన సిపిఐ నేత చందు రాథోడ్ అంత్యక్రియలు గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఆయన స్వగ్రామంలో జరిగాయి. చందు భౌతికకాయానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి. నరసింహ్మ, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, స్టాలిన్ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, పుస్తకాల నర్సింగ్ రావు, శంకర్ నాయక్ తదితరులు నివాళి అర్పించారు.



## స్వాతంత్ర్యం(మొదటి పేజీ తరువాయి)

జరిగిన అందాల పోటీల సందర్భంగా రాజ్‌భవన్‌లో అందాలపోటీలో పాల్గేనేవారికి విందును ప్లాస్టిక్ రహితంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రాజ్‌భవన్‌లో బర్తన్ బ్యాంక్ గురించి వివరించినప్పుడ తనకు చాల నచ్చిందన్నారు. ఈ బర్దన్ బ్యాంక్ చిన్న పనే అయిన ఆది మంచి భవిష్యత్‌కు బాటలు వేస్తుందన్నారు. ప్లాస్టిక్ విస్తరిస్తుంటే మన పరిసరాలు పచ్చదనంగా ఉండదన్నారు. సెల్ఫ్‌హెల్ప్ గ్రూపు అంటే కేవలం చిన్న గ్రూపు కాదని, ఆదోక విప్లవం, భారతదేశ మహిళ శక్తి విప్లవం, ఎస్‌హెచ్‌జి ఉద్యమం, మహిళా సాధికారత ఉద్యమం అన్నారు. ఎస్‌హెచ్‌జిని ఒక చిన్న సంస్థగా పరిగణించవద్దని, అది ఒక ఉద్యమం అన్నారు. ఈకార్యక్రమం తెలంగాణలో ఊపందుకుంటుందన్నారు.

**ప్లాస్టిక్‌ను దూరం పెడితేనే మంచి ఆరోగ్యం : మంత్రి కొండ సురేఖ**


ప్లాస్టిక్‌ను దూరం పెడితేనే మనం ఆరోగ్యంగా ఉంటామని మంత్రి కొండ సురేఖ అన్నారు. ప్లాస్టిక్‌ను దూరం పెట్టెలా మంత్రి పొన్నం ప్రభాకర్ స్టీల్ బ్యాంకు పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమన్నారు. పర్యావరణాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. ప్లాస్టిక్‌తో చాల ఇబ్బందుల వస్తాయని, క్యాన్సర్‌తో పాటు ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఒకేసారి 70 వేల మంది తినేలా ఈరోజు స్టీల్ బ్యాంకు పంపిణి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

**ప్రజల ఆరోగ్యం కోసమే స్టీల్ బ్యాంక్ : మంత్రి పొన్నం ప్రభాకర్**

తన నియోజకవర్గంలో ఎవ్వరు అనారోగ్యం బారిన పడకుండ ఉండేందుకు స్టీల్ బ్యాంక్ పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ నియోజక వర్గం గ్రామీణ ప్రాంత నియోజక వర్గం అన్నారు. ఇక్కడ 160 గ్రామాలున్నాయని.. అన్ని గ్రామాల్లో స్టీల్ బ్యాంకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 270 మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్‌లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తన నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన తండ్రి సత్తయ్య పేరిట స్టీల్‌బ్యాంకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు 28.95 కోట్లు చెక్కులను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ,మంత్రులుపొన్నం ప్రభాకర్, కొండ సురేఖలు అందచేశారు. ఆనంతరం గవర్నర్ జిష్టుదేవ్‌వర్మకు సన్మానించి గాంధీజీ జ్ఞాపికను మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ హైమావతిలు అందచేశారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిశోర్, సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## డెడ్ స్టోరేజీకి గణప సముద్రం..

(మొదటి పేజీ తరువాయి)



10 ఏళ్లుగా పడిపోయిన సందర్భాలు రాలేదు మునుపెన్నడు లేని విధంగా గణపురం చెరువు 14 అడుగుల నీటి నిలువలు పడిపోయాయి. చెరువులో నాలుగు కాలువల ద్వారా మత్తడి కాలువ 500, కొత్త కాలువ 900, ఊట కాలువ 1500, కోట కాలువ ద్వారా 500 గణపసముద్రం కింది గణపురం ఆయకట్టు సాగు అవుతుం ది. దీంతో పాటుగానే సుమారు మోరంచ పరివాహక ప్రాంతం గణపురం మత్తడి పోయడంతో మోరంచ పరివాహక ప్రాంతాలైన మోరంచపల్లి, గొర్లవేడు, నేరేడు పల్లి, నైన్ పాక, చైన్ పాక వెంచరామి మోరంచ పరివాహక ప్రాంతాలు గణపురం,భూపాలపల్లి, చిట్యాల మూడు మండలాల కు సుమారు 25 నుండి 30 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. అదేవిధంగా మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ద్వారా గణపురం,రేగొండ,చిట్యాల, మొగుల్లపల్లి, టేగుల్లపల్లి ఐదు మండలాలకు త్రా గునీరు అందిస్తున్నారు. ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో పడకపోవడంతో 14 అడుగుల కింద కు నీరు చేరుకొని ప్రమాదగంటికలు మోగిస్తున్నాయి. ఇప్పటికే మత్తడి కాలువ పంటల సాగు కు నీటిని వదలగా కొత్త కాలువ ఎత్తిపోయింది. ఊట కాలువ, కోట కాలువ ద్వారానే ఆయకట్టు రైతులకు నారు మడులు పోయడం కోసం నీరు బయటికి వదులుతున్నారు. ఇప్పటికే నీటితో నిం డిపోయి మత్తడిపడే సమయంలో నీటి నిల్వలు పడిపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. జులై నెల మొత్తం వర్షం పడకుంటే రాబోయే రోజుల్లో మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా ఐదు మండలాలకు సైతం కనీసం త్రాగునీరు అందించని పరిస్థితులు కనిపించబోతున్నాయి. ఇప్పుడున్న నీటిమట్టంతో సుమారు నెల రోజులపాటు త్రాగునీరు అందించవచ్చు కానీ త ర్వాత పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందని ఈ ప్రాంత ప్రజలు,రైతులు ఆందోళనలో ఉన్నా రు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా ఈ ఐదు మండలాలకు 28 మిలియన్ లీటర్లు ప్రతిరోజు సరఫరా చేస్తున్నారు. నీటి నిల్వలు పూర్తిస్థాయిలో పడిపోతే ఐదు మండలాలకు తాగునీరుకు ఇబ్బంది కలుగుతుంది. ములుగు జిల్లా ఏటూరునాగారం కంతనపల్లి దేవాదుల లిఫ్ట్ ద్వారా రామప్ప చెరువు నుండి బుద్దారం వంగపల్లి చెరువు మత్తడి ద్వారా గణపసముద్రం చెరువును నింపడం కోసం జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ చూపి దేవాదుల ద్వారా గణపురం చెరువును నింపే విధంగా ప్రభుత్వంతో ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి తో మాట్లాడి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని ప్రజలు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి : సిపిఐ**

గణపురం చెరువు నీటిమట్టం డెడ్ స్టోరేజ్‌కి పడిపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి దే వాదుల ద్వారా రామప్ప నుండి గణపురం చెరు వును నింపే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి స్థా నిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సిపి ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. చెరువు డెడ్ స్టోరేజీ నీటి నిల్వలను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజేపెల్లి సుధాకర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు మాతంగి రామచందర్ లు పరిశీలించారు. ఇప్పటికైనా గణపురం చెరువును రిజర్వాయర్ గా మార్చే విధంగా చర్యలు చేపట్టేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. నీటిని నింప డానికి ఏర్పాట్లు చేసి కరువు నుండి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని జిల్లా కమిటీ పక్షాన వారు విజ్ఞప్తి చేశారు.

## కోట్లు అవినీతి(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక అవకతవకలపై 2017లో జస్టిస్ అనిల్ దవే కమిటీ సిఫార్సులు, రెండు ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికలతో పాటు 2023లో జస్టిస్ ఎల్ నాగేశ్వర్ రావు కమిటీ సిఫార్సుల కాపీలను సిఐడి, ఇడిలకు ఇచ్చామని తెలిపారు.నిధు.ల దుర్వినియోగంతో పాటు జట్టు ఎంపికలో కూడా భారీ మోసాలకు పల్పడ్డారని తెలిపారు. హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి ఐపిఎల్ టిక్కెట్లను బ్లాక్ మార్కెటింగ్‌లో అమ్ముకున్నారని ఆరోపించారు. అనుమతి లేకుండా చట్టవిరుద్ధంగా చెక్కులపై సంతకం చేయడం ద్వారా హెచ్‌సిఎ బ్యాంకు ఖాతాను మోసం చేయడం, మౌలిక సదుపాయాల అభివృద్ధిని పక్కన పెట్టడం జరిగిందన్నారు. క్రికెట్ అభివృద్ధి కోసం బిసిసిఐ గ్రాంట్ల రూపంలో ఇచ్చిన హెచ్‌సిఎ నిధులను, అలాగే క్రికెట్ సంక్షేమం, వృద్ధి కోసం ఐపిఎల్ నుండి వాటా డబ్బును దోచుకోవడానికి వీరంతా కుట్ర పన్నారని తెలిపారు. గత 10 సంవత్సరాలలో దాదాపు రూ.500 నుండి 600 కోట్ల వరకు హెచ్‌సిఎ ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చినప్పటికీ, హైదరాబాద్‌లో ఎక్కడా క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ఆధారాలు లేవని తెలిపారు. ఐపిఎల్ టిక్కెట్ల అమ్మకాల కాంట్రాక్టును కెటిఆర్ తన బినామి కంపెఈనలకు ఇచ్చారన్నారు. ఐపిఎల్ మ్యాచ్‌ల సమయంలో ఆహార కాంట్రాక్టును కవిత, కెటిఆర్‌ల బంధువులు, జగన్ మోహన్ రావు దగ్గరి బంధువు అయిన సురభి క్యాటరర్స్‌కు ఇచ్చారన్నారు., ట్రావెల్స్ కాంట్రాక్ట్, హోటల్ బుకింగ్లు కూడా అదే బ్యాచ్‌లకు ఇచ్చారన్నారు.

**హెచ్‌సిఎపై ఇడి కేసు నమోదు.. :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)పై డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి) అధికారులు గురువారం కేసు నమోదు చేశారు. ఇసిఐఆర్ కింద మొత్తం ఐదుగురిపై పిఎంఎల్‌ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. హెచ్‌సిఎ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, నేతలు శ్రీనివాస రావు, రాజేంద్ర యాదవ్, సునీల్ కాంటే, జి.కవితపై ఈడీ కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) అక్రమాల వ్యవహారంలో సిఐడి సోదాల సమాచారాన్ని లీక్ చేశారనే ఆరోపణ నేపథ్యంలో ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డిని విధుల నుంచి సస్పెండ చేశారు.

## కేసు కొట్టివేత (మొదటి పేజీ తరువాయి)

గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టేయాలన్న రేవంత్ అభ్యర్థనను ఆమోదిస్తున్నట్లు ప్రకటించారు. గోపన్నపల్లిలో సర్వే నెం.127లోని 31 ఎకరాలకు సంబంధించి హక్కుల వివాదంలో ఎస్సీ మ్యూచ్యువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి, రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి, ఎ.లక్ష్మ య్యల మధ్య వివాదం ఉంది. తమ స్థలంలోకి చొరబడ్డారంటూ సొసైటీకి చెందిన ఎన్.పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు నమోదు చేసిన కేసును హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ కేసును మరో రాష్ట్ర హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీం కోర్టులో పిటిషన్ వేశామని, అప్పటి వరకు ఈ కేసులో ఉత్తర్వులు ఇవ్వొద్దని పెద్దిరాజు లాయర్ చేసిన వినతిని తిరస్కరించింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com